www.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
గురువారం 10- 7 - 2025 | సంపుటి : 21 | సంచిక : 295 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పార్టీ ఉనికి కోసం
## జగన్ పాట్లు
దండుపాళ్యం బ్యాచ్‌తో బంగారు పాళ్యం
పర్యటన టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి మండిపాటు

కడప,జూలై9(నినాదం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటనపై ఆర్ శ్రీనివాసరెడ్డి బుధవారం కడపలో విలేకర్లతో మాట్లాడుతూ..

2వ పేజిలో..

## యెమెన్ జాతీయుడి హత్య కేసు
భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష



క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడురషద్ అల్-అలిమి
16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం

02

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్
షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



చెన్నై,జూలై9(నినాదం): డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

## బిహార్‌లో ఓట్ల చోరీ: రాహుల్ గాంధీ



ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు
ఎన్నికల కమిషన్.. బాధ్యతలు మరిచి పనిచేస్తోంది
బిహార్ బంద్‌పై భాజపా నేతలు ఆగ్రహం

02

## కనిపిస్తే కాల్చేయండి'..
బంగ్లా మాజీ ప్రధాని ఆడియో కలకలం



బంగ్లాదేశ్,(నినాదం):బంగ్లాదేశ్‌లో గతేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే.ఆ సమయంలో నిరసనకారులను కట్టడి చేసేందుకు దేశప్రధానిగా ఉన్న షేక్ హసీనా పోలీసులకు జారీచేసిన ఆడియో ఒకటి తాజాగా లీకైంది.

# 200 కంపెనీలకు మెయిళ్లు..



## మెయిల్స్ వ్యవహారంపై సీఎం సీరియస్..
## వైకాపా కుట్రలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం
బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు
కేబినెట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు

అమరావతి, జులై 9(నినాదం):
ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలావైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు.

02

అమరావతి, జూలై9(నినాదం): మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటు హెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. మీ ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి మీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ–లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

## అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం



నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ
హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ
మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ
ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల
ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్
బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం




న్యూఢిల్లీ, (నినాదం): కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి.

2వ పేజిలో..

## నటి ముచ్చర్ల అరుణ నివాసంలో ఈడీ సోదాలు
నిర్మాణ రంగంలో మోహన్ గుప్తా..



చెన్నై,(నినాదం): అలనాటి నటి ముచ్చర్ల అరుణ నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆమె భర్త మోహన్ గుప్తాకు సంబంధించి వ్యాపార అక్రమ లావాదేవీలపై ఈడీ బృందం తనిఖీలు నిర్వహించినట్టు సమాచారం. కపాలీశ్వరర్ నగర్ లోని బంగ్లాలో 10మందికిపైగా ఈడీ అధికారులు తనిఖీ చేపట్టినట్టు తెలిసింది. మోహన్ గుప్తా.. నిర్మాణ రంగంలో ఉన్నారు. 'సీతాకోక చిలుక' సినిమాతో ముచ్చర్ల అరుణ అప్పటి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. 'చంటబ్బాయ్', 'జస్టిస్ చౌదరి', 'గీతాంజలి' (అతిథి పాత్ర) వంటి సినిమాలతో అలరించిన ఆమె.. వివాహానంతరం నటనకు దూరమయ్యారు.

## ప్రసన్నకుమార్‌రెడ్డిపై కేసు నమోదు



కోవూరు,(నినాదం): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మురికి వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఓ మహిళ ఫిర్యాదుతో కోవూరు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.బీఎన్ఎస్‌లోని 74,75, 79, 296 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీంతో ఈ కేసులో ప్రసన్నకుమార్‌రెడ్డికి నోటీసులు జారీ చేసి ప్రశ్నించే అవకాశముంది.

## సింహాచలంలో ఉత్సాహంగా గిరిప్రదక్షిణ




సింహాచలం: సింహాచలం శ్రీవరాహ నృసింహ క్షేత్రంలో గిరి ప్రదక్షిణ అంగరం గవైభంగా సాగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం ఉదయం 6గంటల నుంచే వివిధ ప్రాం తాల భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. తొలి పావంచా వద్ద అప్పన్న స్వామికి కొబ్బరికాయ కొట్టి 32 కిలోమీ టర్ల గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. దీనిని నిరంత రంగా అంటే పక్షం రోజులకోఆరు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.





## పరామర్శల పేరుతో జగన్ విధ్వంసకర ర్యాలీలు
మంత్రి అచ్చెన్నాయుడు
క్రిమినల్ మైండ్‌తోనే ఇలా చేస్తున్నారు
30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారు

02

అమరావతి, (నినాదం): రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారు?అని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.

## మామిడి లోడ్ వివాదం..
వైసీపీ గుట్టు రట్టు చేసిన మంత్రి



అమరావతి, (నినాదం): మాజీ సీఎం జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటన సందర్భంగా మామిడికాయల లోడ్‌ను ట్రాక్టర్ల తో పారబోస్తూ వైసీపీ కి చెందిన కొందరు రైతులు నిరసన వ్యక్తం చేశారు. అయితే మామిడి కాయలు పారబోసేందుకు ముందుగానే ట్రయల్ నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే విషయాన్ని చెబుతూ వైసీపీ నాయకులపై విమర్శలు కురిపించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వాహనం వద్ద మామిడి లోడ్ పారబోసేందుకు ట్రయల్ రన్ కూడా జరిగిందని ఆరోపించారు. ఈ విషయాన్ని పోలీసుల విచారణలో నిందితులు అంగీకరించారని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే ఉద్దేశంతోనే ఆ పని చేశారని చెప్పారు. మామిడి కొనుగోళ్ల విషయంలో కృత్రిమ సమస్యలను సృష్టించేందుకు యత్నించారని మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు.

కష్టపడి చదవి
## పైకి వచ్చా
మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్



02

కరీంనగర్, జూలై9 (నినాదం): తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువుల్లో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం.



తెలంగాణకు కేసీఆర్
## మరణశాసనం రాశారు
సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నినాదం): హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో కృష్ణా నది జలాలపై ఆంధ్రప్రదేశ్ ద్వారా జరిగిన అక్రమ జల వినియోగంపై తెలం గాణ ప్రభుత్వం నేడు పవర్‌పాయింట్ ప్రజం టేషన్ నిర్వహిస్తోంది. ఈ ప్రజంటేషన్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలోనే ఏపీ కృష్ణా జలాల్లో నీటి దోపిడీ మొదలైంది. బీఆర్ఎస్ కృష్ణా ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి ఉంటే నేడు ఈ పరిస్తితి వచ్చి ఉండేది కాదన్నారు. పదేళ్ళలో

02



ఫలించిన సిఎం అభ్యర్థన
తోణం యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం

02

## కల్తీకల్లు ఘటనలో మరొకరు మృతి
ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్
మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్న ఈటెల

హైదరాబాద్, (నినాదం): కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదుషాపులను పోలీసులు సీజ్ చేశారు.



02



## మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం
కనీస ధరలు చెల్లించకుండా మోసం
ఏ పంటకూ గిట్టుబాటు ధరలు రావా
రైతులు రాకుండా ఆంక్షలు విధించడమేంటి
బంగారుపాళ్యం పర్యటనలో మండిపడ్డ జగన్

02

చిత్తూరు, జూలై 9(నినాదం): మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగారపాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.

## తెలంగాణకు కేసీఆర్
# మరణశాసనం రాశారు

ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. తెలంగాణకు మరణశాసనం రాసింది కేసీఆరే. మరణ శాసనం రాసే హక్కు ఆయనకు ఎవరిచ్చారని రేవంత్ రెడ్డి నిలదీశారు. గతంలో చిన్నారెడ్డి మంచి సూచనలు చేస్తే, ఆయనను అవమానించారు.

అహంకారపూరిత నిర్ణయంతో కృష్ణా జలాల్లో నేడు రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అంచనాలు భారీగా పెంచి కూడా పూర్తి చేయలేదని అన్నారు. కృష్ణా నీటిని రాయసీమకు వదిలేసే హక్కు కేసీఆర్ కు ఎవరిచ్చారని, ఆయన రాయలసీమకు పాలేగాడిగా మారారా అని అడుగుదామంటే అసెంబ్లీలో అడుగు పెట్టడం లేదన్నారు. నన్ను ప్రెస్ కలాన్ కు రమ్మని ఒకాయన సవాల్ విసిరాడని, పేరు ఎత్తి మాట్లాడే స్థాయి కూడా అతనికి లేదని మండిపడ్డారు. క్లబ్బులకు పబ్బులకు మేము ముందు నుంచి దూరం అని, కావాలంటే ఎర్రవల్లి ఫాంహౌసుకు వస్తామని అన్నారు.

మా పాలనలో రాష్ట్రానికి నష్టం జరిగినట్టు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని తెలిపారు. చనిపోయిన పార్టీని బతికించుకోడానికి ఇప్పుడు నీళ్ళ సెంటిమెంట్ రేపుతున్నారని ఫైర్ అయ్యారు. కృష్ణా విషయంలో కేసీఆర్, ఆ పార్టీ చేసిన ద్రోహానికి 100 కొరడా దెబ్బలు కొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

### ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన

యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

## మహారాష్ట్ర తరహాలో బిహార్‌లో
# ఓట్ల చోరీ: రాహుల్‌గాంధీ

**బిహార్, (నినాదం):** బిహార్‌లో ప్రతిపక్షాల ఓట్లను తొలగించేకుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో నీతీశ్‌కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శిం చారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐ ఆర్)ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన 'బిహార్ బంద్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభకు, మహా రాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు. కానీ అనుకోనివిధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. అనం తరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజ కవర్గాల్లో భాజపా గెలుపొందిందని ఆరోపిం చారు. బిహార్‌లోనూ అదే కుట్ర పన్నుతు న్నారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తాము ఓటర్ల జాబితా అడిగినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటివరకు దానిని తమకు అందించలేదని రాహుల్ ఆరోపిం చారు. రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్.. తన బాధ్యతలు మరిచి భాజపా సూచనల మేరకు పని చేస్తోందని విమర్శలు గుప్పించారు.

ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న బిహార్ బంద్‌పై భాజపా నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బిహార్ ప్రభు త్వంలో ఎలాంటి తప్పులు చూపించడానికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారని భాజపా నేత షానవాజ్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బిహార్ బంద్ ముసుగులో వారు చేస్తున్న గూండాయిజాన్ని రాష్ట్ర ప్రజలు స్వయంగా చూస్తున్నారన్నారు. భారత పౌరులు మాత్రమే రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలనే ఆలోచనతో మాత్రమే ఈసీ ఓటర్ల జాబితాలను సవరిస్తుందన్నారు.

# పరామర్శల పేరుతో జగన్ విధ్వంసకర ర్యాలీలు

డిమాండ్ లేకపోవడం వల్లే మామిడి ధర తగ్గింది

రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం.

క్రిమినల్ మైండ్‌తోనే ఇలా చేస్తున్నారు

రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. రైతుల సమస్య పరిష్కరించాలన్న ఆలోచనే జగన్‌కు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చూడటమే జగన్ ఉద్దేశంగా కనబడుతోంది. ముందుకెళ్లిన కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం అంతా ఓ ప్లాన్. చిత్తూరు జిల్లా రైతు ప్రకాశ్‌రెడ్డి తోటలోని మామిడిని ముందే అమ్మేశారు. జగన్ కారు వచ్చాక ట్రాక్టర్ల నుంచి మామిడిని కింద పోశారు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారమే రోడ్లపై మామిడిని పోశారు. మామిడిని ముందే తోటలోకి చేరవేసి జగన్ వచ్చినప్పుడు ఇలా చేశారు. క్రిమినల్ మైండ్‌తోనే ఇలాంటి పనులు చేస్తున్నారు"అని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పార్టీ ఉనికి కోసం
# జగన్ పాట్లు

జగన్ దండుపాళ్యం లాగా బంగారుపాళ్యం వెళ్లారని అభివర్ణించారు. పార్టీ ఉనికి కోసం వైఎస్ జగన్ పాట్లు పడుతున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో మామిడి రైతులు నష్టపోతే ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వైఎస్ జగన్ పట్టించుకో లేదని ఈసందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కేవలం పరామర్శల పేరుతో ఆయన విధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లామన్నారు. కూటమి పాలనను ప్రజలు స్వాగతిస్తున్నా రని చెప్పారు. కడప వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా రప్పా రప్పా అని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పి.. 11 సీట్లకు పరిమితం చేశారని వివరించారు. నెల్లూరు జిల్లా వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు నీచ సంస్కృతికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. మళ్ళీ అధికారంలోకి రావాలని వైఎస్ జగన్ విఫల యత్నాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం జగన్‌కు ఇష్టం లేదన్నారు. వైసీపీని తిరస్కరించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

# నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్
### షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు

**చెన్నై,జూలై9(నినాదం):** డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

# కష్టపడి చదివి పైకి వచ్చా: బండి సంజయ్

**కరీంనగర్, (నినాదం):** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు. విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం
### త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి
### పునరావాసంపై అధికారులతో స్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష



**విజయవాడ, (నినాదం):** పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యా లయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరా వాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్స్ తో పాటు- కుట్టు- పనిలో శిక్షణ ఆందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు- చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు-ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరీ కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ- డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం 790 ఎకరాల స్థల సేకరణ**

**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**

**మంచినీటి సరఫరాకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణ**

**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు రూ. 672 కోట్లు విడుదల**

**ఎపి కబినేటీ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



అమరావతి,జూలై9(ఆర్ఎన్ఎ): ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు-, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# కనిపిస్తే కాల్చేయండి'..
### బంగ్లా మాజీ ప్రధాని ఆడియో కలకలం

బంగ్లాదేశ్ : బంగ్లాదేశ్ లో గతేడాది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నిరసనకారులను కట్టడి చేసేందుకు దేశ ప్రధానిగా ఉన్న షేక్ హసీనా పోలీసులకు జారీ చేసిన ఆడియో ఒకటి తాజాగా లీక్ అయింది. బీబీసీ వార్తా సంస్థకు చెందిన పత్రాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నట్లు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. లీకైన ఆడియో ప్రకారం.. ఒక సీనియర్ పోలీసు అధికారికి హసీనా ఈ ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. నిరసనకారులను కట్టడి చేయడానికి ప్రాణాంతకమైన ఆయుధాలను వినియోగించాలని ఆమె సూచించారు. అంతేకాక, వారు ఎక్కడ కనిపించినా కాల్చేయాలని ఆదేశించారు. గతేడాది జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం గణభబన్ నుంచి ఆమె ఈ ఆదేశాలిచ్చినట్లు సమాచారం. ఇది జరిగిన కొన్ని గంటల తర్వాత నిరసనలను కట్టడి చేసేందుకు పోలీసు అధికారులు పలు ఆయుధాలు ఉపయోగించినట్లు బీబీసీ పత్రాలు వెల్లడిస్తున్నాయి.

**'అతడు ఉగ్రవాది కాదు.. సాధారణ పౌరుడు': పరువు తీసుకొన్న పాక్ మాజీ మంత్రి**

బంగ్లాలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అల్లర్లు చోటుచేసుకున్నాయి. దీని కారణంగా 1,400 మంది ప్రాణాలు కోల్పోయారని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనల నేపథ్యంలోనే హసీనా ప్రభుత్వం కుప్పకూలిపోయింది. దీంతో పదవీచ్యుతురాలైన ఆమె.. స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలో బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి హసీనాను స్వదేశానికి రప్పించాలని ఆ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు.. ఆమెపై స్వదేశంలో అనేక కేసులు నమోదయ్యాయి. ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ హసీనాకు ఆరు నెలల జైలు శిక్ష వేసింది. కోర్టు ధిక్కరణ కేసులో ఈ తీర్పు వెలువరించింది.

# మామిడి రైతులను పట్టించుకోని ప్రభుత్వం

**చిత్తూరు,జూలై9(నినాదం):** మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని.. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సీఎం జగన్ అన్నారు. చిత్తూరు పర్యటనలో భాగంగా బంగార పాళ్యంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానివ్వకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని.. చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారు. ఎందుకీ ఆంక్షలు అని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని.. ఏ పంటకు కనీస గిట్టుబాటు- ధర లేదన్నారు. వరికి కూడా ధర లేదని.. కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. వరి, పెసర, జొన్న.. చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని.. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి నా సూటి ప్రశ్న. ఎందుకు ధర లేదు? అని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తు చేశారు. కొనుగోళ్లలో ఎందుకంత జాప్యం? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.. 'ఏటా మామిడి కొనుగోలు ఉంటు-ంది. దాన్ని మే మొదటి వారంలో మొదలు పెట్టాలి. కానీ, ఆ పని ఎందుకు చేయలేదు? జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయ డంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తింది. దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయి. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి. కానీ రైతులకు ధర రావడం లేదు. నిజంగా ఆ ధరకు ఎంత పంట కొన్నారు. కానీ, ఈ ప్రభుత్వం కంపెనీలు కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారు. మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయింది. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారు. ఇక్కడ 76 వేల మంది రైతులు మామిడి సాగుమీద బతుకున్నారు. 6.45 లక్షల టన్నుల పంట పండింది. ఇక్కడ 2.20 లక్షల ఎకరాల్లో మామిడి సాగు చేశారు. నాడు కిలో రూ.29. మరి నేడు? మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదు. నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవి. కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసింది. ఇవాళ అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇప్పటి-కై-నా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలి. మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలి. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం. ఇదే నా హెచ్చరిక. అసలు మీరు మనుషులేనా?. ప్రభుత్వం ఇంత క్రూరంగా వ్యవహరి స్తోంది. ఎందుకు రైతులను రానీయకుండా అడ్డుకుంటోంది? దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారు. ఇక్కడ ఒకరి తల పగలగొట్టారు. అసలు మీరు మనుషులేనా? ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడు. మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడు. ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడు. వచ్చేది జగన్ ప్రభుత్వమే. ఇది గుర్తు పెట్టుకోండని జగన్ వ్యాఖ్యానించారు.

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

**విశాఖపట్నం, (నినాదం):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా విశాఖ నగరంలో అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. దొండపర్తి డిఆర్ఎం కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ, సంఘం, శరత్ జంక్షన్, గురజాడ జంక్షన్, ఆసీలు మెట్ట జంక్షన్ మీదుగా సాగి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి కుమార్, ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ లు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం. మన్మథరావు,ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు, సిఎఫ్ టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.




వెంకటేశ్వర్లు,ఎపిఎఫ్ టియు జిల్లా కార్యదర్శి కె. దేవా, ఎఫిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి.నారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంభిస్తుందని, సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని ఆరోపించారు. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టు-కునే హక్కు, జీతభత్యాలు బేరం ఆడుకునే ప్రాథమికమైన హక్కులు కోల్పోతారని చెప్పారు. అందుకే ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవలసిన సమయం వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే మోడీ వంటి ప్రభుత్వం రాలేదని ఆరోపించారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్,ఆటో వర్కర్స్, ఆశా, అంగన్వాడి, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం తదితర సంఘాల కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యెమెన్ జాతీయుడి హత్య కేసు

**న్యూఢిల్లీ,జూలై9(నినాదం):** యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే వారం జూలై 16న ఉరి శిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విష యం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. సాధ్యమైన అన్ని సహా యాన్ని అందిస్తున్నామని స్పష్టం చేశారు.

ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కిం ఉరిశిక్ష పడిన ప్రియా క్షమాభిక్షను ఆ దేశ అధ్యక్షుడు రషద్ అల్-అలిమి గతంలో తిరస్కించారు. 2017 నుంచి యెమెన్ జైలులో శిక్ష అనుభవిస్తున్న నిమిష ప్రియాకు హత్య నేరానికిగాను 2018లో అక్కడి సుప్రీంకోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పు నిచ్చింది. తలాల్ అబ్దో మహదీ అనే యెమెన్ పౌరుడి నుంచి తన పాస్‌పోర్ట్‌ను తీసుకునే క్రమంలో అతడికి మత్తుమందు ఇంజెక్ట్ చేసిన ప్రియా హత్యచేసి నట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. ఈకేసులోనేఆమెను దోషిగా నిర్ధారించిన ట్రయల్‌కోర్టు..ఉరిశిక్ష ఖరారు చేసింది. దీనిపై ఆమె అక్కడ సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా.. కింద కోర్టు తీర్పును సమర్థించింది. చివరకు క్షమాభిక్ష కోసం యెమెన్ అధ్యక్షుడికి ప్రియా పెట్టుకున్న అభ్యర్థన తిరస్కరణకు గురయ్యింది. కోచీలో పలువురు ఇళ్లలో పనికి వెళ్లే తన తల్లి కి సాయంగా ఉండాలని నిర్ణయిం చుకున్న నిమిష ప్రియ 19 ఏళ్లు కూడా నిండకుండానే 2008లో యెమెన్‌కు వెళ్లింది. యెమెన్‌కు వెళ్లిన మూడేళ్లకి,కోచికి తిరిగి వచ్చిన నిమిష, టామీ థామస్ అనే ఆటో డ్రైవర్‌ను పెళ్లాడింది. పెళ్లయిన తర్వాత థామస్ కూడా నిమిషతో కలిసి యెమెన్ వెళ్లాడు. అక్కడ ఒక ఎలక్ట్రీష్రి యన్‌కు అసిస్టెంట్‌గా పనిచేశారు. అయితే 2012లో నిమిషకు ఒక కూతురు పుట్టాక, యెమెన్‌లో బిడ్డను పెంచడం కష్టమవుతుం దని, థామస్ పాపతో కలిసి భారత్‌కు తిరిగి వచ్చేశారు. రెండేళ్లతర్వాత,2014లోఒక బిజి నెస్ పార్ట్‌నర్‌తో నిమిషసొంతంగా ఒక క్లినిక్‌ను ప్రారంభించారు. యెమెన్‌లో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాలంటే స్థానికులు కచ్చితంగా భాగస్వామిగా ఉండాలి. నిమిషకు తలాల్ అబ్దో మాహ్ది అనే వ్యక్తి స్థానిక వ్యాపార భాగస్వా మిగా ఉన్నారు. నిమిష కూతురి బాప్టి జం కోసం భారత్‌కు వచ్చినప్పుడు, మాహ్ది కూడా ఆమెతో వచ్చారు. నిమిష ఇంటికి వెళ్ళినప్పుడు తన పెళ్లి ఫోటోలను మాహ్ది దొంగిలించారు. తరువాత నిమిషతోతనకి పెళ్లయినట్లు చిత్రీక రించారు. నిమి షను చిత్ర హింసలు పెట్టి, క్లినిక్ ఆదాయం మొత్తం అక్రమంగా తీసేసు కునేవారనే ఆరోపణలు మాహ్ది మీద ఉన్నాయి. మాహ్దికు హానికరమైన మోతాదులో మత్తు మందు ఇచ్చి, తన మృతదేహాన్ని ఛిద్రం చేశారన్న ఆరోపణలు ఎదుర్కొని, 2017లో నిమిష జైలుకు వెళ్లింది.

# కల్తీకల్లు ఘటనలో మరొకరు మృతి

**హైదరాబాద్,జూలై9(నినాదం):** కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదుషాపులను పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీకల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలువిడిచారు. అంత్యక్రియల కోసం ఆమె మృతదేహాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే పోలీసులు అడ్డుకున్నారు. కల్తీ కల్లు తాగి చనిపోయినట్లు- తేలడంతో పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరో 15 మంది పంజాగుట్ట నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. కల్తీ కల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగ్రా పని చేస్తున్నాడు. కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని

**ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్**
**మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్న ఈటెల**



ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు- సమాచారం ఉందని చెప్పారు. కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు ఎంతమంది తాగారు అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.

**IN THE COURT OF THE XIX ADDL. SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD**
**O.S. No. 83 OF 2025**

Between;
**UNION BANK OF INDIA** ...Plaintiff
**AND**
**Smt. Gurram Uma and another** ...Defendants

To,
**1. Smt. Gurram Uma,** W/o. Sri Gurram Satyam, Age: 41 years, Occ: Business,
**2. Sri. Gurram Satyam,** S/o. Sri Gurram Narayana, Age: 39 years, Occ: Business,
Both are R/o. H.No. 4-1-216/171, Karthikeya Nagar, IDA Nacharam, Medchal-Malkajgiri, Hyderabad-500076, Telangana, India

Sir / Madam,
Take Notice that the Union Bank of India, has filed a Suit against you for recovery of **Rs. 15,31,453.00 ps.** The matter is posted on **11-08-2025**, for your appearance make it convenient to appear before the Hon'ble Court personally or through duly instructed counsel to answer the claim at 10.30 AM. Failing which the matter shall be decided on the material available.

**// BY THE ORDER OF THE HON'BLE COURT //**
Sd/- **M/s. SANGEETA JAISWAL,**
Advocate,
# 12-8-170, Mettuguda,
Secunderabad.



**IN THE COURT OF THE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD**

O.S.No. 2386 OF 2025
**Between:**
1. Yalamanchi Buchi Babu
2. Yalamanchi Dhamareswar Babu
**...Plaintiffs**
**And**
1. Yalamanchi Ravi Shankar Babu
2. All concerned
**..DefendantS**

To,
All Concerned
Take notice that the above O.S.No. 2386 of 2025 filed by the plaintiffs against the defendants for declaring that the plaintiffs and defendant no. 1 are the legal heirs of the deceased Mrs. Yalamanchi Siva Nagendram, w/o. Y. Buchi Babu, died on 24-12-2022 leaving behind the plaintiffs and the defendant no.1 as her only legal heir. The above case is posted to 24-07-2025 before the above mentioned court for your appearance. Therefore, in any person has any objection for the same, they may appear before the said court on 24-07-2025 at 10.30.A.M. either in person or through an advocate, otherwise the matter will be decided.

**(By Order of the Court)**
**Sd/-**
**M.W.R. Jayakar, G. Rajeshwar Rao**
Advocate,
# Flat No. 402, H.No. 2-3-685/5 & 5/1, Puran Shanthi Sheela Homes,
Central Police Lane,
Amberpet, Hyderabad-13
Counsel for the Petitioner


# ప్రభుత్వ శాఖల్లో తిమింగలాలు!

## పెచ్చుమీరుతున్న లంచావతారులు



- కాసుల కోసం సామాన్యులను పీల్చిపిప్పి చేస్తున్న ఉద్యోగులు
- పొందేది మంచి వేతనాలు.. చేసేది రోత పనులు పట్టుబడుతున్న మారని తీరు
- తాజాగా డీటీ చిక్కడంతో ఉలిక్కిపడ్డ జిల్లా
- ఆ శాఖలలోనే రాజ్యమేలుతున్న అవినీతి

**కోదాడ (నినాదం):** గవర్నమెంట్ ఆఫీసుల్లో కొంతమంది ఉద్యోగులు తమ వక్రబుద్ధి చూపిస్తూనే ఉన్నారు. నిరుపేదలు పనికోసం ప్రభుత్వ కార్యాలయం మెట్లెక్కితే చాలు.. పైసల కోసం పట్టుబడుతున్నారు. ఒక్కో పనికి ఒక్కో రేటును ఫిక్స్‌చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. చేయి తడపనిదే ఇసుమంత పని కూడా జరగడం లేదు. కనీసం రూ.10 అయినా ఇవ్వ కుంటే అటెండర్ కూడా అధికారిని కలువనీయని పరిస్థితి దాపురించింది. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ అధికారులు అవినీతి అధికారులుగా అవతారం ఎత్తుతున్నారు. తీసుకున్న జీతానికి విధులు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి సామాన్య ప్రజల నుండి అందిన కాడికి దండుకుంటున్నారు. పైసలు ఇస్తేనే పని సాగుతుందని రీతిలో ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరస్తున్నారు. లేదంటే రోజులు నెలల తరబడి పనులు చేయకుండా తిప్పుకుంటున్నారు. తీరా పైసలిస్తే తప్ప పనులు చేసే పరిస్థితి ప్రభుత్వ కార్యాలయాల్లో కనిపించడం లేదు. అవినీతి అధికారుల ఆట కట్టేందుకు ప్రభుత్వం ఏసీబీ (యాంటీ కరప్షన్ బ్యూరో) సంస్థను ఏర్పాటు చేసింది. ఫిర్యాదు అందిన వెంటనే వలవేసి అవినీతి అధికారులను పట్టుకొని కటకటాల వైపు నెట్టేస్తుంది. ఎసిబి అవినీతి అధికారులను పట్టుకుంటున్న అధికారులలో తీరు మారటం లేదు. తాజాగా సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలో మిర్యాలగూడ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ఎస్ కే జావేద్ ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలలో పట్టుబడ్డ వాహనాలను రిలీజ్ చేసేందుకు వాహనా దారుల నుండి లక్ష రూపాయలు డిమాండ్ చేసి 70 వేలు తీసుకుంటుండగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. అప్పటికే సస్పెండ్ అయి ఉన్న సదరు అధికారి లంచావతరం వెలుగులోకి రావడంతో జిల్లాలోని అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

### ఏడు నెలలు... ఏసీబీ వలలో చిక్కిన ఏడుగురు అధికారులు

ఉమ్మడి నల్గొండ జిల్లాలలో ఏడాది ఇప్పటికే ఏడుగురు అవినీతి అధికారులు ఏసీబీ వలలో చెక్కారు. ఏడు నెలల కాలంలోనే ఏడుగురు అధికారులు ఏసీబీకి చిక్కడంతో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల గుండెల్లో భయం నెలకొంది. గత రెండేళ్లలో 18 మంది అవినీతి అధికారులు పట్టుబడగా ఏడాది ఏడు నెలల కాలంలోనే ఏడుగురు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు.

### ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు ఏసీబీలకు పట్టుబడ్డ అధికారులు

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నకిలీ వైద్యులు కేసులో డీఎస్పీ పార్థసారధి, పట్టణ సీఐ వీర రాఘవులు రూ.18లక్షలు డిమాండ్ చేయగా పక్కా ఆధారాలతో మే 12 ఏసీబీ అధికారులు పట్టకున్నారు. గత నెల 18న హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి కంప్యూటర్ ఆపరేటర్ విజేత రెడ్డి రూ.12వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏప్రిల్ నెలలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న కేసులో చింతలపాలెం పోలీస్ స్టేషన్లో ఓ వ్యక్తికి బెయిల్ ఇచ్చేందుకు రూ.10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ అంతిరెడ్డి పట్టుబడ్డారు. పెన్పాహహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారంలో రూ.8వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, చౌటుప్పల్ ట్రాన్స్కో కార్యాలయంలో ఏడీ శ్యాంప్రసాద్ రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. తుంగతుర్తి గతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో జనవరి 12న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కేసులో లంచం తీసుకుంటూ ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ నాగరాజులు పట్టుబడ్డారు. ఈ కేసులో రూ.140లక్షలు డిమాండ్ చేయగా రూ.10వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.

### బయటపడేవి కొన్నే :

వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు కొందరు ప్రజలని డబ్బు కోసం జలగల్లా పీడిస్తున్నారు. అడపా, దడపా కొన్ని ఇటువంటి సంఘటనలు బయట పడుతున్న, బయట పడని ఉదంతాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా అవినీతికి పాల్పడే అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేస్తున్నా, తీరా జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, తాను అక్రమంగా సంపాదించిన అవినీతి సొమ్మును ఖర్చుపెట్టి తీరా ఉద్యోగంలో చేరొచ్చులే అన్న ధీమాతో అధికారులు యధేచ్చగా అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తద్వారా ఎక్కువ శాతం కేసులు కూడా కోర్టులల్లో వీగిపోతుండటంతో అధికారుల అవినీతికి అంతులేకుండా పోతుందనే విమర్శలు ఉన్నాయి.

---

# బీసీ స్టడీ సర్కిల్ కు రోడ్డు కోసం సంజయ్ కి వినతి

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** బీసీ విద్యార్థి సంఘం గుడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కేంద్ర హోం శాఖసహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి బిసి స్టడీ సర్కిల్ కు పోవడానికి దారి మట్టి రోడ్డు ఉండడం వర్షాకాలం వలన బీసి స్టడీ సర్కిల్లో కోచింగ్ నిమిత్తం నలుమూలల నుండి వస్తున్న విద్యార్థులు ఐటీ టవర్ నుండి స్టడీ సర్కిల్ వరకు ఉన్న రహదారి బురద మయం కావడం వలన విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అని సంజయ్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వెంటనే సంజయ్ స్పందించి రోడ్డు వేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నేను స్వయంగా వచ్చి బిసి స్టడీ సర్కిల్ ఏం సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంగల రవి గోపాల్, శ్రీకాంత్, మనోజ్ కుమార్, సంధ్య, మహేశ్వరి, పెంట శ్రీనివాస్ లక్ష్మణ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం




**హైదరాబాద్, (నినాదం):** నేడు 9 జూలై 2025 నాడు కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మికుల హక్కుల కోసం తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా టిసిసిబిఈఎ హైదరాబాద్ యూనిట్ సభ్యులు మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పనిచేయుచున్న ఉద్యోగస్తులు అందరూ హెచ్‌డిసిసిబి ప్రధాన కార్యాలయం నాంపల్లి దగ్గర సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిసిసిబిఈఎ కోశాధికారి జి నర్సింహా రెడ్డి మాట్లాడుతు, కేంద్రం తీస్కువస్తున కార్మిక వ్యతిరేఖ చట్టాలను మరియూ బ్యాంకుల ప్రైవేట్ కరణ నిర్ణయాలనుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. సహకార వ్యవస్థ ని నిర్వీర్యం చేసే దిశ గా కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలి. దీనికీ అందరు కలిసి ముందుకూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో హైదరాబాద్ జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శి జె వెంకటయ్య, అధ్యక్షులు ఈ వెంకటయ్య, ఇతర యూనియన్ సభ్యులు మరియు ఉద్యోగస్తులు పల్గున్నారు.

# జమ్మికుంటలో ఘనంగా దారి మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన

- అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి
- విగ్రహ దాత రామడుగు సునీత రవీందర్
- ప్రత్యేక పూజలు చేసిన కారు డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప ఆలయ సమీపంలో ఇందిరానగర్ పాలకేంద్రం వద్ద ప్రాచీన మైసమ్మ దేవాలయాన్ని నిర్మించి బుధవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా కార్ డ్రైవర్ అండ్ ఓనర్స్ ఆటో ట్రాలీ యూనియన్స్ నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం హుజురాబాద్ నుంచి జమ్మికుంట మార్గంలో కార్లు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని ఆ తల్లి అశీసులతో బ్రతుకుతున్నాం అని మాకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆ తల్లి కాపాడుతుందని ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కుంటామని డ్రైవర్ అండ్ ఓనర్స్ యూనియన్ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి మేకలను భాలిస్తు వనభోజనాలు నిర్వహించు కుంటామని ఈ సంవత్సరం దాతల సహకారం తో విగ్రహ ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందని యూనియన్ సభ్యులు తెలిపారు. మైసమ్మ విగ్రహాన్ని మాకు అందించి మాకు సహకరించిన పట్టణానికి చెందిన రామడుగు సునీత రవీందర్రావు దంపతులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

### మోడీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ - సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ సభ నిర్వహించిన కార్మిక సంఘాలు




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 9 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ లు అధ్యక్షత వహించారు.ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జి.భూమయ్యలు మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం.వెంకన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర దాడులతో ఇరు వర్గాలపై కేసు నమోదు

**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణానికి చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా పట్టణంలో అక్రమ కట్టడాలు అక్రమ లే అవుట్ల గురించి కరీంనగర్ జిల్లా కలెక్టర్ తో పాటు జమ్మికుంట తాసిల్దార్ కు, హైదరాబాదులోని ప్రగతి భవన్ లో ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరపాలని కోరుతూ పలు దరఖాస్తులు ఇచ్చారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ అక్రమ లేఔట్ లను నిర్వహిస్తున్న జమ్మికుంట పట్టణానికి చెందిన తక్కల్లపల్లి రాజేశ్వరరావు పొనగంటి సంపత్ , పొనగంటి రాము, మంద భాస్కర్, పర్లపల్లి రమేష్ వీరితోపాటు మరో అయిదుగురు కలిసి శ్రీకాంత్ తో పాటు అడ్డు వచ్చిన తన తల్లిని కొట్టి బూతులు తిట్టారని ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేశారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలోని శాలవాడకు చెందిన ఇల్లందుల అజయ్ తన మిత్రుడి తండ్రి ఇటీవల మృతి చెందగా ఐదవ రోజు కార్యక్రమానికి రాము, కిరణ్, సంపత్ హాజరు కాగా కార్లను పార్కు చేస్తుండగా సిలివేరు శ్రీకాంత్ అనే వ్యక్తి కోపంతో తన కారు అద్దం పగలగొట్టి కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదు చేయడంతో సిలు వేరు శ్రీకాంత్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# సార్వత్రిక సమ్మెకు ఐద్వా మద్దతు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 9 ( నినాదం న్యూస్) :** సార్వత్రిక సమ్మెకు ఐద్వా ఐద్వా నిజామాబాద్ జిల్లా కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని, దేశంలో విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి మహిళలకు రక్షణ ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాల అణిచివేతకు గురవుతున్నటువంటి నిరుపేదలకు రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ కార్మిక హక్కులను కుదించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడమే కాకుండా మహిళలకు రక్షణ కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందన్నారు. అలాగే ప్రతి రంగంలో పని చేస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని, మగవారితో సమానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధి కూలి రేట్లు పెంచాలి రైతులకు గిట్టుబాకు ధర ఇవ్వాలి ప్రతి రంగంలో పనిచేస్తున్న వారికి ఇన్సూరెన్స్ బీమా పథకాలు అమలు చేయాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేకుంటే ఐద్వా ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, యశోద, రేఖ, సంగీత, సంపత, లక్ష్మీ, జ్యోతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం




**కరీంనగర్, జులై 9 (నినాదం న్యూస్):** విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలు చాలా అవసరమని వాటి ద్వారా విద్యార్థుల్లో నూతన ఉత్సాహం కలుగుతుందని చదువులో రాణించినందుకు అవకాశం ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించి నటువంటి కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,

విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండాలని ముఖ్యంగా విషయాల పట్ల పరిపూర్ణ అవగాహన పెంచుకోవాలని సూచించారు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అనేక అంశాల గురించి చక్కటి అవగాహన పెంపొందించు కోవాలని తద్వారా వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు సామాజిక కార్యక్రమాల గురించి చక్కటి అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పాఠశాలలోని లక్ష్య, తేజస్, శర స్, ధ్రువ విభాగాలకు నిర్వహించి నటువంటి కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు ప్రమాణ స్వీకారోత్సవాన్ని చాలా గొప్పగా స్ఫూర్తిదాయకంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జిలను ప్రధానం చేసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిబద్ధత కలిగి ఉంటామని నిస్వార్థంగా సేవను నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**Protium | ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)

**స్వాధీనతా ప్రకటన**
(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)

[illegible]

తేదీ: 08 జూలై, 2025 | ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ | (అధీకృత అధికారి)



**Protium | ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం)

[illegible]

తేదీ: 08 జూలై, 2025 | సం/- అధీకృత అధికారి
స్థలం: హైదరాబాద్, తెలంగాణ | ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్



**Canara Bank** | అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, హైదరాబాద్ (బ్రాంచ్ కోడ్ : 2752)
ఇ-మెయిల్: cb2752@canarabank.com

**సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన**

[illegible]

తేదీ: 03.07.2025, ప్రదేశం: హైదరాబాద్ | అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**SMFG Grihashakti | SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**

[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం. | ఆస్తుల వివరణ | రిజర్వు ధర / బయానా | ఇ-వేలం తేదీ & సమయం | బయానా దాఖలుకు తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | Lan No. 605607510595849 1. వనం మధు తండ్రి కొమురయ్య వనం 2. రాజేశ్వరి వనం 3. మధు సిల్వర్ వర్క్ | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వరంగల్ పోర్ట్ అధికార పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 256 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 100 చ.అ.ల ఎసిసి షీట్ రూఫ్‌తో సహా వరంగల్ సిటీ మరియు జిల్లా, సుభాష్ నగర్ ఉర్సు వద్దగల 54.52 చ.గ.లు లేదా 45.58 చ.మీ.ల విస్తీర్ణం జిడబ్ల్యూఎంసి ఇం.నెం.17-10-117 గల ఖాళీ స్థలం ఆస్తితో ప్రస్తుతం ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** బి. లావణ్య ఇం.నెం. 17-10-118, **పడమర:** కె.చంద్రకళ ఇం.నెం.17-10-119/ఎ, **ఉత్తరం:** ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 20' రోడ్డు. | రూ. 10,00,000/- / రూ. 1,00,000/- | 28.07.2025 న ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ వరకు | 26.07.2025 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్‌లో ఏర్పాటు చేసిన లింక్/వెబ్ సైట్ చిరునామా: (https://BidDeal.in & https://www.grihashakti.com/pdf/E-Auction.pdf)కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు గిరీష్ కుమార్, అధీకృత వ్యక్తి పేరు, మొబైల్ నెం. 9176914699, ఇ-మెయిల్ Girish.Kumar2@grihashakti.com, మరియు శ్రీ నీలోయ్ దే అతని మొబైల్ నెం. 9920697801, ఇ-మెయిల్: Niloy.Dey@grihashakti.com. కు సంప్రదించవచ్చును.

ప్రదేశం: వరంగల్, తెలంగాణ | సం/- అధీకృత అధికారి
తేది: 09.07.2025 | ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సంపాదకీయం

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నామని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగును ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# కృష్ణ పాత్ర ధారణలో పీసపాటికి రారెవరూ సాటి

**జూలై 10 పీసపాటి నరసింహ మూర్తి జయంతి**



పీసపాటి నరసింహమూర్తి (1920 జూలై 10 - 2007 సెప్టెంబర్ 28) పేరుపొందిన రంగస్థల నటులు. తెలుగు నాటక రంగంలో శ్రీకృష్ణ పాత్రదారిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించుకున్న గొప్ప నటుడు. పద్యగానంలో తనకంటూ ఒక ఒరవడిని సృష్టించుకున్న నటులు. పీసపాటి నరసింహమూర్తి, విజయనగరం జిల్లా బలిజిపేట మండలం, వంతరాం గ్రామంలో 1920, జూలై 10న జన్మించారు. ప్రారంభంలో ఆకాశవాణిలో పనిచేశారు.1938లో రంగూన్‌రౌడీ నాటకంలో కృష్ణమూర్తి పాత్ర ద్వారా పీసపాటి నాటకరంగం లోకి అడుగు పెట్టారు. 1946లో పాండవోద్యోగ విజయాలు నాటకంలో మొదటి సారిగా శ్రీకృష్ణుడి పాత్ర ధరించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు రెండు పర్యాయాలు సంగీత నాటక అకాడమీలో సభ్యత్వం ఇచ్చి గౌరవించింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం 1993లో ఆయనను కళాప్రపూర్ణ ఇచ్చి సత్కరించింది. దాదాపు ఏడు దశాబ్దాల పాటు వేలాది ప్రదర్శనలు ఇచ్చిన పీసపాటి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. తిరుపతి వేంకట కవులు, కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ వంటివారు ఎంతగానో అభినందించారు. ఎన్.టి. రామారావు పీసపాటి శ్రీకృష్ణ పాత్ర నటనను చూసి మెచ్చుకున్నారు. పాండవోద్యోగ విజయాలతో పాటు గౌతమ బుద్ధ, లవకుశ, తారా శశాంకం, చింతామణి లాంటి నాటకాలు అనేకం వేసినా, పీసపాటికి ఎనలేని కీర్తి కృష్ణుని పాత్ర వల్లే వచ్చింది. అత్యుత్తమ కృష్ణునిగా ఉద్యోగ విజయాల నాటక రచయితల్లో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి నుంచి అవార్డు అందుకోవడం, టంగుటూరి ప్రకాశం నటరాజు విగ్రహాన్ని బహుమతిగా ఇవ్వటం, బిలాస్‌పూర్లో తెలుగురాని ఒక బెంగాలీ జంట నాటకం చూసి, గ్రీన్ రూమ్‌లో ఇతనిని తనివితీరా ముద్దాడడం తన జీవితంలో మరపురాని సంఘటనలుగా పీసపాటి పేర్కొన్నారు. పద్య గానంలో పీసపాటి అనేక మార్పులు తీసుకు వచ్చారు. తెలుగు పౌరాణికాల్లో పద్యాలను సుదీర్ఘమైన రాగాలతో పాడడం అలవాటుగా ఉండేది. ఒక నిముషం పద్యానికి ఐదేసి నిముషాల రాగం తియ్యడం ఆనవాయితీగా ఉండేది. పీసపాటి ఆ పద్ధతిని విడనాడి, అనవసరమైన సాగతీతలను విసర్జించి, సాహిత్యానికి ఎక్కువ విలువ కల్పిస్తూ పద్యం పాడి ప్రజలను అలరించారు. పీసపాటి కృష్ణుడి వేష ధారణలో కూడా మార్పులు తీసుకు వచ్చారు. దేహానికి అంటిపెట్టుకుని ఉండే నీలపు రంగు చొక్కా ధరించి నిజంగా నీలపు కృష్ణుడేననే భ్రమ కల్పించారు. పీసపాటి 1987-1993 కాలంలో బొబ్బిలి మండలం, రాముడువలస గ్రామానికి సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1995లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి ఆయనకు నాటక రంగంలో విశిష్ట పురస్కారం లభించింది. పీసపాటి నరసింహ మూర్తి 2007, సెప్టెంబర్ 28న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# వ్యవసాయంపై కృత్రిమ మేథ ప్రభావం

**స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు**
**సాగులో కొత్త శకానికి ఆవిష్కరణల నాంది**

**న్యూఢిల్లీ, జూలై9 (నినాదం న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా నేడు ప్రతి రంగాన్నీ కృత్రిమ మేధ ప్రభావితం చేస్తోంది. వ్యవసాయ రంగంలోనూ ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే రోజుల్లో సాగు స్వరూపాన్ని ఏఐ పూర్తిగా మార్చివేసేలా ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అనేక దేశాలు యాంత్రీ కరణను దాటుకుని స్మార్ట్ వ్యవసాయం వైపు పరుగులు తీస్తున్నాయి. ఇండియా లోనూ అటు వైపు అడుగులు పడుతున్నాయి. కృత్రిమ మేధ, డేటా ఆధారిత పరిష్కారాలు సాగులో కొత్త శకానికి నాంది పలుకుతున్నాయి. 1960ల్లో వచ్చిన హరిత విప్లవంతో దేశీయంగా ఆహారోత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో నీటికొరత, విచ్చలవిడిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వంటి సవాళ్లను సాగురంగం ఎదుర్కొం టోంది. వీటికితోడు పంటలపై వాతావరణ మార్పు ల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యలను పరిష్కరిం చడానికి, భవిష్యత్ తరాలకు ఆహారభద్రతను అందించడానికి కృత్రిమ మేధ, బిగ్‌డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలు ఉపయోగపడతాయి. వ్యవసాయంలో స్థిరత్వం సాధించటా నికి ఏఐ ముఖ్య సహాయకారిగా మారుతోంది. డ్రోన్లు, సెన్స ర్లు తదితరాల ద్వారా రైతులు నేల ఆరోగ్యం, వాతావరణ పరిస్థితులు, పంట పెరుగుదల, తెగుళ్ల గురించి తెలుసుకోవచ్చు. ఈ సాంకేతికతలు వనరులను సమర్థంగా వినియోగిం చుకోవడానికి, నీటిపారుదల, పంటల రక్షణకు సంబంధిం చిన నిర్ణయాలు తీసుకోవడానికి తోడ్పడతాయి. ఏఐ ఆధారిత ముందస్తు విశ్లేషణల సాయంతో మార్కెట్ పోకడలను తెలుసుకొని, నష్టాలను తగ్గించుకోవచ్చు. నేల స్వభావం, పంట రకాలు, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను ఏఐ సాంకేతికత సూచిస్తుంది. వాటిద్వారా పర్యావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంతోపాటు పంటల ఉత్పాదకతను పెంచుకోవచ్చు. ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లు, మొబైల్ యాప్‌లతో ఉత్తమ వ్యవసాయ విధానాలను అన్నదాతలకు తెలియజెప్పవచ్చు. సహజవనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ఏఐ, డేటా అనలిటిక్స్ కీలకపాత్ర పోషిస్తాయి. ఉపగ్రహ చిత్రాలు, భౌగోళిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా అటవీ నిర్మూలన, నేల క్షీణత, నీటి కాలుష్యాన్ని పర్యవేక్షించ వచ్చు. పర్యావరణ వ్యవస్థలను, జీవవైవిధ్యాన్ని సంరక్షించడానికి ఇవి తోడ్పడతాయి.ప్రపంచ జనాభా 2050 నాటికి వెయ్యి కోట్లకు చేరుతుందని అంచనా. పెరిగే జనాభాకు అనుగుణంగా పంట దిగుబడుల ను సాధించాలి. ఆహార కొరతను అధిగ మించడానికి ఉత్పాదకతను పెంచడమే పరిష్కారం. ఈ విష యంలో ప్రపంచంలోని చాలా దేశాలు అనేక సవాళ్లు ఎదు ర్కొంటు న్నాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలు ష్యం వల్ల విత్తనాలు విత్తడానికి సరైన సమయాన్ని నిర్ణయిం చడం రైతులకు సవాలుగా మారింది. కృత్రిమ మేధ సహా యంతో కర్షకులు వాతావరణ పరిస్థితులను విశ్లేషించ వచ్చు.?మన దేశంలో వ్యవసాయంలో ఏఐ, డేటా ఆధారిత అనువర్తనా లను విస్తృతంగా ఉపయోగించడానికి ప్రభుత్వ ఏజెన్సీలు, పరిశోధనా సంస్థలు, వ్యవసాయ సంఘాల సమష్టి కృషి అవసరం. ఇండియాలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులే. తమకున్న చిన్న కమతాల్లో ఆధునిక పరికరాలను వినియోగించడం వారికి సమస్యగా మారింది. భవిష్యత్తులో సాగు మొత్తం ఏఐ కేంద్రంగానే జరిగే అవకాశం ఉంది. దానికి అనుగుణంగా వ్యవస్థలను సమాయత్తం చేయడం ప్రభుత్వాల కర్తవ్యం.ఇంకా 50 శాతం పైగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అందువల్ల ఈ రంగంలో ఎంతగా ప్రోత్సాహం దక్కితే అంతగా పురోగతి లభిస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతంగా ఉంటుంది.

# దేశంలో తొలి మహిళా న్యాయమూర్తి అమరేశ్వరి

**జూలై 10.. జస్టిస్ కే.అమరేశ్వరి జయంతి**



సమాజంలో స్త్రీలకు సరైన గౌరవం, మర్యాద లభించని రోజుల్లో కొందరు మహిళలు, ముందుకు వచ్చి, పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుని, స్వయం కృషితో వివిధ రంగాల్లో తమ సత్తా చాటుకుని గుర్తింపు పొంది, సాటి మహిళలకు ఆదర్శంగా నిలిచారు. పురుషులకు తాము ఏమాత్రం తీసిపోమని ఆరోజుల్లోనే నిరూపించారు. తాము తలుచుకుంటే ఏమైనా సాధించ గలమని మహిళలు ముందుకు సాగారు. అలాంటి వారిలో జస్టిస్ అమరేశ్వరి ఒకరు. ఒక సాధారణ వ్యవసాయం కుటుంబంలో జన్మించిన ఆమె.. దేశంలో న్యాయమూర్తిగా పనిచేసిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. పట్టుదల ఉంటే లక్ష్యాన్ని చేరుకోవడంలో పేదరికం, వివాహం, ఇతర అంశాలు ఏమాత్రం అడ్డురాదని నిరూపించిన ఆమె.. సాటి మహిళల్లో ఏమైనా సాధించగలమన్న చైతన్యాన్ని నింపారు. జస్టిస్ కె. అమరేశ్వరి (కోనమనేని అమరేశ్వరి) భారత దేశంలో తొలి మహిళా న్యాయమూర్తిగా చరిత్ర పుటల కెక్కారు. గుంటూరు జిల్లా అప్పికట్ల గ్రామములో ఒక వ్యవసాయ కుటుంబములో 1928, జులై 10 వ తేదీన జన్మించారు. 14వ ఏటనే పెళ్ళి జరిగినా భర్త ప్రోత్సాహముతో చదువు సాగించారు.ఆమె 1949 లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి పాలిటిక్స్ అండ్ హిస్టరీలో ఎంఏ డిగ్రీని పొంది, అదే విశ్వ విద్యాలయం నుండి బిఎల్, డిగ్రీని కూడా తీసుకున్నారు. డి.మునికన్నయ్య ఛాంబర్స్‌లో ఆమె అప్రెంటిస్‌షిప్ చేశారు. 1952 సంవత్సరంలో మద్రాస్ హైకోర్టు న్యాయవాదిగా చేరారు. గుంటూరుకు, తరువాత హైదరాబాద్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మారగా ఆమె అదే వృత్తిలో కొనసాగారు. 1960-61 మధ్య కాలంలో బార్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. అక్టోబర్, 1974 లో అదనపు ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుండి 14-2-1977 వరకు రెండేళ్లపాటు అదనపు న్యాయమూర్తిగా పని చేశారు. భారత మహిళా న్యాయవాదుల సంఘమునకు ఉపాధ్యక్షులుగా, 1975-76 మధ్యకాలంలో హైకోర్టు న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులుగా విధులు నిర్వర్తించారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటు కాగా, ఉమ్మడి హైకోర్టు తొలి మహిళా న్యాయ మూర్తిగా జస్టిస్ అమరేశ్వరి 29-4-1978 న శాశ్వత న్యాయ మూర్తిగా నియమితులయ్యారు. దేశములోనే తొలి మహిళా న్యాయమూర్తిగా పేరొందారు. పదమూడున్నర సంవత్సరాలు న్యాయమూర్తిగా పనిచేసి 1990 సంలో సీనియర్ గా పదోన్నతి పొంది పదవీ విరమణ చేశారు. పదవీ విరమణ నుంచి గత 13 సంవత్సరాలుగా సుప్రీంకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. న్యాయ వ్యవస్థలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సాధించిన మహిళ జస్టిస్ కొనమనేని అమరేశ్వరి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమరేశ్వరి సమర్థించారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు చట్ట పరమైన పరిణామాలు' అన్న అంశంపై నిర్వహించిన ఒక సెమినార్లో ఆమె తన అభిప్రాయాన్ని ముక్కు సూటిగా వెల్లడించారు. ప్రభుత్వం నుంచి రాయితీలు అందుకుంటున్న ప్రైవేటు సంస్థలు సిబ్బంది నియామకంలో రిజర్వేషన్లను అమలు చేయాలని గట్టిగా వాదించారు. మహిళలకు మార్గదర్శకురాలై, న్యాయ వ్యవస్థలో ప్రత్యేక గుర్తింపు పొందిన జస్టిస్ అమరేశ్వరి 2009, జులై 25 న కొత్త ఢిల్లీలో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# తొలి అడుగులో.. సమస్యల వెల్లువ

**- మంత్రులు ఎక్కడికి వెళ్లినా సమస్యల ప్రస్తావన**
**- పరిష్కరించదగ్గవే అయినా నిర్లక్ష్యం తగదు**
**- సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే స్థానిక ఎన్నికల్లో దెబ్బ**

**అమరావతి, జూలై9 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాద్కెన సందర్భంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు పుంఖానుపుంఖాలుగా సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించదగ్గవే. అయితే ఏ మేరకుచిత్తశుద్ధితో ముందుకు వెళతారన్నది ముఖ్యం. ఇటీవల వారసత్వ మార్పిడి విషయంలో వచ్చిన దరఖాస్తులే ఇందుకు నిరదర్శనం. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం సక్సెసేషన్ కార్యక్రమం చేపట్టబోతున్నది. ఇందులో వంద రూపాయలకే తండ్రి నుంచి సంక్రమించిన హక్కులకు పట్టా లభించబోతున్నది. అలాగే ఇల్లు తదితర సమస్యలుకూడా ఇలాగే ఉన్నాయి. వీటిని కూడా పరిష్కరించాలని కోరుతున్నారు . సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే స్థానిక ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపగలదు. దీనిని దృష్టిలో ఉంచుకునే టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి అడుగు కార్యక్రమాన్ని రూపొందించారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఇళ్లు, ఇంటి స్థలాలు, తాగునీరు, వైద్యం, రోడ్లు, వ్యవసాయానికి సాయం వంటి అంశాలపైనే ఎక్కువగా వినతులు ఉన్నట్లు- నియోజకవర్గ ఇన్చార్జీలు చెబుతున్నారు. గైర్హాజరుకు అవకాశం లేకుండా ఇంటింటికి నేతలు, కార్యకర్తలు వెళ్లాల్సిన సమయంలో ఎవరూ గైర్హాజరు కాకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. ప్రతి ఇంటికీ ఒక లోకేషన్ చొప్పున ఫీడ్ చేసిన ట్యాబ్లను నేతలకు ఇస్తున్నారు. ఒక ఇంటి పర్యటన పూర్తయిన తరువాతే మరో ఇంటి వివరాలు ట్యాబ్లో కనిపించేలా రూపకల్పల చేయడం విశేషం. అలాగే ఒక్కో ఇంటికి మూడు నిముషాల సమయం ఇస్తున్నారని, రోజుకు కనీసం 30 ఇళ్లకు వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిసింది. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రతి ఎంఎల్ఎను ఇంటింటికి వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశిరచారని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులతో పాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లాలని చంద్రబాబు ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికోసం పలువురు పార్టీ నేతలకు కూడా నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను అప్పగించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను, ఆ కుటు-ంబంలోని సభ్యుల ఫోటోలతో సహా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాష్బోర్డులో చేయాలని సిఎం సూచించారు. అయితే, ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ప్రజల నుండి వినతుల వర్షం కురుస్తోందని టిడిపి నాయకులు చెబుతున్నారు. వివిధ సమస్యలపై ప్రజలు వినతలు పెద్ద సంఖ్యలో అందిస్తుడటం టిడిపి నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. స్థానిక ఎన్నికలు జరిగేలోగా వీటిని పరిష్కరించకపోతే, వినతులు ఇచ్చిన వారే మరో రకంగా స్పందించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి వచ్చే ఏడాది ఆరంభంలోనే పంచాయితీలు, మండల పరిషత్, గ్రావిరీణ, పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. 2021లో ఈ విభాగాలకు ఎన్నికలు జరగ్గా, తిరిగి 2026 ప్రారంభంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

# పాఠశాలల్లో మధ్యాహ్న బోజనానికే కరువు

**విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి**
**విజన్ 2047 గురించి మాట్లాడుతూ.. కాలక్షేపతం తగదు**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, జూలై9 (నినాదం న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించవలసి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీలు చేయవలసిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. విద్యాశాఖ నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతమైన మంత్రి లేడా అని అన్నారు. ఇంకెన్నాళ్లు మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు- పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# గురు పూజకు ఉద్దిష్టమైనది వ్యాసపూర్ణిమ



ఆషాఢ శుద్ధ పూర్ణిమకు గురు పూర్ణిమ, వ్యాస పూర్ణిమ అని పేరు. వ్యాస పౌర్ణమి గురుపూజా దినమని భావించ బడుతున్నది. వేదాలను సమగ్రంగా పఠించలేని, శక్తి హీనులకు సహాయం చేయడం కోసం, భగవంతుడు ద్వాపర యుగ ప్రారంభాన, సత్యవతి దేవికి పరాశర మహర్షికి కుమారుడిగా అవతరించి, సమగ్రమైన వేదరాశిని క్రమంగా రుక్, యజుర్, సామ, అధర్వణ నాలుగు విధాలుగా విభజించి, శాఖల పరంగా అమర్చి, సక్రమ పద్ధతిలో ఏర్పరిచినందున, "వ్యాసుడు" అని సార్థక నామధేయుడు అయినారు. అష్టాదశ పురాణాలు, మహా భారతం, సంహిత గ్రంథాలను రచించిన, భగవత్ స్వరూపుడైన వేదవ్యాస భగవానుని పూజించే దినమిది. వ్యాస పూర్ణిమ పర్వాన్ని ఆదిశంకర భగవత్పాదులు ఏర్పాటు చేసినట్లుగా చెబుతారు. ఇందు వ్యాస పదము గురు పరము. ఈ రోజున లోకమంతయు, తమ తమ గురువులను ఆరాధించుకొని, తరించాలని శాస్త్రాలు తెలుపు తున్నాయి. స్వస్వరూప అనుసంధానమున కన్న భిన్నమగు అన్యారాధన చేయని, యతి శేఖరులు కూడా ఆచార్య పీఠార్చనలను ఆచరించాలని శాస్త్రాదేశము. "యస్యదేవే పరాశక్తి: యథా దేవే యాతథా గురౌ" అని శ్వేతాశ్వతరోపనిషత్తు తెలుపుతున్నది. గురు పూజనము, వేదమాత, ఈశ్వర ఆరాధనతో తొలి గౌరవమును, సమాన ప్రాధాన్యతను పొంది ఉన్నది. "దైవే రుష్టే గురు స్త్రాతా, గురౌ రుష్టేన కశ్చన" అని స్మృతి కారులు చెప్పియున్నారు. గురువు అనుగ్రహం పొందనిదే, దైవానుగ్రహం పొంద లేరని స్మృతి కర్తలు పేర్కొన్నారు. "సాధనలో నిర్లక్ష్యం వహించి సిద్ధి పొందే ప్రయత్నం చేయడం అవివేకం" అని వారి భావన. ఋషులు ఎంత మంది ఉన్నా, వేదవ్యాసుని పేరుననే పూజ జరుగుట ప్రత్యేకం. ఆది శంకరులను వ్యాస భగవానుని అవతారమని చెబుతారు. కనుకనే ఇది వ్యాస పూజకు విశిష్టమైనది. వ్యాస పూజ అంటే ఆదిశంకరుల పూజ అని భావిస్తారు. కనుక ఆది శంకరులను గురువుగా ఎంచుకొని, వ్యాస రూపుడైన గురువును కొలవడం చేత, ఇది వ్యాస పూజా దినం అయింది. ,"శంకరం శంకరాచార్యం గోవిందం బాదరాయణం, సూత్ర భాష్య కృతౌ వందే భగవంతౌ పునః పునః" అని పూజిస్తే బ్రహ్మత్వం సిద్ధిస్తుందని చెబుతారు. వ్యాసుడు సకల కళానిధి, శాస్త్రవేత్త. సోమకుడు అనే రాక్షసుడు వేదాలను ఎత్తుకు పోయినపుడు, ఇవన్నీ ఒకదానితో ఒకటి కలిసి పోగా, మహావిష్ణువే వ్యాసావతారియై, చిక్కుపడిన వేదాలను విభజించి వేరు పరిచిన విద్యావేత్త. "గురుర్ బ్రహ్మా గురు విష్ణు: గురుదేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ... త్రైమూర్త్య సమానుడైన గురువుకు హైందవ సంస్కృతిలో పరమోన్నత స్థానం ఉంది. అందుకే అనుబంధాల వాల్మీకంలో తిమిరంతో సమరం చేస్తున్న వేళ... జ్ఞాన పిపాస గావించి పుట్ట బయట వెలుగులు ప్రసాదింప చేసి, లౌకిక పారలౌకిక జ్ఞాన సంపన్నులను చేసే, సద్గురువులను ఆరాధించడమే అసలైన గురుపూజోత్సవ ఉద్దేశం.

**రామ కిష్టయ్య సంగనభట్ల...9440595494**

# అభివృద్ధి కాముకులు అక్కిరాజు వాసుదేవరావు

**జూలై 10 అక్కిరాజు వాసుదేవరావు జయంతి**



హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేళ్లచెర్వు శివారు వెంకట్రాపపురం నివాసి అక్కిరాజు వాసుదేవరావు. ఆయన కుటుంబం భూస్వామ్య కుటుంబం కావడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయనను ఆయన తల్లిదండ్రులు కృష్ణా జిల్లాలో చదివించారు. అక్కడ ఆయన ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదవి అంగ్లంలో మంచి పట్టు సాధించారు. 1962ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అక్కిరాజు వాసుదేవరావు సీపీఐ అభ్యర్థి డి.నరసయ్యపై 2,833 ఓట్లతో గెలుపొందారు. 1967ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి అక్కిరాజు వాసుదేవరావు సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసిన డి.నరసయ్యపై 2,888ఓట్లతో గెలుపొందారు.1978లో ఏర్పడిన కోదాడ నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అక్కిరాజు వాసుదేవరావు కాంగ్రెస్‌ఐ అభ్యర్థి కె.లక్ష్మణ్‌రాజుపై గెలుపొందారు. ఎంతో చైతన్యం కల్గిన హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాలకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన అక్కిరాజు వాసుదేవరావు నాటి రాజకీయాలకే వన్నె తెచ్చారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవెర్చడంలో ఆయన సఫలీకృతులయ్యారు. 1962 నుండి 72 వరకు వరకు రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఎన్నికై బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహా రావుల కేబినెట్ లలో మంత్రిగా పనిచేశారు. అనంతరం 1977 కోదాడ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం ఆయన 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొంతకాలం తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు. 1983 వరకు కోదాడ ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తరవాత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చినప్పటికీ స్థానిక పరిస్థితలను అవగతం చేసుకుని, తన శిష్యుడైన చింతా చంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇప్పించిన త్యాగశీలి ఆయన. నేటి రాజకీయ నాయకులు పార్టీ టికెట్ల కోసం తన్నుకుంటున్న స్థితిలో ఆయనకు వచ్చిన టికెట్‌ను స్వచ్ఛందంగా వదులుకుని సమకాలిన రాజకీయాలకే వన్నె తెచ్చారు. ఆ నిర్ణయాన్ని కోదాడ ఎన్నికల బహిరంగ సభకు వచ్చిన మాజీ ప్రధాని, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ స్వయంగా బహిరంగ వేదిక పైనుంచే అభినందించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల.**
**9440595494**

# అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం

**నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కుకోసం**
**790 ఎకరాల స్థల సేకరణ**
**హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ**
**మంచినీటి సరఫరాకు**
**రూ.10వేల కోట్ల రుణాల సేకరణ**
**ధాన్యం పాత బకాయిల చెల్లింపులకు**
**రూ. 672 కోట్లు విడుదల**
**ఏపీ కేబినెట్ నిర్ణయాలు మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి**



**అమరావతి, జూలై 9 (నినాదం న్యూస్):** ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడిరచారు. హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అమరావతిలో వరల్డ్ ఎకానమిక్ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10వేల కోట్ల రుణాల సవీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు అదనంగా 790 ఎకరాల స్థల సేకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3వేల వరకు తగ్గించాం అని పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి కేబినెట్ తీపి కబురు చెప్పింది. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది. అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు- రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జుల్కై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారు. దీంతో ఈ వారంలోనే రైతుల ఖాతాల్లో ఈ ధాన్యం బకాయిల సొమ్ము జమ కానుందని తెలుస్తుంది. మరోవైపు ఈ రోజు ఉదయం రాజధాని అమరావతిలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు- విడుదలకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ది చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండిరగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.


**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

అనుబంధము IV — **స్వాధీనతా ప్రకటన** — (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించుడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు / LAN నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ షేక్ ఖాజా వలి (రుణగ్రహీత) 2. శ్రీమతి షేక్ సురియా బేగం (సహ-రుణగ్రహీత) నివాసం: 7-2-298-3 మొలకల్మూరు రోడ్, మొలకల్మూరు రోడ్ గాంధీ నగర్, రాయదుర్గం, రూరల్, రాయదుర్గం, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా - 515865 LOAN No. KA/BLY/RYDM/A000000013 | 22.03.2025 రూ. 32,07,079/- రూపాయలు ముప్పై రెండు లక్షల ఏడు వేల డెబ్బై తొమ్మిది మాత్రమే | 03.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం మరియు ఉప రిజిస్ట్రేషన్ జిల్లా రాయదుర్గం పరిధిలో అనంతపురం జిల్లా, రాయదుర్గం టౌన్ మున్సిపాలిటీ అధికార పరిధిలో రాయదుర్గం టౌన్ మొలకల్మూరు రోడ్ వద్ద సర్వే నెం. 269-2లో 6.30 ఎకరాలలో డోర్ నెం. 7-4-493/12 దగ్గర ఆర్ఎస్‌లో ఏర్పాటు అయిన ఓపెన్ సైట్ యావదాస్తి. కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు-పడమర: 125 అ॥ లేదా 37.92 మీ॥లు మరియు ఉత్తరం-దక్షిణం: 10 అ॥ లేదా 3.03 మీ॥లు మొత్తం తూర్పు-పడమర: 12 అ॥, ఉత్తరం-దక్షిణం: 30 అ॥. సరిహద్దులు: తూర్పు: చిన్నదనూరు శ్రీనివాసులు, నాగరాజు, భద్రినారాయణ మరియు ఇతరుల ఆస్తి, పడమర: రాయదుర్గం నుండి మొలకల్మూరు రోడ్, ఉత్తరం: తా టిచర్ల ఖమరున్నీసా ఆస్తి, దక్షిణం: శ్రీమతి షేక్ సురియా బేగం మిగులు ఆస్తి. | | |
| 2 | 1. శ్రీ వరికూటి సాయి చరణ్ తేజ రెడ్డి (రుణగ్రహీత) 2 శ్రీ వరికూటి హనుమంత రెడ్డి వి (సహ-రుణగ్రహీత) నివాసం: 4-1131-బి-1 శ్రీనిలయ అపార్ట్‌మెంట్, కళ్యాణదుర్గం రోడ్, జొన్నా ఐరన్ మార్ట్ లేన్ ఎదురుగా, పాపంపేట, అనంతపురం, రూరల్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, ఇండియా- 515004. LOAN-No .KA/BLY/SIRU/A000000001 | 22.03.2025 రూ. 12,15,309/- రూపాయలు పన్నెండు లక్షల పదిహేను వేల మూడు వందల తొమ్మిది మాత్రమే | 03.07.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం మరియు ఉప రిజిస్ట్రేషన్ జిల్లా రాయదుర్గం పరిధిలో అనంతపురం జిల్లా, రాయదుర్గం తాలూకా డిహైరేహాల్ మండలం, దొడగట్ట పంచాయతీ పరిధిలో సంజీవరాయునికోట గ్రామం వద్ద సర్వే నెం. 212-ఎలో వార్డు నెం. 2, అసెస్‌మెంట్ నెం. 7లో డోర్ నెం. 2-22తో ఓపెన్ సైట్‌తో కూడిన గృహము యావదాస్తి. కొలతలు మరియు సరిహద్దులు: తూర్పు-పడమర: 21 అ॥ లేదా 6.37 మీ॥లు మరియు ఉత్తరం-దక్షిణం: 53 అ॥ లేదా 16.07 మీ॥లు. వీటిలో నిర్మాణ ఏరియా తూర్పు-పడమర: 21 అ॥ లేదా 6.37 మీ॥లు మరియు ఉత్తరం-దక్షిణం: 53 అ॥ లేదా 16.07 మీ॥లు మొత్తం 1113 చ.అ.లు లేదా 123.66 చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: ఆంజనేయ రెడ్డి ఆస్తి, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | | |

ప్రదేశము: ఆంధ్రప్రదేశ్
తేది: 10.07.2025
(అధీకృత అధికారి)
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# విశాఖలో అఖిలపక్ష కార్మిక సంఘాల భారీ ప్రదర్శన

**కార్మికులకు నష్టం చేసేలా మోడీ విధానాలు**

**విశాఖపట్టణం, జూలై9(నినాదం న్యూస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా విశాఖ నగరంలో అఖిలపక్ష కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. దొండపర్తి డిఆర్ఎం కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ, సంఘం, శరత్ జంక్షన్, గురజాడ జంక్షన్, ఆసీలు మెట్ట జంక్షన్ మీదుగా సాగి జివిఎంసి గాంధీ విగ్రహం వద్దకు చేరింది. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, అఖిలపక్ష కార్మిక సంఘాల జెఎసి చైర్మన్ ఎం.జగ్గు నాయుడు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి కుమార్, ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ లు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం. మన్మధరావు,ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె అచ్యుతరావు, సిఎఫ్ టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్. కనకారావు, ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. వెంకటేశ్వర్లు,ఎపిఎఫ్ టియు జిల్లా కార్యదర్శి కె. దేవా, ఎఫిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్షులు పి.నారాయణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంభిస్తుందని, సంపదనంతా కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతోందని ఆరోపించారు. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టు-కునే హక్కు, జీతభత్యాలు బేరం ఆడుకునే ప్రాథమికమైన హక్కులు కోల్పోతారని చెప్పారు.అందుకే ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ సమ్మె జరుగుతుందన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ,మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఎదుర్కోవలసిన సమయం వచ్చిందన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే మోడీ వంటి ప్రభుత్వం రాలేదని ఆరోపించారు. ఉక్కు పరిరక్షణ పోరాట సమితి చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్,ఆటో వర్కర్స్, ఆశా, అంగన్వాడి, మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్, మధ్యాహ్న భోజన పథకం తదితర సంఘాల కార్మికులు, ముఖ్యంగా మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

**లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సెంటర్‌గా మార్చాలని డిమాండ్**



**విజయవాడ, జూలై9 (నినాదం న్యూస్):** భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. ఇటీవలే మాధవ్ బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దగ్గుబాటి పురంధేశ్వరి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# సింహాచలంలో ఉత్సాహంగా గిరిప్రదక్షిణ



**సింహాచలం, జూలై9(నినాదం న్యూస్):** సింహాచలం శ్రీవరాహ నృసింహ క్షేత్రంలో గిరి ప్రదక్షిణ అంగరంగవైభంగా సాగింది. ఈ మహోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచే వివిధ ప్రాంతాల భక్తులు ఇక్కడికి చేరుకున్నారు. తొలి పావంచా వద్ద అప్పన్న స్వామికి కొబ్బరికాయ కొట్టి 32 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణకు బయలుదేరారు. అధికారికంగా మధ్యాహ్నం 2 గంటలకు దేవస్థానం ఆధ్వర్యంలో తొలి పావంచా నుంచి స్వామి వారి పుష్పరథం గిరి ప్రదక్షిణకు బయలుదేరింది. అంతకుముందుగానే భక్తులు ప్రదక్షిణను ప్రారంభించారు. పిల్లాపాపలతో కలసి అంతా ఉత్సాహంగా కదిలారు. దూరాన్ని లెక్కచేయకుండా సాగడం విశేషం. గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్న భక్తుల సంఖ్యను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అధికారులు లెక్కిస్తున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు 10,700 మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నట్లు- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. పౌర్ణమి కావడంతో గిరి ప్రదక్షిణచేపట్టినట్లు తెలుస్తోంది. దీనిని నిరంతరంగా అంటే పక్షం రోజులకోఆరు నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

# కార్మిక చట్టాలు నిర్వీర్యం

**భగ్గుమన్న కార్మిక సంఘాలు**

**కర్నూలు, జూలై9(నినాదం న్యూస్):** పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదు అంటూ కార్మిక సంఘాలు భగ్గుమన్నాయి. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఎర్రజెండాల చేతబూని నిర్వహించిన ప్రదర్శన ఆదోని వీధులు ఎరుపెక్కాయి. పట్టణంలోని అనంత మంగళం స్వామి ఆలయం నుండి సిఐటియుసి, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సాగిన ర్యాలీలో మా కోరికలు న్యాయమైన అంటూ అంగన్వాడీలు ఆశ వర్కర్లు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు ఐఎప్టియు నాయకులు మల్లికార్జున మాట్లాడారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ-కరణ చేయడం వల్ల ఉద్యోగులు నష్టపోతారన్నారు స్కీం లో పనిచేసే కార్మికులకు గుర్తించి కలిసి వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు తిప్పన గోపాల్ రామాంజనేయులు వీరారెడ్డి ఏఐటియుసి నాయకులు వెంకప్ప ఐ ఎఫ్ టి యు నాయకులు వెంకప్ప, మణి నాయకులు ఈరన్న వీరేష్ లక్ష్మణ్ లింగన్న అజీమ్ ఖాన్ వీరేష్ , కృష్ణమూర్తి, సుదర్శన్, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, అంగన్వాడి నాయకురాళ్లు వెంకటమ్మ, వరలక్ష్మి, సోమక్క, గీత, శారద ,జానకి, లక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు సుకన్య లావణ్య లతా రాజేశ్వరి ఆటో యూనియన్ నాయకులు హనుమంతు తదితరులు ఉన్నారు.

# మంత్రుల తీరుపై సీఎం చంద్రబాబు అసహనం

**బాగా పనిచేయకుంటే మాజీల జాబితాలో చేరుతారు**
**కేబినెట్ భేటీలో ఘాటుగానే హెచ్చరికలు**



**అమరావతి, జూలై 9 (నినాదం న్యూస్):** మరోమారు మంత్రులకు సిఎం చంద్రబాబు ఘాటుహెచ్చరికలు చేశారు. ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాల అమలను పరిశీలించాలన్నారు. లేకుంటే మాజీలు కాక తప్పదన్నరు. ఈ మేరకు కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ మంత్రులు.. ఇక రోజులు లెక్కపెట్టుకోండి అని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై సరిగ్గా స్పందించ కున్నా.. కార్యకర్త, నాయకులకు గౌరవం ఇవ్వకున్నా.. వీరి ప్లేస్‌లో కొత్తవారు వస్తారని మంత్రులకు స్పష్టం చేశారు. ఇక నుంచి వీరీరు 1995 సీఎంను చూస్తారని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మంత్రివర్గ సమావేశంలో 12 అంశాలపై చర్చించారు. మంత్రులు ఎవరూ సంతృప్తికరంగా పనిచేయడం లేదని కేబినెట్ భేటీ-లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే.. వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీతో రాజకీయాలు చేస్తే కేవలం సబ్జెక్టు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం దుష్ప్రచారం ఎక్కువైందని, మహిళలపై అసభ్య పదజాలం మాట్లాడుతున్నారని మంత్రులకు సీఎం వివరించారు. ఏడాది వ్యవధిలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించాం అని సీఎం చంద్రబాబు చెప్పారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని ప్రశంసించారు. చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారన్నారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్‌లో సీఎం చంద్రబాబు స్వయంగా చదివి వినిపించారు. ఇండోసోల్‌కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే వైఎస్ జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన వీరీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండిపడ్డారు. వైసీపీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రులకు సీఎం చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతీసేలా కుట్రలు

**వివిధ సంస్థలకు మెయిల్లు పంపడంపై సీఎం సీరియస్**
**విచారణ జరిపిస్తామని కేబినెట్ భేటీలో వెల్లడి**

**అమరావతి, జూలై 9 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ.. పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థకు మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లల్లో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిల్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీనే తమ పార్టీ సానుభూతి పరులతో ఈ మెయిల్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. తప్పులు చేసి.. ఆ తప్పులను ప్రత్యర్థుల వీరీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. ఇలాంటి విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిల్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిల్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయం లోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

# పోలవరం నిర్వాసితుల పునరావాసం

**త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలి**
**పునరావాసంపై అధికారులతో ఎస్టీ కమిషన్ చైర్మన్ సమీక్ష**



**విజయవాడ, జూలై9(నినాదం న్యూస్):** పోలవరం నిర్వాసితుల పునరావాసానికి సంబంధించి త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ అధికారులతో చైర్మన్ విజయవాడ తన కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలతో పాటు ఐటిడిఎ పరిధిలోని గిరిజనులకు అందుతున్న పునరావాస వివరాలు, పునరావాసం, ఉద్యోగ ఉపాధి కల్పన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ పరిధిలో తాను క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన అనేక సమస్యలను అధికారులకు తెలిపి, ఆయా సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం 373 గ్రామాలకు పునరావాసం అందించే దిశగా చర్యలు చేపట్టామని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. మొత్తం 76 కాలనీల పునరావాస పనులు మంజూరు కాగా, 26 కాలనీలు పూర్తయ్యాయన్నారు. ఆయా కాలనీల్లో తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు ఏ మేరకు అందుతున్నాయనే వివరాలు తెలుసుకుని, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి కల్పనకు సంబంధించి కంప్యూటర్ శిక్షణ, మెకానికల్ వర్క్ తో పాటు- కుట్టు- పనిలో శిక్షణ అందిస్తున్నామని, 5,223 మందికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. భూములు కోల్పోయిన గిరిజనులకు ప్రత్యామ్నాయంగా భూములు అందజేయడం జరిగిందని, 18,320 మందికి గాను 9,249 మందికి పూర్తి నష్ట పరిహారం అంజేశామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా ఏర్పాటు- చేసిన కాలనీలకు రోడ్లు, రవాణా సౌకర్యాల కల్పనపై కమిషన్ చైర్మన్ ఆరా తీశారు. ఏజన్సీ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలుంటాయని, పునరావాస కల్పనలో అందుకు అనుగుణంగానే సహజ జీవన శైలికి అద్దం పట్టేలా పునరావాస చర్యలు తీసుకోవాల్సి వుంటు-ందని కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు అధికారులకు తెలిపారు. పునరావాసానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారంతో నిర్వాసితులకు భవిష్యత్ లో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు కమిషన్ చైర్మన్ డాక్టర్ శంకరరావు ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రెటరి కమిషన్ కార్యదర్శి, డిప్యూటీ- డైరెక్టర్ , ఆర్ అండ్ ఆర్ పర్యవేక్షకులు, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట







**పలు జిల్లాల్లో ర్యాలీలు, మానవహారాల నిర్మాణం**
**కేంద్రం తీరుపై కార్మిక సంఘాల మండిపాటు**

**విజయవాడ, జూలై9(నినాదం న్యూస్):** కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మె బాట పట్టాయి. లేబర్ కోడ్స్ చట్టాలను చీకట్లో తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి కార్మికుల జీవితం విలువ లేనిది అని అన్నారు. కనీస వేతన చట్టం చేయని ఈ ప్రభుత్వం ప్రస్తుతం ఎనిమిది గంటల పని సమయాన్ని 12 గంటలుగా పెంచేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని నాయకులు విమర్శించారు. విజయవాడలో కార్మిక సంఘాల భారీ ప్రదర్శన.. సమ్మెను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు మాట్లాడారు. మోడీ సర్కార్ తీరును దుయ్యబట్టారు.కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో 'మోడీ సారు' కార్మిక చట్టాలు రద్దు చేయాలని వినూత్న కళారూపం ప్రదర్శించారు. అయితే పోలీసులు మోడీ మాస్కును చించే ప్రయత్నం చేయగా, కార్మిక నాయకులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కార్మిక హక్కులపై ప్రభుత్వాల దాడికి నిరసనగా కోట్ల మంది కార్మికులు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. తాడేపల్లిలోసిపిఎం సినియర్ నాయకులు పి మధు పాల్గొన్నారు. కేంద్ర తీరును ఆయన ఎండగట్టారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో కొనసాగింది. జాతీయ సమ్మె సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన భారీ ప్రదర్శన జరిగింద. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పారిశ్రామిక ప్రాంతంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా భారీ ర్యాలీ తీసారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి గోవిందరావు మాట్లాడుతూకేంద్రం తీరును దుయ్యబట్టారు. కార్మికులకు అన్యాయం చేస్తున్న చట్టాలను రద్దుచేయాలన్నారు. కార్మిక, ప్రజా సంఘాలు ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించి కదం తొక్కారు. బుధవారం స్థానిక కోట జంక్షన్ నుంచి మూడు లాంతర్లు, ఎంజీ రోడ్డు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

దేశవాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో అంగన్వాడీ ఆశ తదితర కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఏర్పాటు- చేసిన మానవహారం నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్లో మానవహారం, ర్యాలీ నిర్వహిహించిన ట్రేడ్ యూనియన్ నాయకులు కేంద్రం తీరును దుయ్యబట్టారు. చిత్తూరు సమ్మెలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులుకూడా పాల్గొన్నారు. కార్మిక చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు.

# డిసెంబర్ నాటికి క్వార్టర్స్‌లోకి ప్రజా ప్రతినిధులు

**ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**అమరావతి, జూలై9(నినాదం న్యూస్):** ఈ ఏడాది డిసెంబర్ నెలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమరావతి క్వార్టర్స్ లోకి షిఫ్ట్ అవుతారని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. బుధవారం ఆయన రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మాణమవుతోన్న క్వార్టర్స్‌ను పరిశీలించారు. అనంతరం అసెంబ్లీలోని ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాసాలను ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించామని తెలిపారు. అలాగే క్వార్టర్స్ ఆవరణలో స్విమ్మింగ్ పూల్, హాస్పిటల్, క్లబ్ హౌస్ కూడా ఉండేలా చూడాలని తెలి పారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్‌ను వాడుకునేలా ఉండాలని సూచించారు. ప్రస్తుతం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నామని, 35 మంది మంత్రులు, 36 మంది న్యాయమూర్తుల క్వార్టర్స్ వచ్చే ఏడాది మార్చి నాటికికల్లా పూర్తవుతాయని తెలిపారు. ఇక సీఎం ఉండే ఇల్లు, రాజ్ భవన్ కృష్ణానదీ తీరాన ఉంటాయని చెప్పారు. అలాగే ఆగస్టు నెలలో 10 రోజులపాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు అయ్యన్నపాత్రుడు వెల్లడించారు.

# కార్పోరేట్ కంపెనీలకు దాసోహం

**మోడీ తీరుపై కార్మిక సంఘాల ఆగ్రహం**

**చీరాల, జూలై9(నినాదం న్యూస్):** కార్మికులను బానిసలుగా మార్చి వారి హక్కులను హరించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు లాభాలు చేకూర్చేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ చట్టాలను అమల్లోకి తీసుకు వస్తున్నాయని, వీటిని కార్మికులు అందరూ ఐక్యంగా ఉద్యమించి అడ్డుకోవాలని ఏపీ ఐ ఎల్ టి డి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధనలక్ష్మి అన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం చేపట్టిన ఏపీ ఫెడరేషన్ సిఐటియు, టి ఎన్ టి యు సి, ఐఎన్ టియుసి, వై ఎస్ ఆర్ టియుసి నాలుగు యూనియన్లు ఐక్యంగా స్వచ్ఛందంగా కలసి సమ్మెలో పాల్గొని చీరాల ఐటిసి వద్ద చేపట్టిన సమ్మెను విజయవంతం చేశారు. కార్మికులు సమ్మె ప్రభావంతో చీరాలలో ఐటిసి కంపెనీ మూతపడింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజూందర్ లు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు లేబర్ కోర్సు అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుంది అన్నారు. కార్మికులకు ఉన్న 44 చట్టాలను హరించి వాటిని నాలుగు చట్టాలుగా మార్చారు అన్నారు. యజమానులకు లాభాలు కలిగించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమల్లోకి తీసుకువస్తుందని ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో కార్మికులందరూ ఐక్యంగా కలిసి పోరాటాలు చేయాలన్నారు. వంద సంవత్సరాల క్రితం కార్మిక సంఘాలు లేకపోయినప్పటికీ సమ్మె హక్కుతోపాటు- ఎనిమిది గంటల పని దినం సాధించగలిగాం అని అయితే నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను తీసుకువచ్చింది అని అన్నారు. ఈ కోడ్ల అమలుతో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కోల్పోతారన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఆంధ్రప్రదేశ్
10 జులై 2025
www.ninadam.co.in



HINDUJA HOUSING FINANCE

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్ సైదాపేట్, చెన్నై-600015.

## డిమాండ్ నోటీసు

ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు అయిన మీరు మీ యొక్క స్థిరాస్తి/లు తనఖా ఉంచడం ద్వారా హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి ఆస్తి సదుపాయం(లు)లకు బదులుగా గృహ రుణాన్ని పొంది తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణాలు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినవి. చెల్లించవలసిన బకాయిలు రాబట్టుకోవడానికి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ చివరిగా తెలిసిన చిరునామాకు పంపించబడినది. అయితే, అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన మీకు ప్రత్యామ్నాయ సర్వీస్‌గా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం ఈ విషయాన్ని ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, చెల్లించవలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీస్ మరియు క్లెయిం చేయబడిన మొత్తం యొక్క వివరాలు ఈ దిగువ ఇవ్వబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బొక్క రామేశ్వరరావ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఒక్క పుష్ప ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 2-99, బొక్క వారి వీధి, గాంధీ బొమ్మ సెంటర్, రూరల్, వీరవాసరం, ఆంధ్రప్రదేశ్-534245. రుణ ఖాతా నెం.:. AP/VWD/BMVR/A000000196. | 03-06-2025 | 20-06-2025 & 18-06-2025 తేది నాటికి రూ. 7,36,500/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, వీరవాసరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిమితులు, వీరవాసరం గ్రామ పంచాయతీ పరిధి, వీరవాసరం గ్రామం, గ్రామకంఠం ఆర్. సర్వే నెం. 566, 85.40 చ॥గ॥ల విస్తీర్ణంలో గల ఆర్‌సిసి స్థలంతో పాటు డాబా కలిగి డోర్ నెం. 2-90, అసెస్‌మెంట్ నంబర్: 204 యావదాస్తి. సరిహద్దులుగా మరియు కొలవబడిన రెండు అంశాలు: ఐటం-1: 70.70చ॥గ॥ల ఆర్‌సిసి డాబా: సరిహద్దులు: ఉత్తరం: బొక్క శ్రీనివాసరావు యొక్క స్థలం 22.6 అడుగులు, దక్షిణం: బొక్క భాస్కరరావు యొక్క స్థలం మరియు పంచాయతీ రోడ్డు, 22.9 అడుగులు, తూర్పు: బొక్క వెంకటేశులు యొక్క ఇంటి స్థలం, పడమర: బొక్క అర్జునరావు యొక్క స్థలం 24 అడుగులు. | | |
| 2 | 1. శ్రీమతి చింతబత్తిన వనజ ...రుణగ్రహీత, 2. శ్రీ చింతబత్తిన ప్రసాద్ ...1వ సహ-రుణగ్రహీత, 3. కుమారి చింతబత్తిన శ్వేత ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 13-9-149, కామయ్యతోపు, వైఎస్ఆర్ తాడిగడప, కనూరు, ఆంధ్రప్రదేశ్-520007. రుణ ఖాతా నెం.:. AP/VWD/BENZ/A000000912 | 03-06-2025 | 20-06-2025 & 18-06-2025 తేది నాటికి రూ. 6,15,671/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పెనమలూరి మం॥, కనూరు గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, ఆర్.ఎస్.నెం. 241/2-బిలో మొత్తం 107.64 చ॥గ॥ల విస్తీర్ణములోని ఎసిసి షీట్ షెడ్ ఇంటి డోర్ నెం. 9-123, అసెస్‌మెంట్ నెం. 1712 యావదాస్తి. అన్ని ఈజ్‌మెంట్ మక్కులతో సహా. సరిహద్దులు: ఐటం నెం. 1: 97.65 చ॥గ॥ల విస్తీర్ణంలోని సరిహద్దులు, తూర్పు: 2వ ఐటం కొంతవరకు, కె. బేబీ సుధ యొక్క ఆస్తి - 27.9 అడుగులు, దక్షిణం: బందర్ కాలువ కట్ట - 30.6 అడుగులు, పడమర: యెల్లె మేరమ్మ యొక్క ఆస్తి - 28.6 అడుగులు, ఉత్తరం: మాతే కృష్ణయ్య యొక్క ఆస్తి - 32.0 అడుగులు, ఐటం నెం. 1: 08.0 చ॥గ॥ల గజాల విస్తీర్ణంలోని సరిహద్దులు, తూర్పు: ఇతరుల ఆస్తి - 6.0 అడుగులు, దక్షిణం: కె. బేబీ సుధ యొక్క ఆస్తి - 15.0 అడుగులు, పడమర: ఐటం నెం. 1 ఆస్తి - 6.0 అడుగులు, ఉత్తరం: చ॥గ॥ల వెడల్పు మార్గం - 15.0 అడుగులు. | | |
| 3 | 1. కుమారి లింగాల భవాని ...రుణగ్రహీత, 2. శ్రీ లింగాల రాకాసరావ్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 4-49, మెయిన్ స్ట్రీట్, చిట్టి మం॥, మెయిన్ స్ట్రీట్, చింతలాలబడవంజ, రూరల్, లక్ష్మీనర్సుపేట, ఆంధ్రప్రదేశ్ - 532458. రుణ ఖాతా నెం.:. AP/VKP/SRKM/A000000118 | 03-06-2025 | 20-06-2025 & 18-06-2025 తేది నాటికి రూ. 5,50,059/- |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం ఎస్ఆర్ఓ లోని రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా, చిట్టి రెవెన్యూ మం॥ మరియు చింతలబడవంజ గ్రా॥ వద్ద గ్రామకంఠంతో కవరు చేయబడిన సర్వే నెం. 179-1 భాగము దక్షిణం వైపు భవనము నుండి పంచాయతీ రోడ్డు వరకు విస్తరించి 99.22 చ॥గ॥లు లేదా 82.96 చ॥మీ॥ల విస్తీర్ణములో 502 చ॥అ॥ల ఆర్‌సిసి నివాస డోర్ నెం. 4-49, అసెస్‌మెంట్ నెం. 330 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లింగాల రాములు యొక్క ఖాళీ భూమి, పడమర: గుర్రాల కాలిదాసు యొక్క ఆర్‌సిసి ఇల్లు, ఉత్తరం: గుర్రాల సిమ్మయ్య యొక్క ఖాళీ భూమి, దక్షిణం: సిసి రోడ్డు | | |
| 4. | 1. శ్రీ వెంకటరమణ సీతిన ...రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మి దేవి సీతిన ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 3-36/1, రావి చెట్టు వీధి, ఎర్రవరం, ఏలేశ్వరం, రావి చెట్టు వీధి, ఏలేశ్వరం, ఏలేశ్వరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533435. రుణ ఖాతా నెం.:. AP/RAJ/THRD/A000000180 & AP/RAJ/THRD/A000000625. | 03-06-2025 | 20-06-2025 & 19-06-2025 తేది నాటికి రూ. 7,58,064/- |
| | ఆస్తి షెడ్యూల్ - బాపట్ల జిల్లా, చెరుకుపల్లి ఉప జిల్లా, చెరుకుపల్లి మండలం, కావూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, కావూరు గ్రామం, డి.నెం. 262/5బిలో, 193.6 చదరపు గజాల స్థలం, 526 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి దాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 14 లింక్ వెడల్పు బజార్ 32.25 లింక్ దక్షిణం: షేక్ కరీమున్ & పాలపర్తి సాంబయ్య స్థలం 1234 లింక్‌లు, పశ్చిమం: అన్నం విజయలక్ష్మి స్థలం 14 లింక్ వెడల్పు బజార్ 32.25 లింక్‌లు దాటి సరిహద్దు., ఉత్తరం: పటాన్ రఫీ స్థలం 124 లింక్‌లు | | |
| 75 | 1. శ్రీమతి అనురాధ గుడివాడ ..రుణగ్రహీత, 2. శ్రీ సాయి శ్రీనివాస్ లికిత్ గుడివాడ ..సహ రుణగ్రహీత నివాసం: డి.నెం. 30-3-443, 16/13ఎ, బ్రాడిపేట్, మాస్టర్ మైండ్స్ అన్నమయ్య క్యాంపస్ ఎదురుగా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522002. LAN - AP/VWD/VJDA/A000000825 | 03-06-2025 | 12-06-2025 & 11-06-2025 నాటికి రూ.45,64,496/- |
| | ఆస్తి షెడ్యూల్ - గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం పరిధిలో, బ్రాడీపేట్ ప్రాంతం, మున్సిపల్ పాత వార్డ్ నం.2, కొత్త వార్డ్ నం.5, బ్లాక్ నం.1, టి.ఎస్.నం. 24/3, ఎ.0-34413 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో, డోర్ నం. 5-67-83/3, అసెస్‌మెంట్ నం. 3435/సి, ప్రస్తుత అసెస్‌మెంట్ నం. 1021011855 ఆర్‌సిసి భవనం. సరిహద్దులు:- తూర్పు: గోపరాజు కృష్ణారావు ఆస్తి 64.0 అడుగులు, దక్షిణం: పన్నాల దక్షిణాది శాస్త్రి & ఇతరుల ఆస్తి 8-3/4 అడుగులు, పశ్చిమం: ఆస్తి ఆర్. అన్నపూర్ణమ్మకు చెందినది 53-1/3 అడుగులు, ఉత్తరం: 15 అడుగుల వెడల్పు గల గల్లీ పాసేజ్ 22-1/2 అడుగులు, ఈ సరిహద్దుల లోపల 100 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్ల స్థలం, దీనిలో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, అన్ని ఫిక్సర్లు మరియు ఫిట్టింగ్‌లతో నిర్మించిన రెండవ అంతస్తు భవనం, కరెంట్ సర్వీస్ కనెక్షన్ నంబర్లు. 370916, 372984, 372985, 032912, 370915, అన్ని అనుభోగ హక్కులతో మున్సిపల్ వాటర్ ట్యాప్ కనెక్షన్ డిపాజిట్. | | |
| 76 | 1. శ్రీమతి మేకతోటి షారోన్ కుమారి ..రుణగ్రహీత, 2. శ్రీ మేకతోటి రవీంద్ర బాబు, ..1 సహ-రుణగ్రహీత, 3. శ్రీ మేకతోటి బాలస్వామి ..2 సహ-రుణగ్రహీత, 4. శ్రీమతి మేకతోటి మరియమ్మ ..3 సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డివిజన్ నంబర్ 637, ఆర్‌ఆర్‌సి భవనం, చర్చి రోడ్ దగ్గర, అంకిరెడ్డిపాలెం, గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్- 522005. LAN - AP/GNT/GNTR/A000000565 | 03-06-2025 | 14-06-2025 & 13-06-2025 నాటికి రూ.18,02,493/- |
| | ఆస్తి షెడ్యూల్ - ఐటం నెం.: 1 (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 726/1995) గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, అంకిరెడ్డిపాలెం, గ్రామ పంచాయతీ ప్రాంతం, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 637లో, ప్లాట్ నం. 6బిలో, ఆర్‌సిసి దాబా ఇంటితో పాటు 84.5 చ.గ.ల స్థలం. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 23.3 అడుగులు, దక్షిణం: శ్యామల సత్యనారాయణ రెడ్డి మరియు ఇతరులు మిగిలిన సైట్ - 32.8 అడుగులు, పశ్చిమం: మేకతోటి బాల స్వామి సైట్ 23.3 అడుగులు, ఉత్తరం: 12.5 అడుగుల వెడల్పు బజార్ - 32.10 అడుగులు. ఐటం నెం.: 2: (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 731/1995 ప్రకారం) - గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ప్రాంతం, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 637, ప్లాట్ నం. 6ఎలో, 84.5 చదరపు గజాల స్థలం మరియు ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: తూర్పు: మేకతోటి మరియమ్మ స్థలం - 23.3 అడుగులు, దక్షిణం: శ్యామల సత్యనారాయణ రెడ్డి మరియు ఇతరుల మిగిలిన స్థలం - 23.3 అడుగులు, పశ్చిమం: 12.5 అడుగుల వెడల్పు రోడ్డు - 23.3 అడుగులు, ఉత్తరం: 12.5 అడుగుల వెడల్పు బజార్ - 32.10 అడుగులు. | | |
| 77 | 1. శ్రీమతి సత్యవేణి మండ ..రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనుబాబు మండ ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 4-171, అశోక్ నగర్, కేసనపల్లి, మలికిపురం మండలం, చర్చ్ దగ్గర, ఆంధ్రప్రదేశ్- 533244. LAN - AP/RAJ/AMLP/A000000421 | 03-06-2025 | 18/06/2025 & 17/6/25 నాటికి రూ.23,74,479/- |
| | ఆస్తి షెడ్యూల్ - తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సబ్-రిజిస్ట్రీ కార్యాలయం, మలికిపురం మండలం, కేసనపల్లి గ్రామం, కేసనపల్లి గ్రామ పంచాయతీ, జీరోయిట్ డ్రై 1) ఆర్.ఎస్.నెం. 210/3 విస్తీర్ణం ఎ.1-88 సెంట్ల పూర్తి స్థలంలో 0-10 సెంట్లు, 2) ఆర్ఎస్ నెం. 205/1 విస్తీర్ణం ఎ. 0-44 సెంట్లు పూర్తి స్థలంలో ఎ.0.07 సెంట్లు, 3) ఆర్.ఎస్.నెం. 205/2లో ఎ. 0.35 సెంట్లలో ఎ.0.01 సెంట్లు. మొత్తం 871.2 చదరపు గజాల స్థలానికి సమానమైన ఎకరాలు 0-18 సెంట్లు ఆర్‌సిసి భవనం డోర్ నంబర్ 4-154 యావదాస్తి. ఇది ఒకే ప్లాట్‌ను కలిగి ఉంది. దీని సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: యడ్ల బాబూరావు స్థలం, పశ్చిమం: మంద విజయకుమార్ భవనం ('సి మార్క్ షేర్) | | |
| 78 | 1. శ్రీమతి విజయ శ్రీ కార్తాకుల ..రుణగ్రహీత, 2. శ్రీ ప్రకాష్ బాబు కనకవల్లి ..సహ-రుణగ్రహీత నివాసం: డి.నెం. 4-32, ఆర్ఎస్ నెం. 167/2, యల్లవానిగరువు, పాలకొల్లు మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.- 534260. LAN - AP/VWD/BMVR/A000000089 | 03-06-2025 | 12-06-2025 & 11-06-2025 నాటికి రూ.21,81,967/- |
| | ఆస్తి షెడ్యూల్ - ఐటం -1. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం: 519/2005) - పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు ఎస్.ఆర్.ఓ. పరిధి, యల్లవానిగరువు - పాలకొల్లు శివారు, పాలకొల్లు తాలూకా పాలకొల్లు నాన్ మున్సిపల్ గ్రామం తాలుక ఆర్.సర్వే నెం. 167/2 (లేఅవుట్ పి.ఆర్.నెం. 6421, తేదీ: 30111984) ప్లాట్ నెం. 4 సమీప డోర్ నెం: 5-10, 100 చ.గ.లు, ఆర్.సి.సి. దాబాతో పాటు స్థలం యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: కర్తకుల విజయ శ్రీ స్థలం, దక్షిణం: లేఅవుట్ ప్లాట్ నం.5 అడుగులు 48.6, తూర్పు: ఆర్ఎస్ నం. 167/1బి భూమి, పశ్చిమం: 18 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు ఐటెం-2 (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం: 520/2005) - పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు ఎస్.ఆర్.ఓ. పరిధి, యల్లవానిగరువు - పాలకొల్లు శివారు, ప్లాకొల్లు నాన్ మునిసిపల్ గ్రామం తాలూకా ఆర్.సర్వే నం: 167/2, (లేఅవుట్ పి.ఆర్. నెం. 6421, తేదీ: 30-11-1984) ప్లాట్ నం. 4, సమీప డోర్ నం: 5-10, 89.836 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: లేఅవుట్ ప్లాట్ నం.1 అ.లు 38., దక్షిణం: కర్తాల వియయ శ్రీ ఇంటి స్థలం, తూర్పు: ఆర్ఎస్ నెం. 167/1బి జీరోయిటీ భూమిలోని భూమి, పశ్చిమం: 18 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు | | |
| 79 | 1. శ్రీమతి రోజా రాణి నందిగాం, ..రుణగ్రహీత, 2. శ్రీమతి విజయశ్రీ నందిగాం, ..సహ రుణగ్రహీత నివాసం: డోర్ నెం: 4-5, అన్నవరం పంచాయతీ, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్-521175. LAN - AP/VWD/BENZ/A000000741 | 03-06-2025 | 14-06-2025 & 11-06-2025 నాటికి రూ.6,03,776/- |
| | ఆస్తి షెడ్యూల్ - ఎన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట ఉప జిల్లా, జగ్గయ్యపేట మండలం, అన్నవరం గ్రామ పంచాయత్ ప్రాంతం, అన్నవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 108/1లో, ఆర్‌సిసి దాబా ఇంటితో పాటు 242 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: కందుకూరి గుబలయ్య ఇల్లు, దక్షిణం: చెన్నూరి ప్రసాద్ ఇల్లు, పశ్చిమం: సి.సి. రోడ్డు, ఉత్తరం: సి.సి. రోడ్డు. | | |
| 80 | 1. శ్రీ లక్ష్మి ధనరాజు కొప్పిసెట్టి, ..రుణగ్రహీత, 2. శ్రీమతి నాగ లక్ష్మి కొప్పిసెట్టి ..సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 1-48/1, శ్రీరామ్ నగర్, వక్కలంక, మెయిన్ రోడ్ దగ్గర, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-533241. LAN - AP/RAJ/AMLP/A000000182 | 03-06-2025 | 18/06/2025 & 19/6/25 నాటికి రూ.15,13,762/- |
| | ఆస్తి షెడ్యూల్ - దాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, అంబాజీపేట సబ్-రిజిస్ట్రీ, అంబైపేట మండలం, వక్కలంక గ్రామం, ఆర్.ఎస్.నెం.7/22 & ఆర్.ఎస్.నెం.7/21, డోర్ నెం. 1-48/1 దగ్గర 137 చదరపు గజాల స్థలం, ఎకరం 0.2 1/2 సెంట్లకు సమానమైన యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: మట్టపర్తి స్థలం & ఇల్లు, దక్షిణం: గుత్తుల ఆది వీర వెంకట సత్యనారాయణ ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు - 13', ఉత్తరం: ఉత్తరం & హక్కుదారుని ఆస్తి ఇల్లు - 47'లు. | | |
| 81 | 1. శ్రీ సురేంద్ర సిరిపురం, ..రుణగ్రహీత, 2. శ్రీ గంగా భవాని సిరిపురం ..సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం: 1-2-7/1, ఎంపిపి స్కూల్ పక్కన, రావుల చెరువు, వార్డు నెం: 30, అమలాపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆం.ప్ర., -533201. LAN - AP/RAJ/AMLP/A000000097 | 03-06-2025 | 18/06/2025 & 17/6/25 నాటికి రూ.18,79,381/- |
| | ఆస్తి షెడ్యూల్ - ఆర్.ఎస్.నెం. పరిధిలో ఉన్న మొత్తం 3303.3 చదరపు గజాల విస్తీర్ణంలో 2281.88 చదరపు గజాల స్థలం కామనగరువు గ్రామ పంచాయతీ మరియు అమలపురం రెవెన్యూ గ్రామం, అమలపురం గ్రామీణ మండలం, దా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్వ తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 280/3ఎ-1బి & 280/3ఎ-2 భవన నిర్మాణ అనుమతిని 28-05-2021 తేదీ నాటి ఆర్డర్ నెం. 14/2021 ఆర్, ద్వారా ఆమోదించబడింది, తదనంతరం అమలాపురం సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో స్టిల్ట్, గ్రౌండ్ ప్లస్ ఫోర్ పై అంతస్తులతో కూడిన అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం కార్యదర్శి కామనగరువు పంచాయతీ 21-06-2021న ప్రొసీడింగ్స్ జారీ చేశారు. దాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మరియు మొత్తం ఆస్తి భౌతికంగా సరిహద్దులు: తూర్పు: యాల్లా ప్రజలకు చెందిన భూమి బెల్లియంలు, దక్షిణం: భూమి మోకా నరసింహ మూర్తి, ఉద్దినపు వెంకటేశ్వర రావు మరియు ఇతరులకు చెందినది, పశ్చిమం: 80 అడుగుల వెడల్పు గల మాస్టర్ ప్లాన్ రోడ్, ఉత్తరం: స్థలం మాతృశ్రీ గండి పోసమ్మ దేవలపర్లు మరియు బిల్డర్లకు చెందినది షెడ్యూల్ బి - కామనగరువు గ్రామ పంచాయత్ మరియు అమలాపురం రెవెన్యూ గ్రామం, అమలాపురం గ్రామీణ మండలం, దాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్వం తూర్పు గోదావరి జిల్లా అమలాపురం సబ్-రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో ఉన్న ఆర్.ఎస్.నం. 280/3ఎ-1బి & 280/3ఎ-2 పరిధిలో ఉన్న మొత్తం 3303.33 చదరపు గజాల విస్తీర్ణంలో 32.43 చదరపు గజాలు లేదా 27.11 చదరపు మీటర్ల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా. దాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, నరసింహ టవర్స్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెం. 507తో పాటు నాల్గవ కొలత 845 చదరపు అడుగులు (కార్పెట్ లేదా 536 చదరపు అడుగులు ప్లింత్ ఏరియా 640 చదరపు అడుగులు సూపర్ బిల్ట్ అప్ ఏరియా 845 చదరపు అడుగులు (అన్ని కామన్ ఏరియాలతో సహా) పొడవు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ స్టిల్ట్ అంతస్తులోని షెడ్యూల్-ఎలోని సైట్, నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం. 507. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: డక్ట్, పశ్చిమం: ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 509 మధ్య ఉమ్మడి గోడ, ఉత్తరం: కమ్యూనియన్ కారిడార్. | | |
| 82 | 1. శ్రీ అప్పల Vdns అంజన్, ..రుణగ్రహీత, 2. శ్రీ అప్పల వైష్ణవ్ రామ్ కుమార్, 3. శ్రీ అప్పల నరసింహం, 4. శ్రీమతి అప్పల సీతా లక్ష్మి, ..సహ-రుణగ్రహీత, అందరి నివాసం: 25-6-29, గంజాం వారి వీధి, కాకినాడ, కాకినాడ (అర్బన్), ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 533001. LAN AP/RJM/KKND/A000000194 | 03-06-2025 | 18-06-2025 & 18-06-2025 నాటికి రూ.14,87,260/- |
| | ఆస్తి యొక్క షెడ్యూల్ - గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, కాకినాడ నగరం 137.96 చదరపు గజాల స్థలం రెండు అంశాల కింద కవర్ చేయబడింది. ఆర్‌సిసి రూఫ్ టెర్రస్డ్ హౌస్, గ్రౌండ్, 1వ అంతస్తు డి.నం. 25-6-29, అసెస్‌మెంట్ నం. 1060043693, టిఎస్ నెం. 415, మున్సిపల్ నం. 6/1456, బ్లాక్ నం. 25, రెవెన్యూ వార్డ్ నం. 15లో డినెం.25-6-29తో కూడిన 114.05 చదరపు గజాల స్థలం మరియు భవనం. 1వ ఐటం: సరిహద్దులు:- తూర్పు: 56 అడుగులు ఐటం నం. 2లో కొంతవరకు, ఇల్లు ఉపాధ్యాయులు సోమేశ్వర రావుకు చెందినది, కొంతవరకు, పశ్చిమం: 56 అడుగులు ఆస్తి చిట్టూరి సురేష్‌కు చెందినది, ఉత్తరం: 18.4 అడుగులు ఇల్లు వింజమూరి భాస్కర రావుకు చెందినది, దక్షిణం: 18.4 అడుగులు గంజాం వారి వీధి (రోడ్డు). 2వ ఊటం:- 23.91 చదరపు గజాల స్థలం భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 17 అడుగులు ఇల్లు వింజమూరి భాస్కరరావుకు చెందినది, పశ్చిమం: 17 అడుగులు ఐటం నెం.1, ఉత్తరం: 12.8 అడుగులు ఇల్లు వింజమూరి భాస్కరరావుకు చెందినది, దక్షిణం: 12.8 అడుగులు ఇల్లు ఉపాధ్యాయుల సోమేశ్వరరావుకు చెందినది. పైన పేర్కొన్న రెండు ఐటంలలో మొత్తం 137.96 చదరపు గజాల స్థలం ఉంది, కామన్ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని అనుభోగ్య హక్కులతో కూడిన ఇల్లు ఉంది. | | |
| 83 | 1. శ్రీమతి మిరియాల లక్ష్మి, ..రుణగ్రహీత, 2. శ్రీ మిరియాల విష్ణు చక్రం ..సహ-రుణగ్రహీత నివాసం: 2-79, మార్లవ, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్- 533437. LAN - AP/RJM/KKND/A000000334 | 03-06-2025 | 18-06-2025 & 18/06/2025 నాటికి రూ.12,24,039/- |
| | ఆస్తి షెడ్యూల్ - తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం ఎస్ఆర్ఓ, మార్లవ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నం. 87, (సర్వే నివేదిక ప్రకారం) లోని 150 చదరపు గజాలు లేదా 126 చదరపు మీటర్ల స్థలం మరియు డి.నం. 2-77 కలిగిన ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 55 అడుగులు, సిసి గోడ వేమన వీర్రాజుకు చెందినది, పశ్చిమం: 55 అడుగులు, రాజవీధి, ఉత్తరం: 22 అడుగులు, రాజవీధి, దక్షిణం: 26 అడుగులు, గోడ వి.సమమూర్తికి చెందినది. పైన పేర్కొన్న సరిహద్దులలో 150 చదరపు గజాలు లేదా 126 చదరపు మీటర్ల స్థలం, కామన్ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఇల్లు యావత్తు. | | |
| 84 | 1. శ్రీమతి పెద్దింటి కళావతి, ..రుణగ్రహీత, 2. శ్రీ పెద్దింటి మోహనరావు ..సహ-రుణగ్రహీత నివాసం: 6 224 1, సింహాచలం, మారుతీ కళ్యాణి మండపం ఎదురుగా, ఆకులవీధి, ఆంధ్రప్రదేశ్- 530040. LAN - AP/VKP/GPTM/A000000077 | 03-06-2025 | 18-06-2025 & 18-06-2025 నాటికి రూ.15,02,932/- |
| | ఆస్తి షెడ్యూల్ - విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, పెందుర్తి మండలం, వుడా ఆమోదిత లేఅవుట్ ఎల్.పి. నెం.లు 5/2005 మరియు 11/97 యొక్క భూమి పార్సిల్ నెం. 59, 75 గల వలిమెరక గ్రామ పంచాయతీ పరిధిలోని జుట్టాద గ్రామంలోని సర్వే నుం. 75/5 మరియు 80/13 ద్వారా కవర్ చేయబడి ఉంది ప్లాట్ నెం. 25 భాగము, రెండవ అంతస్తులోని 840 చ.అ.లు, మొదటి అంతస్తులోని 840 చ.అ.లు మరియు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 840 చ.అ.ల విస్తీర్ణము గల కట్టుబడి ప్రదేశము కలిగిన మరియు ఆర్‌సిసి ఇల్లు కలిగిన నిర్మాణము క్రింద 311.11 చ.గ.ల ఉత్తరం వైపున 155.55 చ.గ.లు లేదా 130.06 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ స్థలము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 60 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: తనకాల వినోద్ యొక్క ప్లాట్ నెం. 25 భాగం భూమి, పశ్చిమం: ఎల్.పి. నెం. 11/97లో ప్లాట్ నెం. 205 మరియు 206, ఉత్తరం: ఎల్.పి. నెం. 5/2005లో ప్లాట్ నెం. 26. | | |
| 85 | 1. శ్రీ పక్కి పవన్ కళ్యాణ్, ..రుణగ్రహీత, 2. శ్రీమతి పక్కి రమణమ్మ ..సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: డి.నెం. 21-41-184, బిట్-4, పూల్‌బాగ్ కాలనీ, రెవెన్యూ వార్డ్ నం-30, విజయనగరం, ఆం.ప్ర.- 535002. LAN - AP/VKP/VJNR/A000000196 | 03-06-2025 | 20/06/2025 & 18/06/25 నాటికి రూ.7,52,099/- |
| | ఆస్తి షెడ్యూల్ - విజయనగరం జిల్లా, ఎస్ఆర్ఓ విజయనగరం పరిధి, విజయనగరం టౌన్, మహారాజుపేట నార్త్ వార్డ్, ఎం.సి. వార్డ్ నెం. 21, బ్లాక్ నెం. 41, ఇడబ్ల్యుఎస్ కాలనీ, టి.ఎస్. నెం. 542 ద్వారా కవర్ చేయబడి ఉంది మరియు ఆర్‌సిసి స్లాబ్డ్ ఇల్లు డోర్ నెం. 21-41-184, అసెస్‌మెంట్ నెం. 10933072149 కొలతలు 45.95 చదరపు గజాలు మరియు 413.60 చదరపు అడుగుల ప్లింత్ కలిగిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కేసంగుర్తు శంకర్ యొక్క బిల్ట్ హౌస్, దక్షిణం: సి.సి. రోడ్డు, పడమర: పందిరి రమణకు చెందిన స్లాబ్డ్ హౌస్, ఉత్తరం: బొజ్జ సూర్య ప్రకాష్ స్లాబ్డ్ హౌస్. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 04.07.2025, ప్రదేశం: తెలంగాణ

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


## బంగారుపాళ్యం వద్ద జగన్ రాకతో ఉద్రిక్తత

- అనుమతికి మించి వచ్చిన వైకాపా శ్రేణులు రాక
- పోలీసు ఆంక్షలు ఉల్లంఘన.. స్వల్పంగా లాఠీఛార్జ్




**చిత్తూరు, జూలై 9(నినాదం న్యూస్):** వైకాపా అధినేత వైఎస్ జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పర్యటనను వైకాపా నేతలు ఎప్పటిలా బలప్రదర్శనకు వేదికగా మార్చారు. బుధవారం ఉదయం బెంగళూరు నుంచి అరగొండ ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు జగన్ చేరుకున్నారు. అక్కడ 30 మందికి అనుమతి ఉండగా వందలాది మంది దూసుకురావడంతో తోపులాట జరిగింది. రోడ్ షో, ర్యాలీకి అనుమతి లేనప్పటికీ.. హెలిప్యాడ్ నుంచి మార్కెట్ యార్డు వరకు పెద్ద సంఖ్యలో వాహనాలతో రోడ్ షో నిర్వహించారు. ఆంక్షలు ఉల్లంఘించి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. దీంతో పోలీసులు స్వల్ప లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో కాన్వాయ్ నుంచి వైకాపా నేత విజయానంద రెడ్డి జారిపడ్డారు. అనుమతులు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చిత్తూరు ఎస్పీ మణికంఠ హెచ్చరించినా వైకాపా శ్రేణులు ఖాతరు చేయలేదు. పోలీసుల ఆదేశాలను ధిక్కరించి ఇష్టారాజ్యంగా రోడ్ షో నిర్వహించారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో జగన్‌తో మాట్లాడేందుకు 500 మందికి పోలీసులు అనుమతిచ్చారు. కానీ, జగన్ రాకముందే వైకాపా కార్యకర్తలు భారీగా మార్కెట్ యార్డులోకి చొచ్చుకెళ్లారు. దీంతో బంగారు పాళ్యంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైకాపా నేతలు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రజలను తరలించారు. సత్యసాయి, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో జగన్ పర్యటనల్లో జరిగిన సంఘటనల నేపథ్యంలో జగన్ పర్యటన మరోసారి చర్చనీయాంశంగా మారింది. రైతులకు పరామర్శ కాదు.. దండయాత్రలా ఉందని పలువురు తెదేపా నేతలు విమర్శిస్తున్నారు. మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సీఎం జగన్ కోరారు. మా ప్రభుత్వ హయాంలో కిలో మామిడి రూ.29కి కొన్నాం. రైతులకు కనీసం రూ.12 కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారా? కర్ణాటకలో రూ.16కు కొనుగోలు చేస్తున్నారు. మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. రైతులకు పెట్టుబడి సాయం అందలేదు. వారి తరఫున వైకాపా పోరాటం చేస్తుందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా కుట్రలు

వివిధ సంస్థలకు మెయిల్లు పంపడంపై సిఎం సీరియస్

విచారణ జరిపిస్తామని కేబినేట్ భేటీలో వెల్లడి



**అమరావతి, జూలై 9(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బ తీసేలా వివిధ సంస్థలకు ఈ మెయిల్స్ పెట్టడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. పెట్టుబడులు అడ్డుకునేలా వైసీపీ చేస్తున్న కుట్రలపై విచారణ చేయిస్తామని సీఎం ప్రకటించారు. బుధవారం నాడు అమరావతిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేలా, పెట్టుబడులు అడ్డుకునేలా ఆయా సంస్థల మెయిల్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లలో పెట్టుబడులు పెట్టొద్దంటూ ఏకంగా 200 దేశ, విదేశీ కంపెనీలకు తప్పుడు ఈ మెయిల్లు పెట్టారని ఆర్థిక మంత్రి పయ్యావుల సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ తమ పార్టీ సానుభూతిపరులతో ఈ మెయిల్లు పెట్టించిందని సీఎంకు ఆధారాలు చూపించారు పయ్యావుల. ఇలా చేస్తే.. ఏ తప్పులూ ప్రత్యర్థుల మీదకు నెట్టేయడమనే కుట్రలను మొదటి నుంచి వైసీపీ అమలు చేస్తూనే ఉందన్నారు సీఎం. నిధులు రాకుండా తెర వెనక అడ్డుకోవడం.. ఆపై బాదులు అమలు చేయడం లేదని ప్రజల్లో దుష్ప్రచారం చేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి విషయాలను ప్రజలకు బలంగా తీసుకెళ్లాలని మంత్రులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా 200 కంపెనీలకు ఈ మెయిల్లు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పలువురు మంత్రులు కోరారు. దీనికి స్పందించిన సీఎం.. ఏపీ బ్రాండ్ దెబ్బ తీసేలా ఈ మెయిల్లు పెట్టిన అంశంపై విచారణకు ఆదేశిస్తామన్నారు. మామిడి రైతుల విషయంలోనూ వైసీపీ ఇదే విధంగా తప్పుడు అంశాలను దుష్ప్రచారం చేస్తోందన్నా సీఎం. అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని ఈ సందర్భంగా పలువురు మంత్రులు గుర్తు చేశారు.

## జగన్ రాజకీయ ర్యాలీలతో మోసం

విధ్వంసకర రాజకీయాలకు పెట్టింది పేరు

మామిడిరైతులపై మొసలి కన్నీరు

ప్రభుత్వం అండగా నిలిచిన తరవాత డ్రామాలు

మండిపడ్డ మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, జూలై 9(నినాదం న్యూస్):** రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్‌కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మామిడి రైతుల సమస్యలపై రాజకీయం చేయడం జగన్‌కే చెల్లిందన్నారు. కర్నాటకలో 16 కి కిలో కొంటున్నారని అనడం పచ్చి అబద్ధమని అన్నారు. బంగారుపాళ్యంలో హెలిప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎంగా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో మామిడి రైతులు ఇబ్బందులు పడ్డారు. 2.5లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఈసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడి కొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్య జిల్లాలో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80శాతం కొనుగోలు జరిగింది.. ఇంకా కొంటున్నాం అన్నారు. కావాలనే జగన్ మామిడి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులను ఆదుకున్నాక ఇప్పుడు పర్యటనలు చేయడం సరికాదు. ఐదేళ్ల పాటు ఎవరినీ పరామర్శించకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. రైతుల సమస్య పరిష్కరించాలన్న ఆలోచనే జగన్‌కు లేదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నారు. రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చూడటమే జగన్ ఉద్దేశంగా కనబడుతోంది. ముందుకెళ్లిన కారు వెనక్కి రావడం.. పక్కకు రావడం అంతా చిత్తూరు జిల్లా రైతు ప్రకాశ్‌రెడ్డి తోటలోని మామిడిని ముందే అమ్మేశారు. జగన్ కారు వచ్చాక ట్రాక్టర్ల నుంచి మామిడిని కింద పోశారు. ముందుగా వేసుకున్న ప్రకారమే రోడ్లపై మామిడిని పోశారు. మామిడిని ముందే తోటలోకి చేరవేసి జగన్ వచ్చినప్పుడు ఇలా చేశారు. క్రిమినల్ మైండ్‌తోనే ఇలాంటి పనులు చేస్తున్నారని అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిచ్చి ఆకులు అనుకునేరు..

## ఆ వ్యాధులకు తిరుగులేని దివ్యౌషధం



వంటగదిలో అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలు, మసాలా దినుసులు ఉంటాయి.. కానీ వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర.. నాన్ వెజ్ అయినా.. పప్పు అయినా, కూర అయినా, రైతా అయినా, చట్నీ అయినా.. కొత్తిమీర ఆకులు ప్రతి ఆహారం రుచి.. వాసనను పెంచి అద్భుతంగా మారు స్తాయి.. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా, మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది సాధారణంగా కనిపించే ఒక విషయం కావొచ్చు.. కానీ దానిలో దాగి ఉన్న పోషకాలు మన ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా కూడా పరిగణి స్తారు. కొత్తి మీరను అనేక సాంప్రదాయ వైద్య వ్యవస్థలలో ఉపయోగిస్తారు. ఆధునిక కాలంలో కూడా దాని ప్రాముఖ్యత తగ్గలేదు. US FDA - యూరప్‌లోని ఆహార భద్రతా సంస్థలు కొత్తిమీరను సురక్షితమైన, ఉపయోగకరమైన ఆహార పదార్థంగా అంగీకరించాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు.. పలు సమస్యలను నివారించేందుకు సహాయపడతాయని పేర్కొన్నారు.

**కొత్తిమీర ఆకుల ప్రయోజనాలు..**

యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు కనిపిస్తాయి. వాటిలో కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైన విటమిన్లు %ూ, జ, ఖ% ఉంటాయి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము %-% మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో కనిపిస్తాయి. ఈ మూలకాలు శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, వ్యాధుల నుండి రక్షించడంలో కూడా సహాయపడతాయి.

బలమైన జీర్ణ వ్యవస్థ.. కొత్తిమీర తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.. ప్రేగులను శుభ్రపరుస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది**

కొత్తిమీరలోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, ఫ్లూ వంటి కాలానుగుణ వ్యాధులు సులభంగా రావు.





**కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం..**

ఇది శరీరాన్ని విషరహితం చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం %-% మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. శరీరం తేలికగా, శుభ్రంగా అనిపిస్తుంది. ఇందులో ఉండే కాల్షియం, మెగ్నీషియం ఎముకలను బలోపేతం చేయడానికి ప్రయోజనకరంగా ఉంటాయి. కొత్తిమీరను క్రమం తప్పకుండా తినడం వల్ల బలహీనత లేదా కీళ్ల నొప్పులు వంటి ఎముక సమస్యలు తగ్గుతాయి.

కొత్తిమీర ఆకులలో రక్తంలో చక్కెరను సమతుల్యంగా ఉంచే కొన్ని అంశాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది. ఇది డయాబెటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**రక్తపోటు నివారణ..**



కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు %-% విటమిన్ ఎ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి.. ముఖంపై మొటిమలు, మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు రాలడాన్ని కూడా నివారిస్తాయి.

**దుర్వాసన దూరం..**



కొత్తిమీరలో ఉండే ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ అభివృద్ధికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది మంచి పోషకాహారంగా ఉంటుంది. కొత్తిమీర ఆకులు రిఫ్రెషింగ్ సువాసనను కలిగి ఉంటాయి. వాటిని నమలడం వల్ల నోటి దుర్వాసన తొలగిపోతుంది.

# ట్యూనా చేపలు తింటే . !

సాధారణంగానే చేపలు ఆరోగ్యానికి చాలా మంచిదని మనందరికీ తెలిసిందే. అందులో టూనా చేపలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైనవని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



ట్యూనా చేపలు వేడి రక్తాన్ని కలిగి ఉంటాయి. అవి తమ శరీర ఉష్ణోగ్రతను పరిసరాలకు అనుగుణంగా నియంత్రించగలవు. భూమిపై ఎల్లోఫిన్, అల్బాకోర్, బ్లూఫిన్, బిజీఐ, ఇలా మొత్తం 15 రకాల ట్యూనా చేపలు ఉన్నాయి. ట్యూనా చేపలు ఎక్కువగా మధ్యధరా, అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలలో ఉంటాయి. ఇక్కడ 40 కంటే ఎక్కువ జాతుల టూనా చేపలు కనిపిస్తాయి. అట్లాంటిక్ బ్లూఫిన్ పది అడుగుల పొడవు, 2,000 పౌండ్ల బరువు ఉంటుంది. ఇది గంటకు 43 మైళ్ల వేగంతో ఈదుతుంది.

ట్యూనా చేపలు ఆరోగ్యానికి చాలా మేలు కలిగిస్తాయి. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్ %డీ%12తో పాటు ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. టూనా చేపలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇది మెదడు, కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. టూనా చేప ప్రోటీన్ అవసరాలను తీరుస్తుంది. బరువును నియంత్రణలో ఉండాలని కోరుకుంటున్న వారు టూనా చేపలు తరచూ తినాలని నిపుణులు చెబుతున్నారు. సోడియం స్థాయిలను తగ్గించడానికి ప్రతిరోజూ టూనా చేప ముక్కను తినమంటున్నారు.

టూనా చేప తినటం వల్ల ఎక్కువసేపు పొట్ట నిండిని ఫీలింగ్ ఇస్తుంది. టూనా చేపలు మితంగా తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. కానీ అధికంగా తింటే మాత్రం చెడు ప్రభావాలు తప్పవు అంటున్నారు నిపుణులు. టూనా చేపలను ఎక్కువగా తినడం వల్ల శరీరంలో విష పదర్థాలు పెరుగుతాయి. కాబట్టి టూనాను మితంగానే తినాలి. కానీ టూనా చేపలను అధికంగా పట్టడం వల్ల అవి ఇప్పుడు దాదాపు అంతరించిపోయాయి, కాబట్టి అవి అంతరించిపోకుండా కాపాడటానికి ప్రతి సంవత్సరం మే 2 న 'ప్రపంచ టూనా దినోత్సవం' జరుపుకుంటారు.

# పిల్లలకూ బ్యాంకు ఖాతాలు..

# ఆ నిబంధనలు పాటించడం మస్ట్




**దేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లల పేరు మీద బ్యాంకు ఖాతాలు తీసుకోవచ్చు. దీనిలో రెండు రకాల కేటగిరీలు ఉన్నాయి. మొదటగా పదేళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలైతే బ్యాంకు ఖాతాను తల్లిదండ్రులు, చట్టపరమైన సంరక్షకుడి పేరుమీద నిర్వహించాలి.**

రెండో కేటగిరీలో పదేళ్లు దాటి 18 ఏళ్ల లోపు వారైతే కొన్ని నిబంధనలకు లోబడి, తల్లిదండ్రుల పర్యవేక్షణలో స్వతంత్రంగా ఖాతాను నిర్వహించవచ్చు. అంటే ఏటీఎం వినియోగం, పరిమిత ఆన్ లైన్ బ్యాంకింగ్ లావాదేవీలు చేసుకోవచ్చు. ఇలా రెండు రకాల ఖాతాలు మైనర్లకు అందుబాటులో ఉన్నాయి.

మైనర్ల పేరు మీద బ్యాంకు ఖాతా ప్రారంభించడానికి వారి బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, పాస్ పోర్టు సైజు ఫోటో అవసరం. వాటితో పాటు తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్,



పాన్ కార్డు జిరాక్స్ లు, పాస్ పోర్టు సైజు ఫోటోలు అందజేయాలి. ముందుగా మీ సమీపంలో మీకు నచ్చిన బ్యాంకుకు వెళ్లండి. మైనర్ ఖాతా ప్రారంభం కోసం దరఖాస్తును పూర్తి చేయండి. అవసరమైన పత్రాలు, ఫోటోలు అందజేయండి. ఏటీఎం కార్డు, నెట్ బ్యాంకింగ్ తదితర ఫీచర్లు ఎంపిక చేసుకోండి. దరఖాస్తు ఫారంపై సంతకాలు చేయండి. అనంతరం రెండు నుంచి ఐదు రోజుల్లో బ్యాంకు ఖాతా యాక్టివేట్ అవుతుంది.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలనుకునేవారు బ్యాంకు అధికారిక వెబ్ సైట్ ను సందర్శించండి. ఓపెన్ మైనర్ అక్కౌంట్ అనే ఆప్షన్ ను ఎంపిక చేసుకోండి. అక్కడ కనిపించిన దరఖాస్తును సక్రమంగా పూర్తి చేసి, అవసరమైన పత్రాలను అప్ లోడ్ చేయాలి. అయితే కేవైసీ ధ్రువీకరణ కోసం బ్యాంకు శాఖకు వెళ్లే అవసరం ఉంటుంది.

పిల్లల పేరు మీద బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం వల్ల అనేక ఉపయోగాలు కలుగుతాయి. వారికి చిన్నతనం నుంచే పొదుపు అలవాటు అవుతుంది. డబ్బు నిర్వహణపై అవగాహన కలుగుతుంది. బ్యాంకు విధానాలు, లావాదేవీలు, డిజిటల్ సిస్టమ్ ను అర్థం చేసుకోగలుగుతారు. పొదుపు చేసిన చిన్న మొత్తాలు క్రమంగా పెరుగుతూ ఉంటాయి. వాటిపై వడ్డీ సంపాదించే అవకాశం కలుగుతుంది.

పదేళ్లు దాటిన పిల్లలకు ఏటీఎం, నెట్ బ్యాంకింగ్ సౌకర్యం కల్పించినా వాటి నిర్వహణకు బ్యాంకు నిబంధనలు ఉంటాయి. ముఖ్యంగా ఏటీఎం ద్వారా రోజుకు రూ.2500 నుంచి 5 వేలు మాత్రమే విత్ డ్రా చేసుకోవాలి. ఇంటర్నెట్ బ్యాంకింగ్ లో ఎక్కువగా చూడటానికి మాత్రమే అవకాశం ఉంటుంది. లావాదేవీలకు అనుమతి చాలా పరిమితంగా ఇచ్చారు. చెక్కు పుస్తకాలు అస్సలు ఇవ్వరు. కొన్ని లావాదేవీలకు సంరక్షకుడి అనుమతి అవసరం. తల్లిదండ్రుల ఆమోదంతోనే డెబిట్ కార్డులు జారీ చేస్తారు.

మైనర్లకు ఖాతాకు తెరిచిన తర్వాత వారికి 18 ఏళ్లుగా రాగానే వయోజనులుగా పరిగణించబడతారు. వారి బ్యాంకు ఖాతా.. సాధారణ పొదుపు ఖాతాగా మారుతుంది. ఆ సమయంలో అవసరమైన కేవైసీ పత్రాలను బ్యాంకుకు సమర్పించాలి. ఆ ఖాతాపై సంరక్షకుడి అధికారం ముగుస్తుంది. కొన్ని బ్యాంకులు కొత్త ఖాతా నంబర్లను జారీ చేస్తాయి. మైనర్ ఖాతా ముగిసే సమయానికి కంటే ముందుగానే బ్యాంకులు మనకు సమాచారం అందజేస్తాయి.

## మగువలకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం ధర..



హైదరాబాద్‌లో ఎంతంటే.. బంగారం ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులకు లోపుతుంటుంది. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతూ ఉంటుంది. బంగారం ధరలు ఎప్పుడు తగ్గుతాయో.. ఎప్పుడు పెరుగుతాయో తెలియని పరిస్థితి ఉంటుంది.

అయితే ఇటీవల తులం బంగారం ధర లక్ష రూపాయలకుపైగా వెళ్లగా, తర్వాత క్రమంగా దిగి వచ్చాయి. గత రెండు రోజుల నుంచి పెరుగుతున్న బంగారం ధరలు.. ఇప్పుడు భారీగా దిగి వచ్చింది. జూలై 9వ తేదీన మధ్యాహ్నం సమయానికి తులం బంగారంపై ఏకంగా 660 రూపాయలు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 98,180 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల తులం ధర 90,000 వేల వద్ద కొనసాగుతోంది. ఇక వెండి ధర విషయానికొస్తే ప్రస్తుతం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి ధర %=ం% 1,10,000 వద్ద కొనసాగుతోంది.

హాల్‌మార్క్ అనేది నిజమైన బంగారం గుర్తింపు:

హాల్‌మార్క్ చూసిన తర్వాతే ఆభరణాలను కొనండి. ఎందుకంటే ఇది బంగారానికి ప్రభుత్వ హామీ. భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ను నిర్ణయిస్తుంది. ప్రతి క్యారెట్‌కు హాల్‌మార్క్ గుర్తులు భిన్నంగా ఉంటాయి. బంగారం కొనడానికి ముందు దీన్ని గుర్తుంచుకోండి. మీరు ఇలా చేయకపోతే మీ బంగారం కల్తీ కావచ్చు. అందుకేఎల్లప్పుడూ దానిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే కొనండి.
ఎక్కువగా 24 క్యారెట్ల బంగారం కాకుండా 22 క్యారెట్ల బంగారాన్ని ఆభరణాల తయారీకి ఉపయోగిస్తారు. అయితే కొంతమంది 18 క్యారెట్ల బంగారంతో తయారు చేసిన ఆభరణాలను పొందుతారు. మీ ఆభరణాలపై గుర్తించబడిన హాల్‌మార్క్ ద్వారా మీరు బంగారం స్వచ్ఛతను తెలుసుకోవచ్చు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్లపై 958, 22 క్యారెట్లపై 916, 21 క్యారెట్లపై 875, 18 క్యారెట్లపై 750 అని ఉంటుంది.

## వరల్డ్ బిలియనీర్లలో టాప్‌లో ఎలాన్ మస్క్, ముకేశ్ అంబానీది ఎన్నో స్థానమో తెలుసా?



**ఆర్థిక అసమానతల సంగతేమోగానీ ప్రపంచంలో కుబేరుల సంఖ్య మాత్రం ఏటా పెరుగుతూనే ఉంది. ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల సంఖ్య ఈ ఏడాది 3వేల28కి పెరిగింది. ప్రపంచ కుబేరుల మొత్తం సంపద విలువెంతో తెలుసా..**

16.1 లక్షల కోట్ల డాలర్లు. 2025 జులైకి సంబంధించి ఫోర్బ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌ది బిలియనీర్స్‌లో టాప్ ర్యాంక్. జూన్‌తో పోలిస్తే సంపద విలువ 16 బిలియన్ డాలర్లు తగ్గినా ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలాన్ మస్కే టాప్‌లో ఉన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో సెకండ్ ప్లేస్‌లో ఉన్నారు ఒరాకిల్ కో ఫౌండర్ లారీ ఎలిసన్. ఆయన నాలుగో స్థానం నుంచి రెండో స్థానానికి ఎగబాకారు. ఒరాకిల్ షేరు 32శాతం రాణించడంతో ఆయన ర్యాంక్ పెరిగింది. ఇక ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ 247.9 బిలియన్ డాలర్ల సంపదతో 3వ స్థానంలో ఉన్నారు. 236.8 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ఫోర్త్ ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఎల్‌వీఎంహెచ్ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్ట్ 147.7 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ బిలియనీర్లలో 5వ స్థానంలో ఉన్నారు. గూగుల్ వ్యవస్థాపకుడు లారీ పేజ్ 146.2 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 6వస్థానంలో నిలిచారు. ఇక బెర్క్ షైర్‌హాత్‌వేతో వారెన్ బఫెట్ 7వస్థానంలో ఉన్నారు. ఆయన సంపద 143.1 బిలియన్ డాలర్లకు చేరింది. 141.3 బిలియన్ డాలర్ల సంపదతో మైక్రోసాఫ్ట్ స్టీవ్ బామర్‌కి ప్రపంచ టాప్ టెన్ బిలియనీర్లలో 8వస్థానం దక్కింది. గూగుల్ కో ఫౌండర్ సెర్గీ బ్రిన్ 139.7 బిలియన్ డాలర్ల సంపదతో 9వస్థానంలో నిలిచారు. ఎన్‌విడియా అధినేత జెన్సెన్ హువాంగ్ 137.9 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 10వస్థానం దక్కింది. ప్రపంచ కుబేరుల సంపద జూన్‌తో పోలిస్తే 100 బిలియన్ డాలర్లు పెరిగి 2 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. వీరిలో తొమ్మిది మంది అమెరికన్లే. సంపద విలువ 7 రోజుల్లోనే దాదాపు 30% తగ్గటంతో టాప్ టెన్ బిలియనీర్ల జాబితాలో మైక్రోసాఫ్ట్ కోఫౌండర్ బిల్‌గేట్స్‌కి చోటు దక్కలేదు. ఇక దాదాపు 116 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచ కుబేరుల్లో 15వ స్థానంలో ఉన్నారు రిలయన్స్ ముకేశ్ అంబానీ. 100 బిలియన్ డాలర్ల క్లబ్‌లో ఉన్న ఏకైక ఆసియా వ్యాపార దిగ్గజం ముకేశ్ అంబానీనే.

## కేవలం లక్ష పెట్టుబడితో రూ.1.5 కోట్ల రాబడి

స్టాక్ మార్కెట్లో హెచ్చుతగ్గులు సర్వసాధారణం. కానీ దీర్ఘకాలంలో భారీ లాభాలను ఇచ్చే కొన్ని స్టాక్‌లు ఉన్నాయి. అలాంటి వాటిలో ఒకటి మద్యం తయారు చేసే అసోసియేటెడ్ ఆల్కహాల్స్ అండ్ బెవరేజెస్ లిమిటెడ్.ఈ కంపెనీ స్టాక్ గత కొన్ని సంవత్సరాలుగా పెట్టుబడి దారులకు మల్టీబ్యాగర్ రాబడిని ఇచ్చింది. ఈ స్టాక్‌లో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన ఎవరైనా నేడు లక్షాధికారి అయ్యారు.ఈ కంపెనీ షేరు ధర ప్రస్తుతం 1100 పైన నడుస్తోంది. కానీ ఒకప్పుడు ఈ షేరు రూ.10 కంటే తక్కువ ధరకే లభించేదని మీకు తెలుసా ? ఇప్పుడు ఈ షేరులో సకాలంలో పెట్టుబడి పెట్టి ఓంకగా ఉన్న వారికి కోట్ల విలువైన ఆస్తిగా మారింది. బుధవారం స్టాక్ మార్కెట్ స్వల్పంగా క్షీణించింది. అసోసియేటెడ్ ఆల్కహాల్స్ షేర్లు దాదాపు రూ.1,175.90 వద్ద ట్రేడవుతున్నాయి. గత ఒక సంవత్సరంలో ఈ స్టాక్ దాదాపు 74% రాబడిని ఇచ్చింది. ఒక సంవత్సరం క్రితం దీని ధర రూ,678 కాగా, ఇప్పుడు అది రూ.1180కి చేరుకుంది. ఈ కాలంలో ఈ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి 1496కి కూడా చేరుకుంది.రెండు సంవత్సరాల గురించి మాట్లాడుకుంటే ఈ కాలంలో అది దాదాపు 180% రాబడిని ఇచ్చింది. అంటే, ఒక పెట్టుబడిదారుడు రెండు సంవత్సరాల క్రితం దానిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ.2.80 లక్షలు ఉండేది. మరోవైపు ఐదు సంవత్సరాలలో ఇది 368% వృద్ధిని నమోదు చేసింది. ఐదు సంవత్సరాల క్రితం రూ.1 లక్ష పెట్టుబడి ఇప్పుడు రూ. 4.68 లక్షలకు పెరిగింది .

లక్ష ఉన్నవారు నేడు లక్షాధికారులు:
ఈ స్టాక్ 11సంవత్సరాల పనితీరును పరిశీలిస్తే.. ఫిబ్రవరి 2014లో ఈ కంపెనీ వాటా కేవలం రూ.9 మాత్రమే. నేడు అదే వాటా రూ.1180కి చేరుకుంది. అంటే ఇది 13,000%కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. అంటే 11 సంవత్సరాల క్రితం ఎవరైనా ఈ స్టాక్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే నేడు దాని విలువ రూ. 1.30 కోట్ల కంటే ఎక్కువగా ఉండేది.కేవలం లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా లక్షాధికారి కావడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ మరొకటి లేదు.

# మీకు తెలియకుండానే...

## మీపై ఒత్తిడి పెంచే 5 ఆహారాల గురించి తెలుసా?

**ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఉంటుంది. ఇది ఇప్పుడు ప్రజల జీవితంలో ఒక భాగంగా మారింది. ఒత్తిడి అనేది ఆరోగ్యానికి చాలా హానికరం. కొన్ని పరిస్థితులు ఒత్తిడిని కలిగిస్తాయి. అయితే మీ జీవితాన్ని ఒత్తిడికి గురిచేసే కొన్ని ఆహారాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? ఈ ఆహారాలు మీ శరీరంలో కార్టిసాల్ స్థాయిని పెంచుతాయి. దీనిని ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఈ హార్మోన్ మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. మీరు ఈ ఆహారాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీకు తెలియకుండానే ఒత్తిడిని పెంచే 5 ఆహారాల గురించి తెలుసుకుందాం.**



**కెఫిన్:**

మీరు ఉదయాన్నే కాఫీ తాగితే అది కార్టిసాల్ హార్మోన్‌ను పెంచుతుందని మీరు తెలుసుకోవాలి. మీరు ఎక్కువగా కాఫీ తాగినప్పుడు లేదా ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నప్పుడు మీ కార్టిసాల్ స్థాయిని చాలా పెంచుతుంది. మీరు ఇప్పటికే ఒత్తిడిలో ఉంటే లేదా చాలా అలసిపోయినట్లు అనిపిస్తే కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ లేదా బ్లాక్ టీ తక్కువగా తాగడం మంచిది.

**వేయించిన ఆహారాలు:**

ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్ వంటి వేయించిన ఆహారాలలో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల మంట, రక్తంలో చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇది కార్టిసాల్‌ను పెంచుతుంది.

**ఆల్కహాల్:**

ఒక గ్లాసు వైన్ తాగడం విశ్రాంతినిస్తుంది. కానీ ఆల్కహాల్ మీ కార్టిసాల్‌ను పెంచుతుంది. ముఖ్యంగా మీరు తరచుగా తాగితే. అలాగే ఇది రక్తంలో షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే రాత్రి పూట వైన్ తాగినట్లయితే మీ నిద్రకు అంతరాయం కలిగిస్తుందని గుర్తించుకోండి.

**అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్:**

ప్యాక్ చేసిన స్నాక్స్, తీపి తృణధాన్యాలు, ఫాస్ట్ ఫుడ్ లలో అదనపు చక్కెర, కొవ్వులు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కడుపు సంబంధిత సమస్యలు, వాపునకు కారణమవుతాయి. ఇది కార్టిసాల్ ను పెంచుతుంది.

**చక్కెర జోడించబడింది:**

తీపి ఆహారం తినడం మొదట్లో బాగా అనిపించినా తర్వాత ఇబ్బంది పడవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలలో వేగంగా పెంచుతుంది. దీనివల్ల మీ శరీరం మరింత కార్టిసాల్‌ను విడుదల చేస్తుంది.

## కమ్మటి గుమ్మడి

ఔషధాల గని బూడిదగుమ్మడి. అందుకే ఉదయాన్నే గుమ్మడిరసం తాగమంటున్నారు ఆహారనిపుణులు. దీంతో రైతా, సాంబార్, సబ్జీ, సలాడ్, అవియల్, కఢీ, పెటా, స్మూథీ, జ్యూస్, ఖీర్.. ఇలా ఎన్నెన్నో చేయొచ్చు. మీ కోసం కొన్ని కమ్మటి రెసిపీలు




**కావలసినవి:**

బూడిదగుమ్మడి - 350 గ్రాములు, పంచదార - 250 గ్రా, నెయ్యి - మూడు టేబుల్ స్పూన్లు, జీడిపప్పు - 20, కిస్‌మిస్ - గుప్పెడు, కుంకుమపువ్వు - కొద్దిగా, యాలకుల పొడి - పావు చెంచా, ఫుడ్ కలర్ - రెండు చుక్కలు

**తయారీ:**

బూడిదగుమ్మడికాయ చెక్కు, గింజలు తీసేసి తురమాలి. కడాయిలో చెంచా నెయ్యిలో కిస్‌మిస్, జీడిపప్పులను వేయించి తీయాలి. అందులోనే బూడిదగుమ్మడి తురుము వేసి కలియతిప్పి మూతపెట్టాలి. మధ్యమధ్యలో కలియబెడుతూ సన్నసెగ మీద ఉడకనివ్వాలి. సాధారణంగా కాయలో ఉండే నీరే సరిపోతుంది. అడుగంటుతున్నట్లు అనిపిస్తే కొన్ని నీళ్లు పోయొచ్చు. సుమారు పావుగంట తర్వాత.. అంటే పచ్చి వాసన పోయి, తురుము ఉడికాక పంచదార, కుంకుమపువ్వు, ఫుడ్ కలర్, యాలకుల పొడి, మిగిలిన నెయ్యి జోడించాలి. మిశ్రమం చిక్కబడే వరకూ కలియబెడుతూనే ఉండాలి. దగ్గరగా అయ్యాక కిస్‌మిస్, జీడిపప్పు జతచేసి దించేయాలి.

# మోదీ స్ఫూర్తితోనే సైకిళ్ల పంపిణీ

**విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్**

**నేను మీలాగే పేదరికం నుండి వచ్చిన వాడినే**

**నా గెలుపుకు ప్రధాన కారణం చిన్నారులే**

**సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్ : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**బండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం**







**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు, టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మ నాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పని చేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారో మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో 2014 15 బడ్జెట్ లో విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే. ఈ ఒక్క ఏడాదే 2025 26, 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధం చేసుకోవచ్చు. ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్ మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో మోదీ కిట్స్'ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా. మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఓట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా,నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్ధిస్తున్నా... టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. మాతృభాషలో చదువుకున్నా ఇబ్బంది లేదు. ఇంగ్లీష్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం.ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మన స్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది.



## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ కి సన్మానం

**దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**

**జమ్మికుంట: జులై 9 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అసలు రాజమౌళిని ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలానికి తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి దాసరి రాజమౌళి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను బహుమతిగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మిలీనియంప్లే స్కూల్
# విద్యార్థుల పొలం బాట

**విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక బాధ్యత అవసరం**

**న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి**



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్ విద్యార్థులు బుధవారం పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రిన్సిపాల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, న్యూ మిలీనియం ప్లే స్కూల్ ఆధ్వర్యంలో "ఒక రోజు కిసాన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని తెలిపారు. పొలం బాటలో భాగంగా విద్యార్థులు కేశవపట్నం మండలంలోని ఆముదాల పల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని పొలాలను పరిశీలించి, పంటలు ఎలా పండుతాయో ప్రత్యక్షంగా చూశారు. రైతుల కష్టాలు, గ్రామ జీవన శైలి, పండ్ల సాగు ప్రక్రియ, నీటి వనరులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం మా బాధ్యత అని విద్యార్థులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తే తాటిపై వారికి ఆసక్తి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో నివసిస్తున్న పెద్దలతో విద్యార్థులు మాట్లాడి, వారి అనుభవాలను, సంప్రదాయాలను నేర్చుకున్నారు. గ్రామ ప్రజల జీవనశైలి, సహకార వ్యవస్థ, వనరుల వినియోగం వంటి అంశాలను సమగ్రంగా అధ్యయనం చేశారు. విద్యార్థులకు ఇది ఒక విలువైన అనుభవంగా నిలిచింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రకృతి, వ్యవసాయం, గ్రామీణ జీవితం పట్ల అవగాహన పెరిగింది. రైతు పాత్రపై గౌరవం ఏర్పడింది. ఈ అనుభవం విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ ఉప్పుల వరుణ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్తులు సైతం విద్యార్థులను ఉత్సాహంగా ఆహ్వానించి, శ్రద్ధగా మౌలిక సమాచారం అందించారు.

**సీలేరు టు కరీంనగర్**

# గంజాయి అక్రమ రవాణా

**ముఠాను అరెస్టు చేసిన పోలీసులు**

**రూ. 3 లక్షల 75 వేల గంజాయి స్వాధీనం**

**నలుగురు నిందితుల అరెస్ట్ రిమాండ్**

**మీడియా సమావేశంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి**



**జమ్మికుంట, జులై 9 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి నుండి గంజాయి కొనుగోలు చేసి కరీంనగర్ పట్టణంలో విక్రయించడానికి వెళ్తు న్న క్రమంలో జమ్మికుంట పట్టణంలోని ఎఫ్సిఐ గోదా ముల వద్ద వారిని కరీంనగర్ టాస్కోఫోర్స్ పోలీసులు జమ్మికుంట పోలీసుల సహకారంతో పట్టుకున్నట్లు హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి మీడియా సమావేశంలో తెలిపారు. బుధ వారం జమ్మికుంట పోలీస్ స్టేషన్లో సి ఐ రామకృష్ణ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ మాట్లా డుతూ, నలుగురు యువకులు ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఒక దురాశ తో గంజాయిని కొని విక్రయిస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశతో ఈ వ్యాపారానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా బుధవారం జమ్మికుంట ఎఫ్సిఐ గోదాముల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని పోలీసులు పట్టుకొని విచారించగా గంజాయి తో దొరికారని ఆమె తెలిపారు. వారి వద్ద నుండి 15 కిలోల గంజాయి దొరికిందని దాని విలువ సుమారు రూ 3 లక్షల 75000 వేల రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారు. గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న వారిలో కమలాపురం మండల్ భీమ్ పల్లి గ్రామానికి చెందిన ఎండి ఆఫ్రిద్ (23), కరీంనగర్ పట్టణానికి చెందిన పాశం తరుణ్ (24), జనగాం శశి ప్రీతం (23) బండి పూర్ణచంద్ర కుమార్ (23) లు ఉన్నారని వారు తెలిపారు. వీరి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు 4 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వారు పేర్కొన్నారు.

**యువత గంజాయికి బానిసలు కావొద్దు : హుజురాబాద్ ఏసిపి మాధవి..**

నేటి యువత గంజాయికి బానిస కావద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అధిక డబ్బులకు ఆశపడి జల్సాల కోసం నిషేధిత గంజాయి క్రయవిక్రయాలు చేయడం చట్టరీత్య నేరమని దొరికితే జైలుకు పోతారని ఆ తర్వాత భవిష్యత్తు ఉండదని ఆమె తెలిపారు. తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారో కనిపెట్టుకొని ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని ఆమె అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో కృషిచేసిన కరీంనగర్ ట్రాన్స్పోర్ట్ పోలీసులతో పాటు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ఎస్ఐ సతీష్ హెడ్ కానిస్టేబుల్ యాకోబు కానిస్టేబుల్ ఖదీర్ హుస్సేన్, రాజేందర్ లను ఏసీబీ అభినందించారు.

# ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని ఆపాలి

**కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా ర్యాలీ**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**




**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్):** నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ వనరులను పెద్ద మొత్తంలో గుత్త పెట్టుబడుదారుల చేతిలోకి. ముఖ్యంగా ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ గ్రూపుల చేతుల్లోకి వెళ్లేందుకు కృషి చేస్తుందని చెల్పూరి రాము, విమర్శించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా నిరసన వ్యక్తం చేసి చెల్పూరి రాము మాట్లాడాతు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక క్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఈ విధానాల వల్ల భారత దేశ స్వాలంబన ను బలహీన పరుస్తూ ప్రజలకు అత్యవసర సేవలను అందుబాటులో లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉధరవాద నమూనా వలన రికార్డ స్థాయిలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని దేశంలో ఉన్న సంపద కొద్దిమంది శతకోటీశ్వరుల చేతిలో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రయోజనం చేసే చట్టాలను తొలగించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా రంగంలో కార్పొరేట్ విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తూరి మల్లయ్య, గంధసిరి సంపత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జమకం వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రావు ఎల్లయ్య, రేణికుంట్ల సారయ్య, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ & రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన జిల్లా సహాయ కార్యదర్శి సదయ్య, అమాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, కనకయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణమూర్తి, సారయ్య, రాజు, తిరుపతి, వెంకన్న ఇరువురు కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఒక్క రోజు సమ్మె విజయవంతం

**ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిఘటించిన కార్మికులు**



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్) :** ఉద్యోగ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర ఉద్యోగ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జులై 9న తెలంగాణ వ్యాప్తంగా ఎన్ఎఫ్ బి ఈ యూనియన్ అనుబంధ సంఘాల ఉద్యోగులు చీఫ్ పిఎంజీ కార్యాలయం దాక్ సదన్ లో తలపెట్టిన ఒకరోజు సమ్మె లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ, ఏ పి కేంద్ర ఉద్యోగ సమాఖ్య ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అజీజ్ మాట్లాడుతూ 8వ వేతన సంఘాన్ని తక్షణమే వెర్పాటు చెయ్యాలని, పాత పెన్షన్ విధానాన్ని పునర్రుద్ధాంచాలి అని, ఎన్ ఎఫ్ పి ఈ సంఘానికి కోర్టు ఇచ్చిన తీర్పును అమలు పరచి గుర్తింపును పునరుద్దరించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, 18 నెలల డి ఎ బకాయిలని విడుదల చేయాలనీ, కారుణ్య నియామకాలలో 5% సిలింగ్ ఎత్తివేయాలని, జిడిఎస్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగనించాలని ఔటసోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన జీతం అందించాలని తెలంగాణ పోస్టల్ ఉద్యోగులు సమ్మె లో పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ పి ఈ రాష్ట్ర కన్వీనర్ కామ్రేడ్ శ్రవణ్ కుమార్ అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యదర్శులు కామ్రేడ్ యు మహేందర్, చారీ, శ్రీకాంత్, సోమేశ్, ముతేష్, మధుసూదన్, సీనియర్ కామ్రేడ్ డి ఎన్ మూర్తి,జనాభాయ్, లక్ష్మి, కవిత పెన్షనర్ సంఘ నాయకులు మరియు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు

# పారమిత స్కూల్ లో నమూనా ఎన్నికల కార్యక్రమం



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** స్థానిక మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమ నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. ఇందులో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి సాంస్కృతిక రంగానికి లీడర్లను బ్యాలెట్ విధానంలో ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా విద్యార్థులు విధులను నిర్వహించడం జరిగింది. పాఠ్యపుస్తకాలలో ఉన్న ప్రజాస్వామ్య విధానం లో ఓటు వేసే పద్దతిని ప్రత్యక్షంగా విద్యార్థులు తెలుసు కున్నారు. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ అనుకర్ రావు ముఖ్య అతిధి గా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అనుకర్ రావు మాట్లాడుతూ, ఓటుకు ఉన్న పాధాన్యత ను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తు లో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించ బడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, సీనియర్ ప్రధానో పాధ్యా యులు ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు బాలాజి, కవిత సమన్వయ కర్తలు శ్రీనాథ్, మాళవిక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**జమ్మికుంట: జులై 9 (నినాదం న్యూస్):** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్మికులు మహా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్వహించాలని, అన్ని రకాల కార్మికులకు కనీస పెన్షన్ 10000 రూపాయలు, పీఎఫ్ ఈఎస్ఐ ,సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశార. గాంధీ చౌరస్తా కూడలి వద్ద, తెలంగాణ రైతు సంఘం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పులు శంకర్లు మాట్లాడుతూ, కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా, జమ్మికుంట లోని కార్మిక వర్గం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణను నిలిపివేయాలని, మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం, కొత్తగా కార్మిక వర్గానికి ఉపయోగపడే చట్టాలను తీసుకురాకపోగా, గతంలో ఉన్న చట్టాలను పెట్టుబడుదారులకు పారిశ్రామికవేత్తలకు బడా వ్యాపార వర్గాలకు అనుకూల విధంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని, గతంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, ఇప్పుడు కార్మికులకు నష్టం చేసే విధంగా చట్టాలు సవరణ చేస్తుందని, ఒకపక్క కనీస వేతనాలు లేక పని భద్రత లేక సామాజిక భద్రత లేక కార్మికులు ఇబ్బంది పడుతుంటే, కార్మికులపై భారం మోపేందుకు ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ సవరణ చేయడం ఎవరి ప్రయోజనం కోసం అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు. వందలాది కార్మికులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. గాంధీ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ బస్టాండ్ నుండి బ్యాంక్ కార్యాలయం వరకు ర్యాలీ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి. 29 చట్టాలను పాత పద్ధతిలో యధావిధిగా కొనసాగించాలని అలాగే రోజుకు 12 గంటల సమయం పని దినం గా కాకుండా పాత పద్ధతిలోరోజుకు 8 గంటల సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దొడ్డ సంజీవ్ రవిలు రైతు సంఘం నాయకులు భాస్కర సంపత్ రావు ఖైత లింగారెడ్డి కెవిపిఎస్ జిల్లా నాయకులు వడ్లూరి కిషోర్ రావుల ఓదెలు బుద్ధ మల్ల కుమార్ భవన నిర్మాణ కార్మికులు గేర్ రాజకుమారి ఆశా కార్యకర్తలు టీ జయలక్ష్మి సుజాత రైస్ మిల్ ఆపరేటర్ గడ్డం శోభన్ తో పాటు 500 మంది కార్మికులు పాల్గొన్నారు.

# సింగిరెడ్డి రాధమ్మ కు ఘన నివాళులు...



**జమ్మికుంట, జూలై 9 (నినాదం న్యూస్) :** ఇల్లంతకుంట మండల బిజెపి మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాతృమూర్తి రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఆమె దశదినకర్మకు హాజరై ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు. హుస్నాబాద్ వర్గం ఇంచార్జ్ జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతంరెడ్డి జమ్మికుంట పట్టణ మాజీ బిజెపి అధ్యక్షుడు జీడి మల్లేష్ ఇల్లంతకుంట బిజెపి నాయకులు కంకణాల సురేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధమ్మ మృతి బాధాకరమని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ తిరుపతి రెడ్డికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**నాచారం, జులై 9 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మల్లాపూర్ ఎస్వీ నగర్, బాబా నగర్ (నాచారం) 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సిసి రోడ్లను వేయిస్తున్నామని అన్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో అన్ని డివిజన్ లకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధిని చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్, బీఆర్ఎస్ నేతలు వాసు గౌడ్, కుంటి కృష్ణ, శ్రీశైలం, సనాల రవి చారి, సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కాలనీవాసులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

### పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ

### సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్ మల్కాజ్‌గిరి, జులై9,(నినాదం న్యూస్):** గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అన్నారు. బుధవారం శామీర్ పేట మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో జిల్లా అదనపు కలెక్టరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. స్కూల్లో వసతులు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకొని, మెను చార్టును పరిశీలించారు. ఈరోజు మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది



విద్యార్థులున్నారని ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూం లోని వంట సామాగ్రిని పరిశీలించి, నాణ్యమైన , ఎక్స్పైరీ డేట్ చెక్ చేస్తూ సామాగ్రిని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని, గురుకుల పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై విద్యార్థుల అభిప్రాయాలను అదనపు కలెక్టరు రాధికగుప్తా అడిగి తెలుసుకున్నారు.గురుకుల ప్రాంగణం శుభ్రంగా



ఉండేలా చూడాలని, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం శామీర్ పేట్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపపు కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి, జిల్లా బిసి సంక్షేమ శాఖాధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, గురుకుల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్):** పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా సంతోష్ నగర్ చౌరస్తా నుండి ఓవైసీ హాస్పిటల్ వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సభ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు అప్ప చెప్పవద్దు, నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి, 282 జియోని వెంటనే రద్దు చేయాలి. పెరుగుతున్న ధరల కనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, అసంఘటిత రంగ కార్మికులకి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి, కార్మికులందరికీ సామాజిక భద్రతను ఏర్పాటు చేయాలి నాలుగు లేబర్ కోడ్స్ అమలవడం వల్ల కార్మికులందరికీ సంఘం పెట్టుకునే స్వేచ్ఛ ఉండదు. జీతం పెంచమని అడిగే హక్కు ఉండదు. ఉద్యోగ భద్రత ఉండదు. కార్మిక సంఘాలని లేకుండా రద్దు చేస్తారు, స్వేచ్ఛ అనేది ఉండదు. సెలవులు ఉండవు. ఉపాధి అవకాశాలు ఉంటాయి కావున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు చేస్తున్నది. కార్మికుల శ్రమని దోచుకుంటూ జలగల్లాగా రక్తాన్ని పీడిస్తున్న పరిస్థితి ఉంది.




అదనంగా పనిచేయించుకున్న వాటికి తగ్గట్టుగా ఓటీలు కట్టించటం లేదు. పని గంటలు పెంచి కార్మికుల రక్తాన్ని పీల్చే విధంగా కొత్త చట్టాలని తెస్తున్నారు. కావున దేశవ్యాప్తంగా సమ్మె విజయవంతంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మీనా, కిషన్, కోటయ్య, బాబర్ ఖాన్, యాకూబ్, ఐద్వా నాయకులు శశికళ, లక్ష్మమ్మ, గిరిజన సంఘం నాయకులు బాలునాయక్, అవాజ్ నాయకులు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ లతీఫ్, కృష్ణ నాయక్, కార్మికులు సిబ్బందుల ట్రాఫిక్ ఏసిపి చంద్రకుమార్ సంతోష్ నగర్ ట్రాఫిక్ సిఐ మహమ్మద్ ఆసిఫ్, సంతోష్ నగర్ ఏసిపి ఠాకూర్ సుక్ దేవ్ సింగ్ ఆదేశం మేరకు ఐఎస్ సదన్ సీఐ నాగరాజు ఎస్సైలు డీఐలు ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన నేతలు



**కుత్బుల్లాపూర్. జూలై 9 (నినాదం న్యూస్):** జులై 4న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఎల్బి స్టేడియంలో నిర్వహించిన గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళన సభ విజయవంతం ఐన సందర్భంగా బుధవారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మల మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్, శ్రావణ్ , సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, 8 డివిజన్ల అధ్యక్షులు 125 డివిజన్ ఎండి లాయక్, 126 డివిజన్ గణేష్, 127 డివిజన్ బి శివ కుమార్, 128 డివిజన్ పండరి రావు, 129 డివిజన్ సంతోష్, 130 డివిజన్ సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 131 డివిజన్ ఎండి జకీర్, 132 డివిజన్ బేకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నాచారం, జులై 9 ( నినాదం న్యూస్) :** మల్లాపూర్ వివిఎన్ఆర్ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల తాసిల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజెన్ శేఖర్, ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ చెక్కుల పంపిణీ



**నాచారం, జులై 9 (నినాదం న్యూస్) :** ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన దేవాలయాల బోనాల పండుగ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేవాలయాలకు చెక్కుల మొత్తం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మీర్ పేట మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ పాల్గొన్నారు. 55 లక్షల రూపాయల 189 చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరిని కలిసిన కైసర్‌నగర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ కమిటీ అసోసియేషన్ సభ్యులు బుధవారం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ, బాలకృష్ణ, నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల చట్టాలను పునరుద్ధరించాలి

**కుత్బుల్లాపూర్, జూలై 9 (నినాదం న్యూస్):** కార్మికులకు న్యాయం చేసే చట్టాలను పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ బుధవారం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం మీదుగా సాగర్ హోటల్ చౌరస్తా వరకు కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సిఐటియు, టియుసిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పనిదినం కోసం ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన ఫలితంగా ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ఎనిమిది గంటల పని దినాలను ప్రపంచవ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించింది. పోరాడిసాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు ఎంతో కొంత మెరుగ్గా ఉన్న 29 కార్మిక చట్టాలను కుదించి వాటిస్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లుతీసుకొచ్చింది. ఈ నాలుగు లేబర్ కోడ్‌ల అమలు ఆయా రాష్ట్రాల ఇష్టానికి వదిలి గెజిట్ విడుదల చేసింది. 2024 ఎన్నికల తర్వాత ఆయా రాష్ట్రాల్లో బీజేపీ కూటమి ప్రభుత్వాలు కొత్తగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్నాయి. ఈ నాలుగు లేబర్ కోడ్‌లలో భాగంగా పది నుంచి పన్నెండు గంటల పని దినాలు అమలు జరిపేందుకు ఇటీవల కర్నాటక ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఏపీ చంద్రబాబు కూటమి ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్రవేసింది. ఈ బిల్లు కనీస పని దినం10 గంటల నుంచి 12 గంటలుగా నిర్ణయించింది.. ఆంధ్రప్రదేశ్ బాటలో తెలంగాణ ప్రభుత్వం సైతం 10 గంటల నుండి 12 గంటలు పని దినాల అమలుకు ఉత్తర్వులు జారీ చేసింది. యాజమాన్యాలు తమ అధిక లాభాల కోసం కార్మికులు,ఉద్యోగుల మీద ఒత్తిడి చేసే అధికారం నూతన లేబర్ కోడ్‌లతో ఏర్పడుతుంది. లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు ప్రమాదంలో పడతాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం కార్మికులు తమ



హక్కుల కోసం సమ్మె చేసే హక్కును కూడా కాలరాస్తూ పదిమంది కంటే తక్కువ కార్మికులు పనిచేసే కంపెనీలో వృత్తిపరమైన భద్రత,ఆరోగ్య సంక్షేమం వంటి హక్కులు కోల్పోతారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వల్ల వివిధ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్,పార్ట్ టైం వంటి రకరకాల పేర్లతో వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఏండ్ల తరబడి శాశ్వత ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నప్పటికి వారికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు జరిగితే వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగుల జీవితాలు దుర్భరంగా దిగజారిపోతాయి. కార్మికులు, ఉద్యోగుల జీవితాలను కార్పొరేట్ సంస్థల అధిక లాభాల కోసం, దేశ ప్రజల భవిష్యత్తుని కార్పొరేట్లకు తాకట్టుపెట్టే ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, జిల్లా అధ్యక్షులు స్వామి, ఉమా మహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్, కీలుకానీ లక్ష్మణ్ పసుల అంజయ్య, ఈ దేవదానం, టియుసిఐ జిల్లా నాయకులు ఈశ్వర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు వందల సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం బిఆర్‌టియుతోనే సాధ్యం

### డంపింగ్ యార్డ్ కేవీఆర్ కార్మికులు బీఆర్టీయూలో చేరిక

### బిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**జవహర్‌నగర్, జులై 9(నినాదం న్యూస్):** కార్మికుల సంక్షేమం బిఆర్‌టియుతోనే సాధ్యమని, కార్మికుల పక్ష పాతిగా మాజీ సీఎం కెసిఆర్ చరిత్రలో నిలిచిపోతారని బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు.కేవీఆర్ యూనియన్అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేకవిధాలను నిరసిస్తూ డంపింగ్ యార్డ్ కె.వి.ఆర్ యూనియన్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డిల సమక్షంలో బుధవారం బీఆర్కే యూనియన్లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస మాట్లాడుతూ కార్మికుల అభ్యున్నతికి బి ఆర్ టి యుఎంతో కృషి చేసిందని, కార్మికులు ప్రమాదాలకు గురైన వారికి అండగా నిలుస్తుందని అన్నారు. అనంతరం కె.వి.ఆర్ యూనియన్ సభ్యులు 50మంది బీఆర్టీయూ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. బి ఆర్ టి యు కార్మికుల కోసం చేస్తున్న పోరాటలకు ఆకర్షితులై యూనియన్లో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్. భాస్కర్, హరినాథ్. రాజ్కుమార్, నాగరాజు, శ్రీహరి, కృష్ణ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ



**అల్వాల్, జూలై9( నినాదం న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భవ దినోత్సవం విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. నారాయణ కాలేజ్. ఆదర్శ్ కాలేజ్. వైభవ్. అభ్యాస్ ,శ్రీ చైతన్య కాలేజీ ఏబీవీపీ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో కత్తి రామ్ అనిల్ అల్వాల్ ఏబీవీపీ సెక్రెటరీ, రిషి అక్షిత్ రెడ్డి,మనీష్, సుశాంత్ ,విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ



**అల్వాల్, జూలై 9 (నినాదం న్యూస్)** మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఎస్ ఎఫ్ ఏ లకు వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్టు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఎస్ ఎస్ ప్రభాకర్ తో కలిసి అందజేశారు. పారిశుద్ధ కార్మికుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని ఈ రక్షణ కిట్టును అందజేస్తున్నట్లు డిసి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులోవర్షాకాలం నుండి రక్షించే రైన్ కోట్ గ్లౌజులు పాదరక్షలు కొబ్బరి నూనె వంటి వస్తువులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కౌసర్ మహేందర్, వెంకటేష్, శ్రీనివాస్, మహిళ కార్మికులు ఉన్నారు.

## వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**అల్వాల్, జూలై 9 (నినాదం న్యూస్):** వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వినయ్ అన్నారు.గౌ శ్రీ మంద క్రిష్ణ మాదిగ గారి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తగా అన్ని జిల్లాలో వి ఎచ్ పి ఎస్.ఎం ఆర్ పి ఎస్. ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల నాయకులతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి జాతీయ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి తిపరపు. లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ. రాంచందర్ మాదిగ వి ఎచ్ పి ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జి మరిగారి. నర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో సమయంలో వికలాంగుల పెన్షన్ రూ. 4000/ నుండి రూ. 6000 వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల ఓన్షన్స్ రూ.2000 నుండి రూ. 4000 పెంచుతామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడంలో విఫలమైంది. అదే విధంగా వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్



కోసం దరఖాస్తు చేసుకొని మూడు సం. లు గడుస్తున్నా ఇప్పటి వరకు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరం. వికలాంగులకు పంకహతి నుండి పార్లమెంట్ వరకు రిజర్వేషన్ కల్పించాలని 5 శాతం జి ఓ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఆగష్టు 13న హైదరాబాద్ లో జరిగే పెన్షనదారుల మహాగర్జన సభను విజవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి. శివకుమార్ తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరమ్ మనోహర్ వి ఎచ్ పి ఎస్ నాయకులు కె. బి జయహరి బండారి. లక్ష్మి బి రజిత షైక్.షభానా వై. రాము జి. నర్సింహ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం

### దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జులై 9 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడుతూ ..."గత ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ, ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది" అంటూ ఆవేదన వ్యక్తం



చేశారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### అరుణజ్యోతి, బుస్స చంద్రయ్య



**కొడంగల్, జులై 09 (నినాదం న్యూస్):** కార్మికుల హక్కులను కాలరాసేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి,29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర నాయకురాలు అరుణ జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య లు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.లేబర్ కోడ్ లను వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కొడంగల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ కూడలిలో నిరసన తెలిపారు. కార్మికులకు కనీసం వేతనంగా 26? వేల రూపాయలను నెలనెలా అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటయ్య, పకీరప్ప, చంద్రకళ, డప్పు రాములు, మంజుల, పద్మ, రాజు తదితరులు పాల్గొన్నారు

## రాధాకృష్ణ బాలాజీ దేవాలయ భూమిని కాపాడాలి

### మచ్చ బొల్లారం ప్రజలు



**అల్వాల్, జూలై 9(నినాదం న్యూస్):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకుమచ్చ బొల్లారం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ బాలాజీ దేవాలయముసర్వేనెంబర్ 91లో ఒక ఎకరం 10 గుంటల విలువైన స్థలం ఒక ఎన్జీవో సంస్థకి లీజు ఇచ్చే ప్రతిపాదనలను విరమించుకోవాలని ఆ విలువైన స్థలాన్ని కాపాడాలని మచ్చ బొల్లారం ప్రజల అభిప్రాయం మేరకు సంతకాల సేకరణ చేసి దేవదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి కి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, మల్లేష్ యాదవ్, తిరుపతిరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత

**సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 09 (నినాదం న్యూస్) :** మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనమహోత్సవం కార్యక్ర మాన్ని అన్నీ గ్రామాల్లో పండగలా నిర్వహించాలని సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం కౌటాల మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వీర్దండి గ్రామంలోని క్రీడామై దానంలో విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్య దర్శి బండి రాజేందర్ గౌడ్, ఎమ్మార్వో ప్రమోద్, ఎంపీడీవో రమేష్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, మండల విద్యాధికారి గావుడే హనుమంతు, ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్, గణపతి, వీర్దండి ప్రత్యేక అధికారి నానాజీ, భాజపా మండలాధ్యక్షుడు కుంచాల విజయ్, నాయకులు, కార్యకర్తలు, కౌటాల పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రోడ్లపై పశువులు వదిలితే చర్యలు తప్పవు



**మంచిర్యాల ప్రతినిధి, జులై9 (నినాదం న్యూస్):** పశువులను రోడ్లపై వదిలితే యజమానులపై చర్యలు తప్పవని నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నస్పూర్ పట్టణంలో రోడ్లు, ప్రధాన కూడలి లలో పశువులు (ఆవులు, గేదేలు) ఉండ టం, అవి హఠత్తుగా వాహనాలు, పాదాచారుల మీదకు పరుగెత్తుకు రావడం వలన ఉహించనీ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదల వలన మనుషులతో పాటుగా ఒక్కోసారి పశువులు కూడ ప్రమా దాల బారినపడుతున్నా యనీ పేర్కొన్నారు. ఆస్తినష్టం ప్రాణనష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో గల పశువుల యజమానులు తప్పనిసరిగా తమ తమ (ఆవు లు, గేదలను) రోడ్ల మీదకు రానివ్వ కుండా, వాటినీ పశువుల కొట్టము లలో లేదా మీ ఇండ్లలో వాటికోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలో జాగ్రత్తగా ఉంచుతూ వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన బీసీ సెల్ నాయకులు



**మంథని టౌన్ జూలై 09 (నినాదంన్యూస్) :** మంథని మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ .వెంకన్న ను బుధవారం మంథని కాంగ్రెస్ పార్టీ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు గొటికరి కిషన్ జీ ఆధ్వర్యంలో బిసి సెల్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ జీ మాట్లాడుతూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు మంథని పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, పట్టణ సుందరీకరణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పట్టణంలోని 13 వార్డులలో పారిశుద్ధ్య ,త్రాగునీటి సమస్య రాకుండా తగు చర్యలను చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు భీముని లింగయ్య గౌడ్, వంగల తిరుమలేష్,బూడిద తిరుపతి,సిరికొండ నాగయ్య, పూసాల బాలాజీ,కొమురోజు వేణు, ములుగోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టి వద్ద పుష్కలంగా నీరు

**తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 09 (నినాదం న్యూస్) :** తుమ్మిడి హెట్టి వద్ద నీళ్లు లేవు అనేవారికి, ఈ నీటిని చూసి కనువిప్పు కలగాలని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద గల ప్రాణహిత సంగమ క్షేత్రాన్ని బుధవారం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వార్ధా మరియు వైన్ గంగా నదుల సంగమ స్థలం ప్రాణహిత నదిని పరిశీలించి మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం ఇది వరకే 30-40 టిఎంసి ల నీరు తుమ్మిడి హెట్టి నుండి దిగువనున్న గోదావరిలో కలిసిపోయాయని, ప్రతి సంవత్సరం 200 టీఎంసీలకు తక్కువ కాకుండా నీటి లభ్యత ఉన్నా గతంలో కేసీఆర్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికి కాళేశ్వరం వద్ద మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును పునరుద్ధరిస్తామని ఇప్పటివరకు డిపిఆర్ కూడా సిద్ధం చేయలేదన్నారు. బుధవారం సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారని, తుమ్మిడి హెట్టి వద్ద ఉన్న నీటి ఉధృతిని వారికి తెలియజేయడానికి ఈ ప్రాంతాన్ని సందర్శించి వారికి లైవ్ వీడియో ద్వారా సందేశాన్ని పంపించానని తెలిపారు. వెంటనే సమగ్ర రిపోర్టు తయారు చేసి తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును నిర్మిస్తే ప్రాణహిత నుండి చేవెళ్ల వరకు నీటిని మళ్లించవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి వరకు కేవలం గ్రావిటీ ద్వారా నీటిని తరలించి, ఎల్లంపల్లి నుంచి ఇప్పుడున్న లిఫ్ట్ లను ఉపయోగించుకుంటే సరిపోతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మోతీరాం, బనార్కర్ సాయి, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల విధుల బహిష్కరణ, ధర్నా




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 09(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టీజిపిఈ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కాగజ్నగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగులు విధుల బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ విలాస్, కన్వీనర్ ఎమ్మాజీ, సతీష్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను ప్రయివేటికరించాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని డివిజన్, సర్కిల్ కార్యాలయాలలో పనులు బహిష్కరించి భోజన విరామ సమయము లో నిరసన కార్యక్రమాలు (ధర్నా)నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వీనర్ ఇర్ఫాన్ అహ్మద్, 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, 327 యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా నాయకులు జగన్మోహన్, శ్రీనివాస్, రమేష్, మురళి, రామకృష్ణ, ప్రవీణ్, జనార్ధన్, కిషన్,ఆంజనేయులు, ధర్మయ్య, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**
**జూలై 7 నుంచి జూలై 18 వరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల నిర్వహణ**



**పెద్దపల్లి,జూలై 09(నినాదం) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహించే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో శివ శక్తి సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోటి మంది కో మహిళలను కోటీశ్వరులుగా చేయా లని ఆశయాలతో ప్రభుత్వం స శక్తి సంఘాల మహిళల అభ్యున్నతి కోసం వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాల్ని ప్రవేశపెట్టిందని అన్నా రు. జిల్లాలోని 9 మండలాల్లో స్వశక్తి మహిళ సంఘాల చే తొమ్మిది బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీ కు అద్దె పెట్టడం జరిగిందని, ఇటీవలే మొదటి నెల ప్రతి మండలానికి 70 వేల రూపాయల అద్దె జమ కావడం జరిగిందని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో 2 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో పెట్రోల్ బంక్ ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాల్లో భాగంగా జూలై 10,11 తేదీలలో రండమ్మ సంఘంలో చేరుదాం అనే నినాదంతో సంఘంలో లేని వారికి ఆహ్వానించాలని అన్నారు. జులై 12,13 తేదీలలో తల్లి బిడ్డల ఆరోగ్యం మనందరి బాధ్యత నినాదంతో గ్రామాలలోని గర్భిణీలను, బాలింతలను, దీర్ఘకాలికంగా అనారోగ్యం గురైన మహిళలను గుర్తించి ఎ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని,మహిళలకు అవసరమైన రక్త పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు . జూలై 14,15 తేదీలలో అమ్మకు అక్షర వందనం కార్యక్రమం కింద గ్రామాల్లో చదువురాని మహిళలను గుర్తించి వారికి అక్షరాభ్యాసం చేపించి ఉల్లాస్ యాప్ లో నమోదు చేయాలని, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10వ తరగతి,ఇంటర్ లో అడ్మిషన్ ఇప్పించాలని,18 సంవత్సరాలలోపు దివ్యాంగ పిల్లల్ని గుర్తించే భవిత కేంద్రాలలో చేర్పించాలని,బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. జూలై 16 17 తేదీలలో జీవనోపాదులు,ఆర్థిక కూర్పు కార్యక్రమం క్రింద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా అవగాహన కల్పించి,ప్రతి మహిళ పిఎంజెజెబివై, పీఎంఎస్బివై లో చేరేలా చూడాలని అన్నారు.గ్రామాలలో ఎవరు మైక్రో ఫైనాన్స్ నుంచి రుణాలు తీసుకోకుండా అవగాహన కల్పించాలని,ప్రస్తుత జీవనోపాధిని పెంపొందించుకొని సుస్థిర ఆదాయం పొందేల ప్రోత్సహించాలని,కుటుంబ ఆదాయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు కొత్త వ్యాపారాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. జూలై 18న వనలక్ష్మి వ్రతం,ఆటో పాటల పోటీలు కార్యక్రమం కింద మహిళా శక్తి కార్యక్రమం చివరి రోజున వరలక్ష్మి వ్రతం లాగా వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, స్వశక్తి మహిళా సంఘం సభ్యులందరూ తమ కుటుంబ సభ్యులందరి పేర్లతో ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని, పెద్ద ఎత్తున ప్రసక్తి మహిళా సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

**ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించాలి**
**ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా**

**ఆసిఫాబాద్, జూలై 9 (నినాదం న్యూస్) :** విద్యార్థుల చదువుతో పాటు ఆరోగ్యం శ్రద్ధ వహించాలని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా అన్నారు. బుధవారం మండలంలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది. స్టాక్ రూం. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యల పై ఆరాతీశారు. వానాకాలం నేపథ్యంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడంతో పాటు పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతకుముందు లింబుగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ. డీటీడీవో రమాదేవితో కలిసి సందర్శించారు. మల్టీ పర్పస్ సెంటర్ లో అవసరమైన సౌక ర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానా సందర్శించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం సేవలు అందించాలన్నారు. ఇందుకోసం రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అందిస్తున్న వైద్యం సేవలపై ఆరాతీశారు.







# విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటం

**ఏబీవీపీ కార్యదర్శి మెరుగు సిద్ధార్థ**
**ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**సుల్తానాబాద్, జూలై 09(నినాదం న్యూస్):** విద్యార్థుల సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తా నని ఏబీవీపీ కార్యదర్శి మెరుగు సిద్ధార్థ పేర్కొ న్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాల యందు అఖిలభారత విద్యా పరిషత్ ఆవిర్భవదినోత్సవ వేడుకలు నగర శాఖ కార్యదర్శి మెరుగు సిద్ధార్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెరుగు సిద్ధార్థ మాట్లాడుతూ, ఏబీవీపీ 1949 జూలై 9 తేదీన ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై, జాతీ య స్థాయిలో విద్యార్థుల సమస్యల పోరాటానికి ఏబీ వీపీ సిద్ధంగా ఉందని అన్నారు. విద్యార్థుల లో చైతన్యాన్ని పెంపొందించి ఉద్యమానికి ఊ పిరిగా నిలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ విద్యార్థి దినోత్సవ శు భా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, హరీష్ ,కార్తీక్, విష్ణు, సంజయ్ సాయి, శ్రీనివాస్, అభి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి



**మంథని జూలై 9 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధుల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల, చేసిన ఖర్చుల పూర్తి వివరాలు అందించాలని కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా తనకు పూర్తి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వాలని బుధవారం పోతారం గ్రామ కార్యదర్శికి దర ఖాస్తు అందజేశారు. 2018 నుండి 2025 జూన్ వరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు వాటికి సం బంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచా రాన్ని అందించాలని ఆయన కోరారు.

# మోడీ సర్కార్ లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలి**




**మంథని జూలై 9(నినాదం న్యూస్) :** కార్మిక సంఘాలు దేశవాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మంథనిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి రాజ్యాంగ విరుద్ధంగా అప్రజా స్వామ్యంగా కార్మికులకు ఉరితాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ లేబర్ కోడ్లు అమలయితే కార్మికులు కట్టు బానిసలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భాగస్వామ్యం అవుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినాలుగా మార్చుతూ జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. వెంటనే నరేంద్ర మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 282ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రభుత్వాలు దిగచ్చేవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావురవి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్ కుమార్ నాయకులు చిప్పకుర్తి చందు ఎడ్ల పెల్లి రాజయ్య సుగుణ కనకలక్ష్మి సునీత మల్లీశ్వరి రాజేశ్వరి జ్యోతి కొమురయ్య రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహాలక్ష్మి అమ్మవారి శాకాంబరి ఉత్సవం



**మంథని జూలై 9 (నినాదం న్యూస్):** ఆషాడ మాసం, వ్యాస పౌర్ణమిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శాకాంబరి ఉత్సవాన్ని గురువారం నిర్వహించినట్లు ఆలయ అర్చ కులు మారుపాక ప్రశాంత్ శర్మ బుధవారం తెలి పారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలుతో పాటు సామూహిక శ్రీ లలితా పారాయణాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మవారి మూలవిరాట్ తో పాటు ఆలయ ప్రాంగణాన్ని వివిధ రకాల కూరగా యలు, పూలతో అలంకరించినన్నట్లు తెలిపారు. ఈకా ర్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయ వంతం చేయడంతో పాటు తీర్థ అన్నప్రసాదాలు స్వీకరించాలను కోరారు.

# చినుకు పడితే చిత్తడే..!

**- అధికారులూ పట్టించు కోండయ్యా..**
**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్**



**సుల్తానాబాద్, జూలై 09 (నినాదం న్యూస్):** చినుకు పడితేనే గుంతల్లో నీరునుండి ప్రజల రాక పోకలకు ఇబ్బందులు కలుగుతున్నదని అధికారు లు పట్టించుకోండి అని బీసీ సంక్షేమ సంఘం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ డిమాండ్ చేశా రు. సుల్తానా బాద్ మండలం గర్రెపల్లి గ్రామం లో ని ఊర చెరువు కట్టపైనుండి గొల్లపల్లి, నారా యణ రావుపల్లి, సాంబయ్య పల్లి గ్రామాలకు ప్రధాన రో డ్డు. ఈ చెరువు కట్టపై గుంతలు ఏర్పడి ప్రజలకు, గీత కార్మికులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని ఆవేదవ్యక్తం చేశారు.మరమ్మతు లు చేయక పోవడం, ఇటీవల కురిసిన వానలకు మరీ అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపి స్తున్నాయని అని చెప్పారు.రాత్రివేళల్లో సరిగా క నిపించక గుంతల్లోపడి వాహన దారులు ప్రమా దాల బారినపడుతున్నారు. పలుచోట్ల ద్విచక్రవా హనంపైనే కాదు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూ డా లేదు. గుంతలుపడి ప్రయాణించడానికి వీలు లేకుండా తయారైందనీ,అలాగే చెరువు కట్టపై ఇ సుక ట్రాక్టర్లు నడవడంతో గుంతలు చెరువు లాగా మారిపో యాయి. చెరువు కట్ట చుట్టుపక్కల చెట్లు పెరగడంతో వాహనదారు లు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజలు ఇబ్బందిని దృష్టిలో పెట్టు కొని చెరువు కట్టపై గుంతలు పూడ్చాలని బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కన్న రమేష్ కోరారు.

# వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**మంథని జూలై 9 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. బుధ వారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు ఉచితంగా ఆరోగ్య పరీ క్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందజేశారు. షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరీక్షలు చేసుకుంటూ జాగ్రత్తలు వహించాలని శ్రీనివాస హాస్పిటల్ వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని శ్రీనివాస హాస్పిటల్ ల్యాబ్ టెక్నీషియన్ లు చంచు శ్రీధర్, శనిగరపు అరవింద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంధం ఆంజనేయులు, జర్నలిస్టులు పోతరాజు సమ్మయ్య, లక్కాకుల నాగరాజు, తగరం రాజు, జంజర్ల శంకర్, కర్రు శ్రీనివాస్, తాటి సమ్మయ్య గౌడ్, ఇసం పల్లి కొమురయ్య, మాచిడి జనార్ధన్, కొమరోజు శ్రీనివాస్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎంపీలపై సిపిఐ ఆగ్రహం

- టిఎస్ఎంసికి రాతపూర్వక ఫిర్యాదు
- ఐదు లక్షల పై ఆర్ఎంపీలో కలకలం

**క్యాతనపల్లి, జూలై9, (నినాదం న్యూస్):** ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారని పేరున్న సిపిఐ ఆర్ఎంపిలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీలు ఏకంగా ఎండిల స్థాయిలో వైద్యం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసింది. బుధవారం ఆ పార్టీ ముఖ్య నాయకులు మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యున్ని కలిసి ఏకంగా రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నిర్ణయం జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలను ఆందోళన గురి చేయనుంది. ఐదు రోజుల క్రితం రామకృష్ణాపూర్ లో ఆర్ఎంపి వైద్యుడు చేసిన ఇంజక్షన్ వల్ల పాతికేళ్ళ యువకుడు మృతి చెందాడంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే గతంలో అదే వైద్యునిపై చాలాసార్లు ఫిర్యాదులు వచ్చాయి. తాజాగా అతను చేసిన వైద్యంతోనే మరో వ్యక్తి మృతి చెందడంతో ఈ ఆరోపణలు తారాస్థాయికి చేరుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తాడంటూ చాలా ఫిర్యాదులు టి ఎస్ ఎం సి కి చేరాయి. దీంతో టిసిఎంసి ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇదే క్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కూడా ఆర్ఎంపీలు, రామకృష్ణాపూర్ లోని మెడికల్ షాపులపై ఫిర్యాదు చేయడం గమనార్హం.

**నాయకత్వ లోపం...**

జిల్లాలో ఆర్ఎంపీ,పీఎంపీల వ్యవహారంపై చాలా కాలంగా ఆరోపణలు విమర్శలు వస్తున్నప్పటికీ నాయకత్వం స్పందించిన దాఖలాలు లేవు. మీడియాలో అనుకూల వార్త వచ్చినా ప్రతికూల వార్తా వచ్చినా సైలెన్స్ గా చూస్తూ ఉండడం తప్ప అసలు నాయకులనే వారు స్పందించనే లేదు. చాలా సందర్భాల్లో జర్నలిస్టులు ,మీడియా ప్రతినిధులే ఆర్ఎంపీ వ్యవస్థ ఉండాలంటూ వార్తలు రాసారు.ఐనప్పటికీ వారి తప్పులను సరిదిద్దుకోవడానికి కానీ, పరిమితులకు లోబడి ఉండడానికి గాని ఆర్ఎంపీలు దృష్టి సారించలేదు. మండల, జిల్లా నాయకులుగా చెప్పుకుంటున్న వారు ఏమాత్రం కట్టడికి కృషి చేయలేదు. దీంతో బ్యాగుల్లో మందులు నింపుకొని గల్లి గల్లీకి డాక్టర్ల పేరిట తిరిగే వారు ఎక్కువయ్యారు. అబార్షన్ కిట్లు ఇస్తున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ కూడా సంఘ నాయకులు చర్యలు తీసుకోవడం లేదంటూ ఫిర్యాదు ఉండడం కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన అంశం. పేద ప్రజలకు ఎంతో ప్రాణాధారమైన వ్యవస్థగా పేరు ఉన్న ఆర్ఎంపి వ్యవస్థ ను నాయకులే భ్రష్టపట్టించారని చెప్పవచ్చు. సరైన నియమాలు లేకుండా సంఘం పేరిట డబ్బులు వసూలు చేసి మీ మీ గ్రామాలలో వైద్యం చేసుకోండంటూ పంపించడం నిజంగా దురదృష్టకరం. ఆర్ఎంపీలను కట్టడి చేసే నాయకులు లేకుండా ఆర్ఎంపీ వ్యవస్థ ను బ్రష్టు పట్టించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతారు. ఈ విషయమై ఇప్పటికైనా నాయకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఆర్ఎంపీలు కూడా డబ్బు ఆశలు వదిలేసి ప్రజాసేవలో ముందుకు రావలసిన అవసరం ఉంది.



**ఆందోళన ఉధృతం చేస్తాం...**

సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రామకృష్ణాపూర్ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి నాయకులు వనం సత్యనారాయణ లు బుధవారం మంచిర్యాల లోని టిఎస్ఎంసి సభ్యులు డాక్టర్ ఎగ్గెన శ్రీనివాస్ ను కలిసి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో అర్ఎంపి ల పేరిట ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారని, యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా ఇస్తున్నారని వివరించారు. అలాగే పదవ తరగతి చదవని వారు సైతం మెడికల్ షాప్ లలో ఉంటూ ప్రజలకు మందులు ఇస్తున్నారని ఆరోపించారు. మెడికల్ షాపులపై, ఆర్ఎంపీలపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస్ ను కలిసిన వారిలో నాయకులు మామిడి గోపి, గుమాస మల్లేష్, సిరికొండ రాయమల్లు తదితరులున్నారు.

**ఐదు లక్షల వ్యవహారమేంటి..?**

ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుడు మృతి చెందాడన్న ఆరోపణల నేపథ్యంలో జరిగిన పంచాయతీ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. మృతుని శవం ప్రభుత్వాసుపత్రిలో ఉండగానే పంచాయతీ పేరిట డబ్బుల వ్యవహారం బయటకు రావడంతో స్థానిక మీడియాలో తీవ్ర ఆరోపణలు వచ్చాయి. కొంతమంది ప్రముఖులు మీడియా పేరు వాడుకొని డబ్బుల వ్యవహారం నడిపించారని పుకార్లు వచ్చాయి. అయితే ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని ఒత్తిడి చేశారని, మృతుని కుటుంబానికి రెండు లక్షలు ఇచ్చారట, మూడు లక్షలు ఏమయ్యాయి అంటూ ఇప్పటికి ఇంకా పుకార్లు ఉన్నాయి. ఈ విషయమై సిపిఐ నాయకులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బుల విషయమై సంబంధిత ఆర్ఎంపి వైద్యుడు స్పందించాల్సిన అవసరం ఉంది. ఇక ఎంతో కొంత ఇచ్చి కాంప్రమైజ్ కావాలంటూ పోలీసులు సైతం ఒకరిద్దరు ప్రముఖులతో మాట్లాడించారన్న ఆరోపణలు రావడం కొసమెరుపు.

### విద్యార్థులు ఆంగ్ల బాషపై పట్టు సాధించాలి

- విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలి
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులు ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ, దిశా ఫౌండేషన్, ఈఎల్ఎఫ్ ఇంగ్లీష్ సౌజన్యంతో రెండవ దశలో జిల్లాలోని 50 ప్రాథమిక పాఠశాలల్లో లర్న్ టు రీడ్ 90 రోజుల విద్యా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం, విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడడం, ఆంగ్ల నైపుణ్యాల సాధన కోసం జిల్లాలో విద్యాశాఖ, దిశా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఇంగ్లీష్ బోధన కోసం చేపట్టిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు. దిశా స్వచ్ఛంద సంస్థ వారి సేవలను, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి దశలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆశించిన ఫలితాలు సాధించినందున ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మరో 50 పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయులు సహకరించి దిశా ఫౌండేషన్ సహకారంతో భోధించి పిల్లలకు ఆంగ్ల బాష పై పట్టు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అర్షం రాజు, సెక్టోరల్ అధికారులు రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఐశ్వర్య, మంజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### భూభారతి వచ్చిన దరఖాస్తులను మూడు విభాగాలుగా విభజించి పరిష్కరిస్తాం

**కలెక్టర్ ఇలా త్రిపాటి**

**నల్గొండ ప్రతినిధి జూన్ 9 ( నినాదం న్యూస్):** భూ భారతిపై వచ్చిన దరఖాస్తులన్నింటిని 3 రకాలుగా విభజించుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులకు సూచించార. బుధవారం నల్గొండ జిల్లా, నార్కట్పల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మీ సేవ ద్వారా తహసిల్దార్ కార్యాలయానికి నూతన రేషన్ కార్డులకై వచ్చిన యూనిట్లు,కొత్త దరఖాస్తుల వివరాలను ఆర్ఐ లాగిన్తో పరిశీలించారు. అలాగే రేషన్ కార్డులపై తహసీల్దార్ కార్యాలయంలో తీసుకొన్న చర్యలు పరిశీలించారు. భూ భారతి పై ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తహసిల్దార్ ,ఆర్ ఐ లకు భూ భారతి దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ మీ–సేవ కేంద్రానికి వెళ్లి మీ– సేవ కేంద్రానికి ధ్రువ పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులు, రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులు , పెండింగ్లో ఉన్న దరఖాస్తులు పరిశీలించారు. అంతేకాక ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని మీ–సేవ ఆపరేటర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థుల చదువు, సౌకర్యాలు, పరిశుభ్రత, తదితర అంశాలను పరిశీలించారు. కాగా ఇక్కడ నాలుగు



తరగతి గదులకు మరమ్మతులు అవసరమని గుర్తించి వాటిని ఆధునీకరించాలని ఆదేశించారు. అలాగే బాలురు, బాలికలకు మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ రైతు మిత్ర ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రకాల ఎరువులను ఆన్లైన్లోనే అమ్మాలని, ఆఫ్ లైన్లో అమ్మవద్దని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గోడౌన్ ను సైతం తనిఖీ చేశారు . ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు అమ్మాలని ,లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఈఓ భిక్షపతి, డిఎస్ఓ వెంకటేశం, మత్స్య శాఖ ఏడి చరిత, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్ పనులను పర్యవేక్షించిన కలెక్టర్



**కరీంనగర్, జులై 9(నినాదం న్యూస్):** కరీంనగర్ తీగల వంతెన సమీపంలో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి బుధవారం పరిశీలించారు. 16.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభమైన ఈ నిర్మాణ పనులు 90 శాతం మేర పూర్తయ్యా యి. పనులను పర్యవేక్షించిన కలెక్టర్ మిగతా పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. భవనంలో అన్ని వసతులు, అధునాతన సౌకర్యాలు సమకూర్చాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ మునిసిపల్ కార్యాలయంలోని చివరి అంతస్తులో నిర్వహిస్తున్నారు. నగరవ్యాప్తంగా ఉన్న సుమారు 350 సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఇక్కడినుండే పర్యవేక్షిస్తున్నారు. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్ డివిజనల్ ఇంజనీర్లు లచ్చిరెడ్డి, అయూబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యాదగిరి పాల్గొన్నారు.

NINADAM CINEMA

### దడక్ సీక్వెల్‌లో త్రిప్తి డిమ్రి



మరాఠిలో సూపర్ హిట్ అయిన సినిమా సైరాత్. రెండు వేరు వేరు కులాల మధ్య జరిగిన ప్రేమ కథగా వచ్చిన ఈ సూపర్ హిట్ సినిమా అనేక భాషల్లో రీమేక్ అయి హిట్ అయింది. అలా బాలీవుడ్ లోను దడక్ పేరుతో రీమేక్ చేసారు. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో ఇషాంత్ కట్టర్ హీరో గా నటించగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ నిర్మించగా అజయ్, అతుల్ సంగీతం అందించారు. అలనాటి అందాల తార శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే సిల్వర్ స్క్రీన్ఎంట్రీ–ఇచ్చింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు స్వీక్వెల్‌గా దఢక్ 2 ను వస్తోంది. అయితే తీసిందే రీమేక్ సినిమా దానికి మళ్ళీ సీక్వెల్, ఏంటో బాలీవుడ్ మేకర్స్ వెర్రి అనే కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. సరైన కథలు లేక ఇలా రీమేక్స్ తో గడిపేస్తున్నారు అని టాక్ వినిపిస్తోంది. పోనీ సీక్వెల్ ను అయినా ఫస్ట్ పార్ట్ లో నటించిన వారితో చేస్తున్నారా అంటే అది లేదు. సిద్ధాంత్ చతుర్వేది హీరోగా యానిమల్ ఫెమ్ త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా తెరకెక్కుతోంది దఢక్ 2. అందుకు సంబందించి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా రిలీజ్ చేసారు.

### మెగాస్టార్ మూవీకి ప్రత్యేక ప్రమోషన్





*మెగాస్టార్ చిరంజీవి -అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా షూటింగ్ వేగంగా ముందుకు సాగుతోంది. ఆర్ఎఫ్‌సిలో షూటింగ్ సాగుతోంది. నయనతార ఇందులో హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ కాంబినేషన్ పై అభిమానుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవితో చేస్తున్న ఈ ప్రాజెక్ట్ విషయంలో అయితే ఈ ప్రమోషన్‌కి మరింత వెయిట్ కలిగింది. సినిమా షూటింగ్ దశలోనే నయనతార క్యారెక్టర్ ఇంట్రడక్షన్‌తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇక తాజాగా.. ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన మరో స్పెషల్ సర్ప్రైజ్ బయటకు వచ్చింది. ప్రముఖ ఛానల్ జీ తెలుగు లో ప్రసారమయ్యే ఓ ప్రత్యేక కార్యక్రమంలో చిరంజీవి ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్ త్వరలోనే టెలికాస్ట్ కానుండగా, ఇప్పటికే రిలీజైన ప్రోమో వైరల్‌గా మారింది. అసలే బుల్లితెర ప్రేక్షకులకి చిరంజీవి ప్రత్యక్షంగా కనిపించడం అంటేనే పండుగ లాంటిది. దీంతో మెగా అభిమానులు, టీవీ వీక్షకులు ఈ ఎపిసోడ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా రు. మొత్తానికి ఈ సినిమాని డిజైన్ చేయడంలో అనిల్ రావిపూడి ప్రత్యేకమైన వ్యూహంతో ముందుకెళ్తున్నట్లు- తెలుస్తోంది. టార్గెటెడ్ ప్రోమోషన్ రూపంలో సినిమా మీద బజ్‌ను నెమ్మదిగా పెంచుతున్నాడు. ఇది థియేటర్‌ల వద్ద మంచి ఓపెనింగ్స్ రాబట్టేందుకు ఉపయోగపడేలా ఉన్నది.*

### మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

**వార్-2 మూవీపై కియారా ఆసక్తికర పోస్ట్**




ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వార్ 2'ఒకటి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ (కి) ప్రధాన పాత్రల్లో నటించారు. కియారా అద్వానీ హీరోయిన్‌గా కనిపించనున్నారు. తాజాగా ఆమె ఈ సినిమాపై పోస్ట్ పెట్టారు. ప్రపంచం దీన్ని ఎప్పుడు చూస్తుందా అని ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఈ సినిమా షూటింగ్ పూర్తయినట్లు– తెలుపుతూ తారక్, హృతిక్‌లు పోస్టులు పెట్టారు. అందులో హృతిక్ పోస్ట్‌ను షేర్ చేసిన కియారా..ఈ సినిమా విషయంలో మీరెంత ఆసక్తిగా ఉన్నారో నేనూ అలానే ఉన్నాను. మీతో కలిసి స్క్రీన్‌షేర్ చేసుకోవడం ఎప్పటికీ మర్చిపోలేని అనుభవం. ఎన్టీఆర్‌తో కలిసి అయాన్ ముఖర్జీ సృష్టించిన అద్భుతాన్ని ప్రపంచం ఎప్పుడు చూస్తుందా అని ఎదురుచూస్తున్నాను. మన టీ–మ్ మొత్తం ఈ సినిమాకు ప్రాణం పోసిందని రాసుకొచ్చారు. ఇటీవల ఈ సినిమాపై పోస్ట్ పెట్టిన ఎన్టీఆర్.. హృతిక్ ఎనర్జీ తననెంతో ఆకర్షించిందని తెలిపారు. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు– చెప్పారు.



### నిర్మాతగానూ సక్సెస్ అందుకుంటున్న నాని

*నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడంతో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకున్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంచైజీ తన ప్రొడక్షన్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమనార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతున్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు- సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు. నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజిత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.*

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741